# క్రాంతి


**లోపలి పేజీల్లో....**

నక్సల్‌బరీ 30వ వార్షికోత్సవం ..4
మద్యనిషేధం .... .....9
భారత ఆరోగ్య పరిస్థితి ... 12
బ్రస్సెల్ సెమినార్ ... ... 20
రాష్ట్ర బడ్జెట్.... ... 30



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ అధికార పత్రిక

సంపుటి : 20 సంచిక : 2 మార్చి – ఏప్రిల్ 1997 వెల : రెండు రూపాయలు


# పీపుల్స్‌వార్ పార్టీనీ, విప్లవోద్యమాన్నీ నిర్మూలించడంకోసం బూటకపు ఎన్‌కౌంటర్లతో తెలంగాణాలో రక్తపుటేరులు పారిస్తున్న చంద్రబాబు ప్రభుత్వ ఫాసిస్టు పాలనను అంతంచేయండి !

కేంద్రంలో తన చెప్పుచేతల్లో వుండే ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్రానికి అదనంగా పోలీసు, మిలిటరీ బలగాలను రప్పించుకుంటూ ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులతోనూ, డి.జి.పి.లతోనూ అనేక దఫాలుగా చర్చలు జరుపుతూ, పీపుల్స్‌వార్ పార్టీనీ, విప్లవోద్యమాన్నీ నిర్మూలించడం కోసం చంద్రబాబు ప్రభుత్వం అనేక అణచివేత చర్యలను రాష్ట్రంలో కొనసాగిస్తున్నది. పంజాబ్ ఎన్నికల అనంతరం కేంద్ర హోంమంత్రి, సి.పి.ఐ. నాయకుడు అయిన ఇంద్రజిత్ గుప్తా ఆదేశం మేరకు 40 కంపెనీల సి.ఆర్.పి.ఎఫ్. బలగాలు రాష్ట్రంలో అడుగుపెట్టాయి. తెలంగాణా జిల్లాలలోనూ, విశాఖ, తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోనూ యీ సి.ఆర్.పి.ఎఫ్. దళాలు చేరి స్థానిక పోలీసులతో కలిసి కూంబింగ్ ఆపరేషన్స్‌ను సాగిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం కూడా తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్; ఒరిస్సా, బెంగాల్, ఆంధ్రప్రదేశ్; మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ – ఇలా మూడు విడివిడి కమాండ్‌లను ఏర్పాటుచేసి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతోనూ, డి.జి.పి.లతోనూ కేంద్ర హోమ్‌శాఖ సమావేశాలు నిర్వహిస్తూ, వీటన్నిటికి ఆంధ్రప్రదేశ్‌ని ప్రధాన కో–ఆర్డినేటర్‌గా వుంచుతూ సంయుక్త కమాండ్‌ను ఏర్పర్చి పీపుల్స్‌వార్ పార్టీని నిర్మూలించడానికి సిద్ధమైంది. ఆయా రాష్ట్రాలు పీపుల్స్‌వార్ పార్టీ నాయకత్వంలో జరుగుతున్న విప్లవోద్యమాన్ని నిర్మూలించడం కోసం తమ బడ్జెట్లలో కోట్ల రూ॥లు కేటాయించుకుంటుండగా, కేంద్రం కూడా ఎంతో ఉదారంగా కోట్లాది రూ॥లు కేటాయిస్తున్నది. ఇజ్రాయిల్ నుండి పైలెట్ లేని అత్యాధునిక విమానాల కొనుగోలుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ యివ్వగా, రాష్ట్ర హోంమంత్రి మాధవరెడ్డి, డి.జి.పి. దొర విమానాల పనివిధానాన్ని అధ్యయనంచేసి, కొనుగోలు చేసుకోవడానికి ఇజ్రాయిల్ బయలుదేరివెళ్ళారు. తమ విమానాల అమ్మకానికి, గెరిల్లాదళాలపై ఎలాంటి దాడులు నిర్వహించాలో వాటికి కూడా తగిన తర్ఫీదు యివ్వగలనని ఇజ్రాయిల్ ప్రకటించింది. దీనితోపాటు రాష్ట్రప్రభుత్వం అత్యాధునిక ఆయుధాల కొనుగోలుకు, కమ్యూనికేషన్స్ వ్యవస్థ ఆధునికీకరణకు అనేక కోట్ల రూ॥ల నిధులను కేటాయించింది. గత రెండు సం॥లుగా రాష్ట్రప్రభుత్వం విప్లవోద్యమంపై ప్రకటించిన యుద్ధం నేడు తీవ్రమైన దశకు చేరుకున్నది. జననాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ గద్దర్‌పై పోలీసులు కాల్పులు జరపడం దీనికి పరాకాష్టే.

### బూటకపు ఎన్‌కౌంటర్లకు ప్రతిగా ప్రజాప్రతిఘటన

ఫిబ్రవరి 1997 నాటికి కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాలలో కొనసాగుతున్న 'బూటకపు ఎన్‌కౌంటర్లు' ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో తీవ్రతరమైనాయి. మొత్తం విప్లవోద్యమ నాయకత్వాన్ని గ్రామ సంఘ నాయకత్వాన్ని మట్టుబెట్టడానికే ప్రభుత్వం కృతనిశ్చయమై యీ దాడికి దిగింది. హైదరాబాద్ సిటీకమిటీ కార్యదర్శి కామ్రేడ్ రామేశ్వర్ (సురేష్), సిటీకమిటీ సభ్యుడు కామ్రేడ్ కృపాల్ (రాజు), సెంట్రల్ ఆర్గనైజర్ కా॥ సికిందర్ (రాజం)లను పోలీసులు హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద అరెస్టుచేసి కామ్రేడ్స్ రామేశ్వర్, కృపాల్‌లను మెదక్‌జిల్లా నర్సాపూర్

## ఏప్రిల్ 22 : పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పాటించండి !

ప్రాంతంలోనూ, కా॥ సికిందర్‌ను కరీంనగర్ జిల్లా గోదావరిఖని రెండవ ఇంక్లైయిన్ వద్ద ఫిబ్రవరి 16న కాల్చిచంపారు. నల్లగొండ జిల్లా రాచకొండ గుట్టల్లో కా॥ ఎల్లంకి మారయ్యను పోలీసులు కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథనల్లారు. ఈ ఎన్‌కౌంటర్‌లలో మరణించినవారి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు యివ్వాలని డిమాండుచేస్తూ కా॥ గద్దర్ అసెంబ్లీలోకి వెళ్ళి యీ బూటకపు ఎన్‌కౌంటర్లను బహిర్గతం చేశాడు. కోర్టు ద్వారా స్వాధీనంచేసుకున్న మృతదేహాల అంతిమయాత్రలో వేలాది మంది ప్రజలు కదిలి అశ్రునయనాలతో కడసారి వీడ్కోలు చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్లకు నిరసనగా రాష్ట్రంలో అనేకచోట్ల బంద్ జరిగింది. మెదక్, హైద్రాబాద్, శ్రీకాకుళంలలో రైల్వేస్టేషన్లను, గేట్లను పేల్చివేసి, బస్సులను దగ్ధంచేశారు. నల్లగొండ జిల్లాలో డిండి పోలీసుస్టేషన్‌ను పేల్చివేసి ఒక కానిస్టేబుల్‌ని కాల్చిచంపారు. రంగారెడ్డిజిల్లా యాచారం మండలకేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను పేల్చివేసి యిద్దరు కానిస్టేబుళ్ళను చంపారు.

మార్చి నెలలో వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతూనే వున్నాయి. మార్చి 21న మెదక్‌జిల్లా లక్ష్మాపూర్ వద్ద దక్షిణ తెలంగాణా రీజియన్ కార్యదర్శి, రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ సంజీవ్ (దామోదర్)తో సహా దళ కమాండర్ సిద్ధిరాములు (సంజీవ్), కామ్రేడ్స్ కుమారస్వామి, శ్రీనివాస్‌రెడ్డి (కార్తీక్), భారతక్క, శ్యామల (జ్యోతక్క), శ్యామల (లక్ష్మక్క)లను పోలీసులు చుట్టుముట్టి కాల్చిచంపారు. ఈ రక్తపుతడి ఆరకముందే మార్చి 24న మెదక్‌జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌లో కామ్రేడ్స్ శ్రీనివాసరెడ్డి (జహీర్), రమేశ్ మల్లాది (రాజు, రవి), సుద్దాల మల్లేశ్ (అశోక్), వెంకటయ్య (ఆజాద్, అగ్నిపుత్రుడు)లను పోలీసులు కాల్చిచంపారు. ఈ దారుణాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తమయింది. అప్పటికే ఏర్పడివున్న 'ఎన్‌కౌంటర్ మృతదేహాల స్వాధీన కమిటీ' ఆ మృతదేహాలను కోర్టు ద్వారా తిరిగి పోస్టుమార్టం చేయించి ప్రభుత్వం యొక్క 'ఎన్‌కౌంటర్'ల నగ్న స్వరూపాన్ని బట్టబయలు చేసింది. కమిటీ స్వాధీనం చేసుకున్న మృతదేహాల దహన కార్యక్రమాలకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. నర్సాపూర్ ఆసుపత్రిలో (ఫిబ్రవరి 16, 21) రెండు సందర్భాలలోనూ, గజ్వేల్‌లోనూ (మార్చి 27) వేల సంఖ్యలో ప్రజలు వచ్చారు. నర్సాపూర్‌లో కా॥ కృపాల్ (మజ్జిగ రాజు) మృతదేహాన్ని 'కమిటీ'యే స్వాధీనం చేసుకుని దహనసంస్కారం జరపగా, వేలాదిమంది ప్రజలు హాజరైనారు. హయత్‌నగర్‌లో జరిగిన కా॥ రామేశ్వర్ అంత్యక్రియలకు వేలాదిమంది తరలివచ్చారు. కామ్రేడ్ దామోదర్ (సంజీవ్) స్వగ్రామమైన శివారెడ్డిపల్లెలో 10 వేల మంది ప్రజలు పాల్గొని కామ్రేడ్ దామోదర్‌తో పాటు కామ్రేడ్స్ సిద్ధిరాములు, శ్రీనివాస్‌రెడ్డిల మృతదేహాలను కూడా ఊరేగించి, ఒకే కాష్టంపై వుంచి, దానికి కా॥ దామోదర్ తల్లిచే చితికి నిప్పంటింపజేశారు. జనగామలో కా॥ కుమారస్వామి అంత్య క్రియలలో ఏడు వేల మంది ప్రజలు పాల్గొన్నారు. కా॥ భారతక్క అంత్యక్రియలకు మైసంపల్లిలో వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని నినాదాలు, పాటలతో, డప్పులతో రాత్రి 9.30 నుండి 1.30 గం॥ల వరకు ఊరేగింపు జరిగింది. భారతక్కతల్లి చితికి నిప్పంటించింది. ఈ ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ NTSZC, APSC ల పిలుపుమేరకు మార్చి 31న రాష్ట్ర బంద్ జరిగింది. అనంతరం ఏప్రిల్ 6న కా॥ గద్దర్‌పై పోలీసుల హత్యాప్రయత్నానికి నిరసనగా ఏప్రిల్ 7న జంటనగరాల బంద్ జరగ్గా, ఏప్రిల్ 9న రాష్ట్రవ్యాప్త బంద్ జరిగింది. ఫిబ్రవరి 16 నుండి ఏప్రిల్ రెండవ వారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల కోపాగ్నికి అనేక ప్రభుత్వ భవనాలు, రైల్వేస్టేషన్లు, పోలీసుస్టేషన్లు దగ్ధమైపోయాయి. వరంగల్ జిల్లా వంగపెల్లి రైల్వేస్టేషన్, కుండపల్లిలో ఎమ్మార్వో ఆఫీసులను దగ్ధంచేసి, బచ్చన్నపేట మండలంలో టి.డి.పి. మండలపార్టీ కోశాధికారిని ఖతంచేశారు. నిజామాబాద్ జిల్లాలో ఇందల్‌వాయి, ఉప్పల్‌వాయి రైల్వేస్టేషన్లను, బాన్సువాడలో మున్సిఫ్ కోర్టును పేల్చివేశారు. నల్లగొండ జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని, ఆలేరు మండలంలోని సింగిల్‌విండో భవనాలను పేల్చివేశారు. మెదక్‌జిల్లా చిన్నకోడూరు మండలంలోని వ్యవసాయ సహకార సంఘ భవనాన్ని, టి.డి.పి. రాజ్యసభ సభ్యుడి యిల్లును పేల్చివేశారు. కడప జిల్లా రాయచోటిలో బస్సును ధ్వంసంచేయగా, విశాఖ జిల్లాలో గూడెంకొత్తవీధి మండలంలోని అటవీశాఖ భవనాన్ని పేల్చివేశారు. శ్రీకాకుళం జిల్లా భామిని మండలంలో ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజిని దగ్ధంచేశారు. ఇలా నిరసన ప్రదర్శనలు, ఊరేగింపులు , బంద్‌లు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసాల ద్వారా తమ అసమ్మతిని తెలియపరచి ప్రభుత్వ నిరంకుశకాండను ప్రజలు ప్రతిఘటించారు.

## ప్రభుత్వ దాడిని తిప్పికొట్టాలి !

రాష్ట్రంలో మద్యనిషేధం సడలించి, నిరసించిన మహిళలపై, ప్రజలపై దాడులుచేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం, పీపుల్స్‌వార్ నాయకత్వంలో జరగబోయే మద్యనిషేధ ఉద్యమాన్ని మొగ్గలోనే తుంచివేయడానికి యీ అణచివేత చర్యలను మరింత తీవ్రతరం చేయాల్సిన తక్షణ అవసరం కూడా నేడు చంద్రబాబు ప్రభుత్వానికి వుంది. మద్యం అమ్మకాలకు తెలంగాణాలో 50% టెండర్లు దాఖలుకాకపోవడంతో ఖంగుతిన్న చంద్రబాబు ఆ మద్యంషాపులకు పోలీసురక్షణ కల్పిస్తామని చెప్తూనే మరొకవైపు పిచ్చిపట్టినట్లు తెలంగాణా గ్రామాలపై విచ్చలవిడిగా ఎన్‌కౌంటర్ల కట్టుకథలతో సంఘనాయకులను కాల్చిచంపుతూ తన మద్యం అమ్మకాలకు దారి సుగమం చేసుకుంటున్నాడు. గ్రామీణ రైతాంగ గుండెనిబగిరాన్ని దెబగితీయడానికి 'ఎన్‌కౌంటర్'లను ఒక ఆయుధంగా వాడుకుంటున్న చంద్రబాబు క్రూర పాలనకు వ్యతిరేకంగా ప్రజాప్రతిఘటనను పెంపొందించాలి. జన్మభూమి పేరుతో బూటకపు సంస్కరణలతో గ్రామాల్లో అడుగుపెట్టే రాజకీయ నాయకులను నిలదీసి 'ఎన్‌కౌంటర్'లకు వారే జవాబుదారీ వహించాల్సి వుంటుందని హెచ్చరించాలి. కేంద్రంలో అతుకుల ప్రభుత్వం పడిపోయి తిరిగి నిలదొక్కుకుంటున్న నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం రెట్టించిన ఉత్సాహంతో ప్రజలపై జరిపే దాడిని సమైక్యంగా తిప్పికొట్టాలి. ❑

## శత్రువు గుండెల్లో గుబులు పుట్టించి సింహస్వప్నమైన
## కామ్రేడ్ దామోదర్ సాహసిక పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం !

# కామ్రేడ్ సంజీవ్ (దామోదర్)కు అరుణారుణ జోహార్లు !!

దక్షిణ తెలంగాణా రీజియన్ కమిటీ కార్యదర్శి, రాష్ట్రకమిటీ సభ్యుడైన కామ్రేడ్ సంజీవ్ (దామోదర్‌రెడ్డి), మరో ఏడుగురు కామ్రేడ్స్ మార్చి 21న మెదక్‌జిల్లా లక్ష్మాపూర్ గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల్లో అమరులైనారు.

నల్లగొండ జిల్లా శివారెడ్డిపల్లె గ్రామంలో ఒక ధనికరైతు కుటుంబంలో పుట్టిన కా॥ దామోదర్‌రెడ్డి హైద్రాబాద్‌లో బి.ఏ. చదువుతూ 1982 నుండి విద్యార్థిసంఘం కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ వృత్తివిప్లవకారునిగా పార్టీలోకి వచ్చాడు. 1983 నుండి 1985 వరకు సిటీ రాడికల్ విద్యార్థి సంఘం పార్టీ ఫ్రాక్షన్ సభ్యునిగా పనిచేసిన కా॥ దామోదర్ 1985 ఫిబ్రవరిలో హైదరాబాద్ సిటీకమిటీ సభ్యుడైనాడు. కా॥ మదన్‌గా హైదరాబాద్ కామ్రేడ్స్‌కు చిరపరిచితుడైన కా॥ దామోదర్ బయటి ప్రపంచానికి కా॥ ప్రభాకర్‌గా సుప్రసిద్ధుడు. 1986లో సిటీకమిటీ కార్యదర్శి అయిన కా॥ దామోదర్ 1993 వరకు ఆ బాధ్యతలు స్వీకరించి ఆ తర్వాత దక్షిణ తెలంగాణా రీజియన్ సభ్యునిగా వుంటూ 1994 ఆంధ్ర రాష్ట్ర ప్లీనంలో రాష్ట్రకమిటీలోకి ఎన్నుకోబడ్డాడు. 1995 జూన్‌లో దక్షిణ తెలంగాణా రీజియన్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు. ఆనాటి నుండి రాష్ట్రకమిటీ పనిలో భాగంగా దక్షిణ తెలంగాణా రీజియన్ బాధ్యతలను నిర్వహిస్తూవచ్చాడు.

హైదరాబాద్ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, బలోపేతం చేయడంలోనూ, విస్తృతపర్చడంలోనూ కా॥ దామోదర్ విరామ మెరుగక పనిచేశాడు. ఉస్మానియా యూనివర్శిటీ, పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తూ, అనేక మంది విద్యార్థులను వృత్తివిప్లవకారునిగా తీర్చిదిద్దుతూ పోరాట ప్రాంతాలకు పంపించడంలో కా॥ దామోదర్ విశేషమైన కృషి జరిపారు. విద్యార్థి ఉద్యమ ప్రారంభదినాల్లో హాస్టల్ మెస్సుల్లో దొరికినపుడు తిండితింటూ, అత్యంత నిరాడంబరంగా, విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలిచాడు. సిటీ ఉద్యమానికి ప్రధాన శత్రువులుగా వుండిన ఏ.బి.వి.పి. గూండాలను దెబగితీసి హతమార్చడంలోనూ, రాడికల్ విద్యార్థులపై దాడులు జరిపే యితర విద్యార్థి సంఘాల నాయకులకు తగిన బుద్ధి చెప్పడం లోనూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే విద్యాసంస్థల యాజమాన్యాల దురహంకారాన్ని దండించడంలోనూ కామ్రేడ్ దామోదర్ విద్యార్థులకు ముందుపీఠిన నిలబడి నాయకత్వం వహించాడు.

సిటీకమిటీ కార్యదర్శిగా విప్లవ కార్మికోద్యమాన్ని నిర్మించి నడపడంలోనూ, సిటీకమిటీ కామ్రేడ్స్ 1988లో అరెస్టయ్యి శత్రు నిరగింధంలో వున్న సమయంలోనూ, 1991–93 మధ్యకాలంలో శత్రువు పథకంప్రకారం దాడులు జరిపి సిటీ ఉద్యమానికి తీవ్ర నష్టాలు కలిగించిన కాలంలోనూ, నష్టాలకు తగిన గుణపాఠాలు తీసుకుంటూ ఉద్యమాన్ని పునర్ నిర్మించడంలోనూ, పార్టీని నిలబెట్టి, కేడర్‌ను పెంపొందించుకోవడంలోనూ కా॥ దామోదర్ విశేష కృషి జరిపాడు.

ప్రజల ప్రయోజనాల పట్ల అంకితభావం, కేడర్‌పట్ల ప్రేమ, వినమ్రత, అణకువ కలిగిన కా॥ దామోదర్ కేడర్‌కు అత్యంత యిష్టుడైన కామ్రేడ్.

హైదరాబాద్‌లో సంచలనం కలిగించిన సుధీర్‌కుమార్ కిడ్నాప్ సంఘటనలోనూ, ప్రజాకంటకుడు, అతి క్రూరుడైన డి.ఐ.జి. వ్యాస్‌ను హతమార్చడంలోనూ కా॥ దామోదర్ అత్యంత సాహసవంతంగా నాయకత్వం వహించాడు. సిటీ ప్రభాకర్‌గా పోలీసులను హడలెత్తించాడు.

క్రమశిక్షణకు మారుపేరైన కా॥ దామోదర్ పార్టీ అప్పగించిన బాధ్యతలను ఎటువంటి తటపటాయింపులు లేకుండా సమర్థ వంతంగా నిర్వహించడంలో కేడర్‌కు ఆదర్శవంతంగా నిలిచాడు.

పార్టీ విస్తరణలో భాగంగా దక్షిణ తెలంగాణా రీజియన్‌కు పంపబడిన కా॥ దామోదర్ రైతాంగంలో సమైక్యమై, గెరిల్లా దళాల విశ్వాసం చూరగొంటూ దక్షిణ తెలంగాణా రైతాంగ పోరాటాలను అభివృద్ధిపరుస్తూ, పార్టీ నిర్మాణ సమస్యలను పరిష్కరిస్తూ దక్షిణ తెలంగాణా గెరిల్లాజోన్‌గా అభివృద్ధి చేయడంలో నిరంతర కృషి జరుపుతూ శత్రువుతో పోరాడి నేలకొరిగాడు.

*(తరువాయి 39వ పేజీలో)*

# నక్సల్‌బరీ 30వ వార్షికోత్సవానికి విప్లవజేజేలు !

## నక్సల్‌బరీ వారసత్వంలో పురోగమిస్తున్న ఉద్యమాన్ని గెరిల్లాజోన్‌లుగానూ, విముక్తి ప్రాంతాలుగానూ తీర్చిదిద్దుదాం !!

మహోన్నత నక్సల్‌బరీ ఉద్యమం ప్రారంభమై 30 సం॥లు కావస్తుంది. ఈ 30 ఏళ్ళలో నక్సల్‌బరీ దేశవ్యాప్తంగా తానై నిలిచి పీడిత ప్రజల చేతిలో ఒక మహాశక్తి అయింది. నక్సల్‌బరీ ఉద్యమానికి నేతృత్వం వహిస్తూ ఏర్పడ్డ విప్లవ పార్టీయే సి.పి.ఐ. (ఎమ్-ఎల్). రివిజనిజం నడ్డి విరిచింది నక్సల్‌బరే. పార్లమెంటరీ కుళ్ళు రాజకీయాలను ఎండగట్టి బహిష్కరించాలంది. దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను ఎత్తిపట్టింది నక్సల్‌బరీ త్యాగాల చరిత్ర. సాయుధ పోరాట రాజకీయాలను ఎజెండాపైకి తెచ్చిందీ, మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని స్వీకరించిందీ, ఈ దేశ పాలకవర్గాల స్వభావాన్ని తొలిసారిగా అర్ధవలస, అర్ధభూస్వామ్యంగా విశ్లేషించింది నక్సల్‌బరీ. విప్లవోద్యమానికి నాయకత్వం వహించి నడిపించడానికి 1969 ఏప్రిల్ 22న లెనిన్ శతజయంతి రోజున మన పార్టీ సి.పి.ఐ. (ఎమ్-ఎల్) ఏర్పడింది. ''మేము నిజమైన కమ్యూనిస్టు పార్టీని — భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)ను ఏర్పర్చినామని యీ వేదికపై నుండి ప్రకటించడానికి ఎంతో సంతోషిస్తున్నాం, గర్విస్తున్నాం'' అన్న మాటలు కలకత్తాలోని షహీద్ మినార్ మైదానంలో వేలాదిమంది కార్యకర్తలు యువకుల మధ్య పిక్కటిల్లినాయి. ఆ ఒరవడిలోనే దాని కొనసాగింపుగా ఏర్పడ్డ మన పార్టీ సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్) దేశవ్యాప్త విప్లవోద్యమ నిర్మాణానికి అవిరళ కృషిచేస్తోంది. నక్సల్‌బరీ విప్లవోద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తున్నది, ఎత్తిపడుతోంది.

### చరిత్ర పుటల్లో ...

1925 కాన్పూర్ కాన్ఫరెన్సు ద్వారా ఉనికిలోకి వచ్చిన 'భారత కమ్యూనిస్టు పార్టీ' 1943లో తన మొదటి కాంగ్రెసు జరుపుకుంది. ఈ 18 సం॥ల కాలమంతా (1925-43) వివిధ కార్మిక కేంద్రాలలో కమ్యూనిస్టు గ్రూపులుగా పనిచేసిన చరిత్రే ప్రధానంకాగా, ఈ గ్రూపుల్లో నాయకులకు విప్లవ రాజకీయ చైతన్యం, వర్గదృక్పథం కొరవడిన కారణంగా ఉద్యమం ప్రధానంగా వామపక్ష జాతీయవాద స్థాయిని మించలేదు. ఫలితంగా భారత కమ్యూనిస్టు పార్టీ 1947 వరకు ప్రధానంగా భారత జాతీయ కాంగ్రెసు ద్వారానే బ్రిటీషు వ్యతిరేక ఆందోళన చేపట్టాలనే అవగాహనలో మునిగి, మితవాద అవకాశవాదం నుండి బయటపడలేక ఆ రాజకీయాలనే 1947 వరకు కొనసాగించింది.

రెండవ ప్రపంచయుద్ధ కాలంలోనూ, ఆ తదుపరి కూడా దేశవ్యాప్తంగా విప్లవోద్యమాన్ని నిర్మించుటకు లభించిన అవకాశాన్ని సి.పి.ఐ. సద్వినియోగపర్చుకోలేదు. ఇంతేగాకుండా, మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఉనికిలో ఉన్ననాడు అందించిన గైడెన్సును కూడా సి.పి.ఐ. స్టెక్టేరియన్‌గా అర్థంచేసుకుని భారత పీడిత ప్రజానీకానికి నాయకత్వం వహించడంలో విఫలం అయింది. 1948లో జరిగిన పార్టీ రెండవ కాంగ్రెసు నుండి మూడేళ్ళ కాలం పార్టీ పంథా మాటల్లో అతివాద పెడధోరణి అధీకృతంలోకి వచ్చింది. అప్పటికే ప్రారంభమైన వీర తెలంగాణా విప్లవోద్యమం 'దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని, గెరిల్లా పోరాటాన్ని' ఒక్కసారి ఎజెండాపైకి తెచ్చింది. కానీ, ఆనాటి కేంద్రకమిటీ మితవాదం వల్లనూ ఆంధ్ర నాయకత్వంలోని ఒక సెక్షన్ కూడా యీ మితవాదాన్నే ఆశ్రయించిన ఫలితంగానూ ఉద్యమం విరమించబడింది. నైజాం సైన్యాలతో యుద్ధంలో మునిగిన వీర తెలంగాణా 1952 వరకు నెహ్రూ ప్రభుత్వం యొక్క మిలిటరీ దాడులను కూడా వీరోచితంగా ఎదుర్కొంటూ నిలిచిన పరిస్థితుల్లో ఆనాటి పోరాటాన్ని మరింత ఉన్నతస్థాయికి పెంపొందించాల్సిన పార్టీ నాయకత్వం విద్రోహంచేసి పార్లమెంటరీ రాజకీయాలలోకి ప్రవేశించి మరింత భ్రష్టుపట్టింది. అంతేగాదు, ఆ కాలంలో పెల్లుబికిన తెభాగ, పున్నప్రా-వాయలార్ ఉద్యమాలను కూడా సి.పి.ఐ. విరమించింది. పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విద్రోహపూరిత విధానాలతో సాధారణ పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకోసాగింది. పార్టీ కార్యకర్తల్లోని, ప్రజల్లోని విప్లవాంశను నాయకత్వం తమ స్వప్రయోజనాల కోసం వినియోగించుకోవడం సహించనివారంతా విప్లవ రాజకీయాల కోసం అంకితమై ఆలోచించసాగారు.

ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ చీలికకు గురైంది. అది 1964. పార్టీ నాయకత్వంలో అప్పటికే అనేక ముఠాలు రాజ్యమేలుతుండగా, వారికి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు సాకే ముందుకొచ్చాయి. అసలు చైనాపై భారత దురాక్రమణ, చైనా-రష్యా కమ్యూనిస్టు పార్టీల మధ్య కొనసాగుతున్న గ్రేట్ డిబేట్‌ను అవకాశంగా తీసుకున్న నాయకత్వంలోని ఒక సెక్షన్ వాగాడంబరంతో విప్లవ పదజాలాన్ని వల్లేవేస్తూ, కార్యకర్తల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని సొమ్ముచేసుకుంటూ కొత్త పార్టీ ఏర్పాటుచేసింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)గా అది ఉనికిలోకి వచ్చింది. అప్పటికే పార్టీ ఆరు కాంగ్రెసులను జరుపుకుంది. అయితే, బలమైన

రహస్య పార్టీ నిర్మాణం, దీర్ఘకాల యుద్ధం, వర్గపోరాటాలను దేశవ్యాప్తంగా నిర్మించడం తదితర అత్యంత ప్రాముఖ్యత గల అంశాలు ఏ కాంగ్రెసులోనూ చర్చించలేదు. 1925 నుండి 1947 వరకు వామపక్ష జాతీయవాదానికి ప్రతీకగా నిలిచి, 1947 పిదప క్రమంగా రివిజనిజంలో కూరుకుపోయి, వీర తెలంగాణా విరమణానంతరం 15 సంవత్సరాలకు తిరిగి సాయుధ విప్లవం 1967లో ఎజెండాపైకి వచ్చింది. 1967 నక్సల్‌బరీ గర్జన రివిజనిస్టు రాజకీయాలకు గోరీకట్టింది. 1969లో ఏర్పడిన మన పార్టీ, చైనా మార్గమే మన మార్గమంది. గ్రామాలను స్వాధీనపర్చుకుని, అంతిమంగా పట్టణాలను హస్తగతం చేసుకోవాలనే వ్యూహాన్ని నిర్ణయించింది.

నక్సల్‌బరీ ఉద్యమం ప్రారంభమైన పిమ్మట నక్సల్‌బరీ నిర్మాత, మన పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ చారుమజుందార్ ''భారతదేశంలో రైతాంగ విప్లవోద్యమాలను బలంగా నిర్మిద్దాం'' అన్న వ్యాసంలో నక్సల్‌బరీ ఫలితాలను సమీక్షిస్తూ ...

''రైతులు పోరాడింది భూమికొరకు, పంటల కొరకు కాదు. రాజ్యాధికారం కొరకు పోరాడారనీ, విప్లవ ప్రతీఘాతుక రాజ్యాంగ యంత్రం యొక్క సాయుధ దాడులకు వ్యతిరేకంగా రైతులు సాయుధ పోరాటం కొనసాగించారనీ, రైతులు సాయుధ దాడులతో తాము స్వయంగా తయారుచేసుకున్న ఆయుధాల మీదనే ఆధారపడి వీటి సహాయంతో ఆధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారనీ, ఈ పోరాట నిర్వహణకు రైతులు యితరుల మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద తాము నిలబడ్డారనీ, రివిజనిజాన్ని ప్రతిఘటించడం ద్వారా మాత్రమే యీ పోరాటం అభివృద్ధి చెందినదనీ, రైతాంగ ప్రజానీకం మావో ఆలోచనా విధానాన్ని గ్రహించి ఆచరణలో పెట్టినపుడు మాత్రమే యీ రివిజనిస్టు వ్యతిరేక పోరాటాన్ని నిర్వహించగలమనీ'' ఆయన చెప్పాడు.

పై ఫలితాలు సాధించిన నక్సల్‌బరీ మార్గంలో, దేశవ్యాప్తంగా ఒకదాని వెంట మరెన్నో ప్రాంతాల్లో విప్లవోద్యమాలు ప్రారంభమై పాలకవర్గాలను ఒక కుదుపు కుదిపాయి. నక్సల్‌బరీ వెన్నంటే శ్రీకాకుళం జిల్లాల్లో విప్లవోద్యమం ప్రారంభమైంది. ఈ క్రమంలోనే ముషాహరి (బీహార్)లోనూ పోరాటం ముందుకు వచ్చింది. పశ్చిమబెంగాల్‌లోని మిడ్నాపూర్ జిల్లాలో గోపీవల్లభ్‌పూర్‌లోనూ, ఆ సమీపంలోనే గల దేబ్రాలోనూ రైతాంగ ఉద్యమం ప్రారంభించబడింది. ఈ రాష్ట్రంలోనే మరో జిల్లా అయిన బీర్భూంలోనూ పెద్దయెత్తున వర్గపోరాటం ముందుకు వచ్చింది. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్‌ఖేరీలోనూ, కేరళ, పంజాబ్, అస్సాం, త్రిపుర రాష్ట్రాలలోనూ విప్లవోద్యమాలు ఎక్కడికక్కడే ప్రారంభించబడినాయి. మొదట పశ్చిమ బెంగాల్ విప్లవకారులను సమన్వయించుటకు ఏర్పడిన కమిటీ క్రమంగా చొరవతో దేశవ్యాప్తంగా గల విప్లవశక్తులతో సంబంధాలేర్పర్చుకుని అఖిల భారత విప్లవకారుల సమన్వయ కమిటీ (ఏ.ఐ.సి.సి.ఆర్.)ని ఏర్పర్చింది. ఆ తదుపరి యీ కమిటీయే (అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీ (ఏ.ఐ.సి.సి. సి.ఆర్)గా మార్పుచెందింది. ఏ.ఐ.సి.సి.సి.ఆర్.కు అనుబంధంగా ఆయా రాష్ట్రాలలో రాష్ట్రశాఖలు ఏర్పడి ఉద్యమానికి నాయకత్వం వహించాయి. ఈ క్రమంలో విప్లవపార్టీని ఏర్పర్చకుండా, దేశ వ్యాప్తంగా బద్ధలైన ఉద్యమాన్ని సమన్వయించడంకానీ, కార్మికవర్గ పార్టీ నేతృత్వం లేకుండా ఈ అన్ని విప్లవోద్యమాలను మరింత ఉన్నత దిశగా తీసుకువెళ్ళడంగానీ సాధ్యంకాని స్థితి తలెత్తగా 1969 ఏప్రిల్ 22న సి.పి.ఐ. (ఎమ్-ఎల్)ను ఏర్పర్చుకున్నాం. పార్టీ ఆరు కాంగ్రెసులను సి.పి.ఐ. నేతృత్వంలో ఉమ్మడి పార్టీలో జరుపుకుని, ఏడవ పార్టీ కాంగ్రెసును సి.పి.ఐ. (ఎమ్) నేతృత్వంలోనూ, నక్సల్‌బరీ రాజకీయాల వెలుగులో మన పార్టీ 8వ కాంగ్రెసును 1970 మేలోనూ జరుపుకున్నాం. ఈ కాంగ్రెసు నాటికి మనం దిగువ విజయాలు సాధించాం.

1. రివిజనిజం నడ్డి విరిచి విప్లవ రాజకీయాలు ఎజెండాపైకి వచ్చాయి.
2. ఆర్థిక పోరాటాల స్థానే రాజ్యాధికారం సాధించాలనే విప్లవ చైతన్యం చోటుచేసుకుంది.
3. చైనా తరహా దీర్ఘకాలిక సాయుధ విప్లవ పంథానే కొద్ది తేడాలతో భారతదేశానికి వర్తిస్తుందని చాటిచెప్పింది.
4. ఎన్నికల బహిష్కరణ నినాదం రణన్నినాదం అయింది. భూమి సమస్య కేంద్రంగా వ్యవసాయిక విప్లవం ప్రధానమైంది.
5. గ్రామసీమలను మన కార్యక్షేత్రానికి పునాదిగానూ, బలమైన దేశవ్యాప్త రహస్య పార్టీని నిర్మించి నాయకత్వం వహించి అఖిల భారత విప్లవోద్యమాన్ని నిర్మించడమేగాకుండా కేంద్రీకృత ప్రజాస్వామ్యంకు లోబడి పనిచేసే నాయకత్వ కేంద్ర అవసరాన్ని నొక్కిచెప్పింది. ఇంతేకాదు, పాలకవర్గాలను ఎదిరించుటకు పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన అనే మూడు అదూగిత ఆయుధాలను సంసిద్ధం చేసుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్పింది.

## ఉద్యమంలో ఎదురైన వెనకడుగు

భారత విప్లవోద్యమాన్ని సరైన దారిలోకి మళ్ళించుటకు 1967కు ముందు సన్నాహక కృషి, ఆ పిమ్మట సరైన దిశలో నడిపించుటకు అవసరమైన వ్యూహం సరిగ్గానే రూపొందించిన కాలక్రమంలో అతివాద ఒంటెత్తు పోకడలు బలంగా ముందుకు వచ్చాయి. వర్గపోరాటం తీవ్రతరమొనర్చి ప్రజలను సమీకరించ డానికి చేసిన కృషి స్థానే క్రమంగా సైద్ధాంతికంగానూ, నిర్మాణపరంగానూ, పోరాట రూపాలలోనూ ఒంటెత్తు పోకడ, స్వీయాత్మకతలది పైచేయి అయింది. మరోవైపు శత్రునిరగింధం అన్ని రాష్ట్రాల్లోనూ తీవ్రతరమైంది. కేంద్రంలో ఇందిరాగాంధీ

ప్రభుత్వం రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు (కాంగ్రెసు, కాంగ్రెసేతర ప్రభుత్వాలు కూడా) పాశవిక హత్యాకాండకు పూనుకున్నాయి. పార్టీ నాయకత్వ కేంద్రం దెబగిలిపోయింది. రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ ప్రధాన నాయకత్వంతో పాటు వివిధ స్థాయిల్లో కేడర్ ఆశయసాధనలో అసువులర్పించారు. పునర్ నిర్మాణానికి తప్పొప్పుల నుండి గుణపాఠాల సమీక్ష జరిపి ముందుకు నడిపించుటకు తగిన లీడర్‌షిప్‌కోర్ కూడా లేకుండాపోయింది.

''పేడ తినే పురుగు బెల్లమేమెరుగు?'' అన్నట్లు యీ నేపథ్యంలో అవకాశవాదులు, అబద్ధీకులు, పార్టీపై దాడికి దిగారు. ముఖ్యంగా సత్యానారాయణ్‌సింగ్ పోటీకేంద్రకమిటీని ఏర్పర్చి ఉద్యమాన్ని తిరోగమనంలోకి నడిపాడు. ఆంధ్రప్రదేశ్‌లో మన పార్టీలో చేరకుండా పార్టీ బయటనే వుండి ఆర్.సి.సి.గా ఏర్పడ్డ నాగిరెడ్డి, దేవులపల్లి-పుల్లారెడ్డిలు మితవాద రాజకీయాలకు కేంద్రం అయ్యారు. అసిత్‌సేన్, కానూసన్యాల్ తదితరులు రివిజనిజంలో మునిగిపోయారు. ఈలోగా 1972 జులై 28న కామ్రేడ్ సి.ఎమ్. అమరులైనారు. ఆ పిమ్మట పార్టీ ముక్కచెక్కలైంది. తగవుల కొలిమి రగులుకొంది. అయినా విప్లవచేవ నీరుగారిపోకుండా మిగిలిన శక్తులు ఎక్కడికక్కడే విప్లవోద్యమ నిర్మాణానికి నడుంబిగించారు.

ఈ క్రమంలో ముందుకు వచ్చిన పోరాటమే బీహార్‌లో బోజ్‌పూర్ ఉద్యమం. ఇది 1974-75 మధ్యకాలంలో కొనసాగింది. రెండవ సి.సి. నుండి బయటకు వెళ్ళిన కా॥ జోహార్ (సుబ్రతో దత్తా) నాయకత్వంలో ఈ ఉద్యమం నడిచింది. 1975 నవంబరు 29న కా॥ జోహార్ అమరత్వం తదుపరి క్రమంగా నాయకత్వం విద్రోహానికి తలపడింది. సత్యానారాయణ్‌సింగ్ పోటీకమిటీ, సి.పి.-టి.ఎన్.-డి.వి. మితవాదులతో కలిసిపోయి ఎన్నికల రొంపిలోకి దిగి కూరుకుపోయింది.

## అతివాదం-మితవాదం కవలపిల్లలు

1972లో వెనకడుగు వేసిన ఉద్యమం భోజ్‌పూర్ పిమ్మట మరింత నిరగింధంపాలైంది. 1975-76లలోని ఇందిరా ఎమర్జెన్సీ పాలనలో దేశమే జైలైంది. తదనంతరం 1967-77 ఉద్యమ సమీక్ష పేరుతో మితవాదం-అతివాదం రెండు ధోరణులు తలెత్తగా, సరైన పంథా రూపకల్పనకు కృషిచేసిన పార్టీలు కూడా వున్నాయి. మితవాద అవకాశవాదంలో ఎస్.ఎన్.ఎస్., అలాగే ఆర్.సి.సి. (కమ్యూనిస్టు విప్లవకారుల కేంద్రం)లు పయనించాయి. కానీ, ఆర్.సి.సి. నుండి విడిపోయిన డి.వి.-టి.ఎన్.లు మరికొందరితో కలిసి యు.సి.సి.ఆర్.ఐ. (ఎమ్-ఎల్) (భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం)గా ఏర్పడినా, యీ గ్రూపులు నక్సల్‌బరీ నుండి నేటికీ భారత విప్లవోద్యమ చరిత్రలో మితవాదులుగానే మిగిలిపోయి, 1977 నుండి పార్లమెంటరీ పందులదొడ్డిలో తనివితీరా మునుగుతూనే వున్నారు. ''ప్రజలు సంసిద్ధంగా లేర''నే పేర తమ అవకాశవాదానికి ''సైద్ధాంతిక'' రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారు. వీరు 1967లోనే 'ఉద్యమంలేని ప్రాంతాలలో ఎన్నికలలో పాల్గొనాలనే' సెంట్రిస్టు వైఖరిని కూడా ముందుకు తెచ్చారు.

1977లో ఒంటెత్తుపోకడ లైన్ మార్పుచేయ ప్రారంభించి 1981 నాటికి ఎన్నికలలో దిగి, 1993 వచ్చేసరికి యావత్ పార్టీనే బహిరంగమొనర్చి నయా రివిజనిస్టు రాజకీయాలకు కేంద్రంగా నిలిచారు. ప్రజా విప్లవపోరాటాలను వాయిదావేస్తూ, పబగిం గడుపుకునే రాజకీయాలతో యీ పార్టీలు నిజమైన విప్లవ పార్టీలపై బురదచల్లుతూ విప్లవానికి ఆటంకంగా తయారైనారు.

## సరైన ఎత్తుగడలతో విస్తరించిన ఉద్యమం

నక్సల్‌బరీ, శ్రీకాకుళ పోరాటాల నుండి సరైన గుణపాఠాలు నేర్చుకుని, ఆ సరైన ఆత్మవిమర్శతో మన పార్టీ నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి ఉద్యమ పునర్ నిర్మాణానికి కృషిచేసింది. శ్రీకాకుళ పోరాటం దెబగిలినగా, యీమారు తెలంగాణా కార్యక్షేత్రంగా నిల్చింది. ఒకవైపు పోరాటానికి తగిన స్వీయాత్మక శక్తులను సిద్ధంచేస్తూనే మరోవైపు ప్రజలను సమీకరించే కర్తవ్యం చేపట్టాం. ఈ కాలంలోనే మితవాద అవకాశవాదుల రాజకీయ దాడిని తిప్పికొడ్తూ సరైన విధానాలను, ఎత్తుగడలను రూపొందించుకున్నాం. విప్లవ ప్రజాసంఘాలను, పాక్షిక పోరాటాలను లీగల్-రహస్య పనిపద్ధతులను సద్వినియోగం చేసుకోవడానికి కృషిచేశాం. పౌరహక్కుల ఉద్యమ నిర్మాణానికి మన వంతు కర్తవ్యాన్ని జోడించాం. ముఖ్యంగా ఎమర్జెన్సీ (1975-77) అనంతరం నుండి నాగపూర్ రీజినల్ (ప్రాంతీయ) కాన్ఫరెన్సు (మహాసభ) తీర్మానాలు ఆచరణరూపం తీసుకోసాగాయి. అందులో భాగంగా మనం ఎంచుకున్న ప్రాంతాల్లో ప్రజావుద్యమం బలపడుతూ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు తీవ్రంగా, బలంగా ముందుకు వచ్చాయి.

ఈ ప్రాతిపదికపైన అఖిల భారత విప్లవకారులను ఐక్యంచేసే కృషి కూడా చేపట్టాం. ఫలితంగా, 8వ కాంగ్రెసు కొనసాగింపుగానే 1980 ఏప్రిల్ 22న మరో కొత్త సి.సి.ని ఏర్పర్చుకున్నాం. నాటినుండి మన పార్టీ పేరు సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్)గా స్థిరపడింది.

తెలంగాణాలోని కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రారంభమైన రైతాంగ పోరాటాలు భూస్వామ్య వ్యతిరేక ప్రజా ఉద్యమంగా బలంగా ముందుకు వచ్చాయి. కొత్త తరం యీ ఉద్యమం ద్వారా విప్లవ పంథాలోకి ఆకర్షింపబడి పార్టీ కార్యకర్తలుగా తీర్చిదిద్దబడినారు. రెండు జిల్లాల్లో పెంపొందుతున్న ప్రజా ఉద్యమంపై పెరుగుతున్న శత్రు నిరగింధాన్ని తట్టుకోడానికి ఉద్యమ విస్తరణ అవసరం అయింది. 1946-51 వీరోచిత తెలంగాణా పోరాట అనుభవాల వెలుగులో యీ అవసరాన్ని ముందుగానే

గుర్తించి, అందుకు తగిన సన్నాహాలు చేసుకున్నాం. ఫలితంగా తెలంగాణాలోని యితర జిల్లాలకు ఉద్యమం విస్తరించడమేగాకుండా ఒక స్పష్టమైన లక్ష్యంతో ప్రక్కనే గల దండకారణ్యంకు పార్టీ చేరింది. ఫలితంగా తెలంగాణా, దండకారణ్యాలు గత 16 ఏళ్ళుగా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ప్రజాయుద్ధంలో పురోగమిస్తున్నాయి.

ఉత్తర తెలంగాణాలో బలపడుతున్న ఉద్యమం క్రమంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు విస్తరించి నూతన పోరాట ప్రాంతాలను ఆవిష్కరించింది. దండకారణ్యంలో అడుగిడిన ఉద్యమం నాలుగు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లోని విశాల ఆదివాసీ జనసమూహాలకు ఆకాంక్షగా రూపుదిద్దుకుంది. నక్సల్‌బరీ–శ్రీకాకుళ నష్టాలను, తప్పులను పాజిటివ్‌గా స్వీకరించి దేశ ప్రజల చూపు తనవైపు మరల్చేలా చేసింది. ''ప్రజల నుండి ప్రజల వద్దకు'' అన్న నినాదం ప్రజాయుద్ధంలో మార్మోగుతోంది. తద్వారానే ఉద్యమం బలపడి విస్తరించింది. పరిమిత ప్రాంతం విశాల ప్రాంతంగా మారింది. విప్లవ పరిస్థితి అద్భుతంగా వున్న పరిస్థితుల నేపథ్యంలో క్రింది విషయాలు సరైనవని మరింత రుజువయ్యాయి.

1. వర్గపోరాటం పెంపొంది, అది గెరిల్లాజోన్ నిర్మాణానికి పునాదులు వేసి, విశాల ప్రాంతాలకు విస్తరించడం;
2. అటవీ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలు రెండూ గెరిల్లాయుద్ధం చేయదగినవేనని;
3. ప్రారంభం నుండి రహస్యపార్టీ నిర్మాణంపై కేంద్రీకరించడం;
4. ప్రజాసంఘాలు నిర్మించి ప్రజలను రహస్య, బహిరంగ పద్ధతుల ద్వారా వర్గపోరాటంలో తర్ఫీదు గావించడం;
5. బలమైన శత్రువు జరిపే అఫెన్సివ్ వార్‌ను ప్రతిఘటించడానికి ఆత్మరక్షణా ఎత్తుగడలు రూపొందించుకోవడం;
6. పార్టీలో తలెత్తే అన్యవర్గ ధోరణులను, అంతర్గత పోరాటాలను కేంద్రీకృత ప్రజాస్వామ్యంకు లోబడి క్రమశిక్షణాయుతంగా పరిష్కరించుకోవడం.

నూతన ప్రజాస్వామిక విప్లవం జయప్రదం గావించుటకు పార్టీ, ఎర్రసైన్యం, ఐక్య సంఘటనలను మూడు అద్భుత ఆయుధాలుగా మహోపాధ్యాయుడు మావో ఉద్బోధించాడు. ఈనాడు మనముందున్న కర్తవ్యాలను సరిగ్గా నిర్వహించుకుని 30వ వార్షికోత్సవం సందర్భంగా ఆ కర్తవ్య నిర్వహణకు పునరంకితమవుదాం.

## పార్టీనిర్మాణంపై కేంద్రీకరించాలి

1925–67ల మధ్యకాలంలో దేశవ్యాపిత రహస్య పార్టీ అవసరం నొక్కిచెప్పడంగానీ, లేదా అందుకు తగిన ఆచరణను రూపుదిద్దే కృషిగానీ కనబడదు. తెలంగాణా ఇందుకు మినహాయింపుకాగా, పార్టీపై నిషేధం రోజుల్లో కూడా క్రింది నాయకత్వంలో ఒక సెక్షన్ రహస్య జీవితంలోనున్నారు. నక్సల్‌బరీ ప్రారంభమైన పిదప, కేవలం వృత్తివిప్లవకారులకే పార్టీ సభ్యత్వం పరిమితం చేయబడింది. అయితే ఈ లోపాన్ని మనం 1977 నాగపూర్‌లో జరిగిన తెలంగాణా కాన్ఫరెన్సులో సరిదిద్దుకున్నాం. ఆనాటి నుండి రెండంగల నిర్మాణం కొనసాగుతుంది. అయితే దేశంలోని మిగతా మార్క్సిస్టు–లెనినిస్టు పార్టీలకు, గ్రూపులకు భిన్నంగా మన పార్టీ అన్ని స్థాయిల పార్టీ కమిటీల్లోకి వృత్తివిప్లవకారులను మాత్రమే తీసుకోవడం కూడా మన ఆచరణగా వుంది. ఇదే సరైన విధానమని కూడా మన అనుభవంలో రుజువవుతుంది. ఈ నేపథ్యంలో మన సిద్ధాంత వెలుగులో మరొకసారి మదింపు వేసుకుంటే కూడా బలమైన రహస్య పార్టీ 'గ్రామం నుండి కేంద్రం' వరకు నిర్మించబడకుండా విప్లవ విజయం నేటి పరిస్థితుల్లో అసాధ్యమైన విషయం అని కూడా అర్థమవుతుంది. గ్రామం, బస్తీ పునాదిగా, తగిన అర్హతలు కలవారిని ఎన్నుకుని పార్టీసెల్‌ను ఏర్పర్చి యోధులుగా వారిని మలచగలం. వృత్తివిప్లవకారులుగా సిద్ధంకానివారిని, పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం వల్ల ఉద్యమాన్ని ఉన్నతస్థాయికి కొనిపోవడంలో అనేక అడ్డంకులు ఏర్పడతాయి. ఈ అవగాహన వెలుగులోనే పార్టీ నిర్మాణాన్ని పటిష్టవంతం చేసుకుంటున్న మనం శత్రువుకు అభేద్యమైన రీతిలో గ్రామగ్రామాన పార్టీ నిర్మాణాన్ని మరింత పెంపొందించుకోవలసిన అవసరం నిరంతరం మన ప్రధాన కర్తవ్యాల్లో ఒకటిగా వుండాలి.

## ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు రాజ్యాధికారం సిద్ధించదు

నక్సల్‌బరీ, శ్రీకాకుళం తదితర ప్రాంతాల ఉద్యమంలోని విప్లవకారులందరూ సాయుధం అయ్యే దిశలో పనిచేసినా, మనం అవలంభించిన అతివాద ఎత్తుగడల ఫలితంగా అనతికాలంలోనే తగిన మిలిటరీ నిర్మాణరూపాలు రాకముందే శత్రు నిరగింధం మూలంగా ఉద్యమం అణచివేయబడింది. వందలాది దాడులు జరిగినా, ఎందరో గెరిల్లాయోధులు తయారై గెరిల్లాయుద్ధం ఆరంభించినా, అందుకు తగిన నిర్మాణరూపం ఎంచుకుని విస్తరించే సమయం దొరకలేదు. కానీ, ఈ అనుభవాల వెలుగులోనూ, సాయుధ పోరాటకాలం నాటి అనుభవాల వెలుగులోనూ ''కరీంనగర్, ఆదిలాబాద్ ఉద్యమాలను ఉన్నతదశకు'' తీసుకునిపోవడంలో భాగంగా, 'గెరిల్లాజోన్స్' నిర్మాణం చేపట్టాలని 1980లో మన పార్టీ నిర్ణయించి అందుకు తగిన కృషి ప్రారంభించింది. 'గెరిల్లాజోన్' నిర్మించడమంటే ప్రజలు విప్లవ ప్రజాసంఘాలలో సంఘటితపడి పోరాడే క్రమంలో వర్గపోరాటం ఒకానొక దశకు చేరుకుని ప్రజల రాజకీయ చైతన్యం పెంచుతూనే, ప్రజా మిలీషియా, ప్రజాసైన్యంకు బీజాలు వేసి, ప్రజలను సాయుధంచేసే కృషి కొనసాగించడమే. ప్రజా మిలీషియాకు నేటి ప్రాథమిక రూపం గెరిల్లాదళాలు. ఈ

అవగాహనతో శత్రు నిరగింధాన్ని ప్రతిఘటిస్తూ, అవసరమైన ఉన్నత నిర్మాణరూపాలను చేపడుతూ ఉత్తర తెలంగాణా, దండకారణ్యాల్లో సాయుధ పోరాటం పురోగమిస్తుంది. ఉన్నత స్థాయి గెరిల్లాజోన్ విముక్తిప్రాంతాల లక్ష్యంతో ఉత్తర తెలంగాణా, దండకారణ్యంలు కాగా, మిగిలిన ఉద్యమ ప్రాంతాలు గెరిల్లాజోన్ లక్ష్యంతోనూ నక్సల్‌బరీ వారసత్వంలో, నిరంతరం త్యాగాల మధ్య భారత పీడిత ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. కాగా, ఉద్యమాన్ని నామరూపాలు లేకుండా చేయడానికి పెద్దయెత్తున మరో దాడికి సంసిద్ధమవుతున్న శత్రు ఎత్తుగడలను, నిరగింధాన్ని ఓడించుటకు, పార్టీ, విప్లవ ప్రజానీకం ఎంతటి త్యాగాలకైనా వెనుకాడకుండా, తగిన ఎత్తుగడలను రూపొందించుకోవడం కూడా నేడు మన ప్రధాన కర్తవ్యాల్లో భాగంగానే వుంది.

పై అవగాహనతో, మన పార్టీ, ప్రజలను పెద్దయెత్తున వర్గపోరాటంలో సమీకరిస్తూ వారిని సాయుధంచేసే కర్తవ్యం ముఖ్యంగా ఉత్తర తెలంగాణా దండకారణ్యంలలో ముందుగా చేపట్టింది. గత 16 ఏళ్ళుగా యీ మార్గంలో ఎంతో అభివృద్ధిని కూడా సాధించాము. మునుముందు యీ అభివృద్ధి మరింత వేగంగా, గుణాత్మకంగా మార్పుదిశలో తప్పనిసరి వుంటుంది. అయితే యిందుకు యిప్పటినుండే అన్ని విధాలా సిద్ధంకావాలని చరిత్ర మనలను డిమాండుచేస్తుంది. ఇదిలా వుండగా, ఎమ్-ఎల్ క్యాంపులో ప్రధానంగా నేడు దిగువ పెడధోరణులు కానవస్తున్నాయి.

1. రాజ్యంతో తలపడుటకు ప్రజలను, స్వీయాత్మక బలగాలను పెంపొందించి అందుకు తగిన పద్ధతులను ఎంచుకోవడంలో మితవాదం.
2. అందుకు తగిన కారణంగా మితవాదులు ''ప్రజలు, పార్టీ శత్రువుతో తలపడే స్థాయికి యింకా ఎదగలేదని'' అందుకు తగిన పరిస్థితులు ఇంకా పరిపక్వం కాలేదంటూ ఆత్మరక్షణా యుద్ధం అనే పేర మావో మిలిటరీ సూత్రాలను అన్వయిస్తూ పోరాటాన్ని కుదించే దశల సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్నారు.
3. రాడికలైజ్ అవుతున్న ప్రజలను మరింత మిలిటెంట్ పోరాటాలకు కదిలించడం కాకుండా వారిని ఎన్నికల రొంపిలోకి దింపుతున్నారు. ఈ ధోరణులు భారత విప్లవోద్యమానికి ఎంతో హానికరం. మితవాద అవకాశవాదం ఏ మోతాదులో ఎమ్-ఎల్ క్యాంపులో వుంటే, ఆ మేరకు అది ప్రజలను సాయుధం చేయడం అనే కర్తవ్యానికి తూట్లు పొడుస్తుంది. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ లేదా మరో మాటలో రివిజనిస్టు చరిత్ర అంతా యీ కర్తవ్యాన్ని విస్మరించినదే. ఇది మనకొక హెచ్చరికగా వుండాలి.

## ప్రజాస్వామిక ఐక్య సంఘటనలో కలిసివచ్చే మిత్రులను కలుపుకోవాలి

ఐక్య సంఘటన గురించి చర్చించే ముందు విప్లవకారుల ఐక్యత కూడా ఒకసారి పరిశీలిద్దాం. ఈనాడు ప్రధానంగా మూడు రకాలకు చెందిన కమ్యూనిస్టు విప్లవకారుల క్యాంపు ఏర్పడివుంది. అవి :

1. వర్గపోరాటాన్ని తీవ్రతరంచేస్తూ గెరిల్లాజోన్‌ను, బేస్ ఏరియాలను ఏర్పర్చాలనే లక్ష్యంతో కృషిచేస్తూ ఎన్నికలను బహిష్కరిస్తున్న మన పార్టీ, ఎమ్.సి.సి. మరియు పి.యు.లు ఒకే కేటగిరీలోనివి కాగా,
2. ఆర్.సి.సి. మరియు ఎస్.ఎన్.ఎస్.కు చెందిన మితవాద పార్టీలు, ఎన్నికల్లో పాల్గొంటున్న జనశక్తి యు.సి.సి.ఆర్.ఐ. (ఎమ్-ఎల్) తదితర పార్టీలు యీ కోవలోనివే.
3. సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (వినోద్‌మిశ్రా), టువార్డ్స్ న్యూ డెమోక్రసీ (టి.ఎన్.డి.) తదితర రివిజనిస్టు పార్టీలు.

పై మూడు కోవలకు చెందని చిన్నచిన్న గ్రూపులు, వ్యక్తులు తమ అవగాహనకు తగిన విధంగా ఏదో కేటగిరీలో చేరడంతప్ప, అవి యీనాడు భారత విప్లవ రాజకీయాలలో లేదా తాము పనిచేసే ప్రాంతాలలోనైనా ప్రభావం నెరపగల స్థితిలో లేవు. అందువల్ల మొదటి కేటగిరీ పార్టీల మధ్య బలమైన విప్లవకర ఐక్యత ఏర్పడి, ఒకే పార్టీగా రూపుదిద్దుకునేవైపు వారి కృషి ప్రధానం కావాలి. రెండవ కేటగిరీలో, భూస్వామ్య సామ్రాజ్యవాద వ్యతిరేక సమస్యల ప్రాతిపదికగా జరిగే పోరాటాలలో కలుపుకుని పోవడానికి వెనకాడకూడదు. నేడు ఉనికిలో వున్న వివిధ ఎమ్-ఎల్ గ్రూపుల, పార్టీల పట్ల స్థూలంగా మన అవగాహన యిలా వుండాలి:

విప్లవాన్ని జయప్రదం చేయడానికిగాను వ్యూహాత్మకంగా కలిసివచ్చే శక్తులన్నింటిని కలుపుకుని, శత్రువును ఒంటరివాన్ని చేయాలని మన సిద్ధాంతం బోధిస్తుంది. మన ఆచరణ యిందుకు లోబడే వుండాలి. వారెంత ఊగిసలాడే మిత్రుడైనా, వారేమేరకు కలసివచ్చినా వారితో సూత్రబద్ధమైన ఐక్యతకు విప్లవశక్తులు నిరంతరం సిద్ధంగా వుండాలి. ఈ విషయంలో మన గత ఆచరణ మనకొక నెగెటివ్ గుణపాఠంగా వుంటుంది. పాలకవర్గాల మధ్య తీవ్రతరమవుతున్న వైరుధ్యాలను కూడా అధ్యయనంచేస్తూ విప్లవానికి వినియోగించే రీతిలో కూడా ఆలోచించాలి. తగిన జాగరూకత లోపిస్తే నష్టాలకే దారితీస్తుంది. ఇదిలా వుండగా, అనేక జాతులు తమ స్వయం నిర్ణయాధికార హక్కును సాధించుకోవడానికి భారత బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గంతో సాయుధ పోరాటం చేపట్టి కొనసాగిస్తున్నాయి. ఈ అన్ని జాతుల ప్రజలు చేస్తున్న ఉద్యమాలతో ఐక్యసంఘటన ఏర్పడే దిశలో కూడా మన కృషి వుండాలి.

# మద్యనిషేధం సడలింపుకు నిరసనగా ఉద్యమిస్తున్న ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం అమలుజరుపుతున్న అణచివేత చర్యలను త్రిప్పికొట్టాలి !

# సంపూర్ణ మద్యనిషేధం కోసం సమైక్యంగా పోరాడాలి !!

అసంఖ్యాక ప్రజల ఆకాంక్షలను, అభ్యంతరాలను పెడచెవిన పెడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మద్యనిషేధాన్ని సడలించింది. ప్రతిపక్షాల సస్పెన్షన్లు, వాకౌట్‌లు, బాయ్‌కాట్‌ల ప్రహసనాల మధ్య మార్చి 26 అర్ధరాత్రివేళ ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. – భారతీయ విదేశీ మద్యం – వినియోగానికి సంబంధించిన మద్యనిషేధ సడలింపు బిల్లును ప్రభుత్వం ఆమోదించి సంపూర్ణ మద్యనిషేధం ఎత్తివేతకు మార్గం సుగమం చేసుకున్నది. 'తాడిచెట్టు ఎందుకు ఎక్కుతున్నా వంటే దూడ మేత కోసమన్నట్లు' కల్తీసారా ప్రవాహం, మాఫియా గ్యాంగుల పెరుగుదల వలన యీ మద్య నిషేధాన్ని సడలించాల్సి వచ్చిందని చంద్రబాబు ప్రభుత్వం సాకులుచూపుతూ, మొసలి కన్నీరు జారవిడుస్తూ పత్రికా ప్రకటనలు గుమ్మరించింది. సారా అమ్మవద్దనీ, బ్రాందీషాపులు ఎత్తివేయాలనీ ఉద్యమించిన తెలంగాణా ప్రాంతంలో పోలీసు స్టేషన్లను సారాదుకాణాలు మార్చివేసి 'వారుణీవాహిని' అనే ముద్దుపేరు తగిలించి రాష్ట్రంలో సారాను ప్రవహింపజేసిన తెలుగుదేశం పార్టీ మొదటి నుండీ కూడా మద్యనిషేధానికి వ్యతిరేకమే. తెలుగుదేశం పార్టీ 1984లో రాష్ట్రంలో అధికారం చేపట్టేనాటికి 50 కోట్ల మేరకు వున్న ఎక్సైజ్‌శాఖ ఆదాయాన్ని 'తెలుగు వారుణీవాహిని' పథకం పేరుతో ప్రభుత్వమే సారాపాకెట్లు సైతం అమ్మి 650 కోట్లకు పెంచుకున్నది. ఇదంతా పేద ప్రజల చెమట, కన్నీటి గాథల ఫలితమేనని వేరే చెప్పనవసరం లేదు. ఆంధ్ర దేశమంతటా ప్రజా ఉద్యమంగా మద్యనిషేధ ఉద్యమం సాగడంతో అప్పటికే అధికారం కోల్పోయివున్న తెలుగుదేశం పార్టీ తమ ఓట్ల ప్రయోజనాల కోసం మద్యనిషేధాన్ని సంపూర్ణంగా అమలుపరుస్తామని అధికారపీఠమెక్కింది. ఎన్టీఆర్‌ను కూలద్రోసి అధికారం కైవసం చేసుకున్న చంద్రబాబు ఎన్టీఆర్ కంటే ఘనుడిగా చూపుకోవడానికి ఎన్టీఆర్ పెట్టిన హెల్త్ పర్మిట్లు కూడా ఎత్తివేసి, మద్యనిషేధాన్ని సంపూర్ణంగా అమలుపరుస్తాననీ, తన కుటిల రాజకీయాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రయత్నించాడు. ఆనాటి నుండి యీనాటి వరకు రాష్ట్రంలో మద్యనిషేధం వలన తెలుగుదేశం, కాంగ్రెసు మంత్రులు, ఎమ్మెల్యేలు అక్రమ మద్యం వ్యాపారం చేసి కోట్లు గడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయానా తమ్ముడైన నారా రామ్మూర్తినాయుడితో సహా 75 మంది తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు 'మాఫియా గ్యాంగులు'గా మారి విచ్చలవిడిగా అక్రమ మద్యం సరఫరాతో అపార సంపదలు సమకూర్చుకున్నారు. ఇక అధికార యంత్రాంగంతోని పోలీసు, ఎక్సైజ్ శాఖల్లోని కానిస్టేబుల్ మొదలుకుని డి.జి.పి. వరకు ఎవరి నిష్పత్తిలో వారికి లక్షలాది రూ॥లు అక్రమంగా ముడుతూనే వున్నాయి ఎవరైనా యీ మద్యనిషేధాన్ని నమ్మి నిజాయితీగా వెళ్ళి పోలీసులకు రిపోర్టుచేస్తే, పోలీసులు వారిని తన్నడమేగాక, మద్యం సరఫరా గూండాలతో దాడులుచేయించారు. మద్యనిషేధాన్ని

---

నేటి విప్లవాల యుగంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు పోరాడ సాహసిస్తున్నారు. విప్లవ పరిస్థితి అదూగితంగా వుంది. ఉద్యమాలు ఒకచోట దెబగితిన్నా, మరోచోట వికసిస్తూ ముందుకు సాగడం అనేది నేటి చారిత్రక విలక్షణంగా మారింది. ఇదే నక్సల్‌బరీకీ వర్తిస్తుంది. నక్సల్‌బరీ కాలం నాటికన్నా యీనాటి ఉద్యమాలు చైతన్యంలోనూ, విస్తృతిలోనూ అనేక రెట్లు అభివృద్ధి సాధించినవి. సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, మిలిటరీ విషయాలలో మరింత స్పష్టత ఏర్పడింది.

నేడు మన పార్టీ దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించి వివిధ స్థాయిల్లో విప్లవోద్యమ నిర్మాణానికి కృషిచేస్తోంది. దేశవ్యాప్త స్వభావాన్ని సంతరించుకుంది. ఇది మన ప్రధాన విజయాలలో ఒకటిగా పేర్కొనడం గర్వించదగిన విషయం. 1994–95లలో జరిగిన జిల్లా, రాష్ట్ర మరియు అఖిల భారత కాన్ఫరెన్సు (మహాసభ)లలోని కర్తవ్యాల పరిపూర్తికి నక్సల్‌బరీ 30వ వార్షికోత్సవాల నెత్తుర్లను ధారపోసిన మన ప్రియమైన కామ్రేడ్స్ యొక్క త్యాగాలు మరియు విశాల ప్రజారాశుల సాహస సాంప్రదాయాలను వెలకట్టలేని వారి త్యాగాలనూ మనం ఎన్నటికీ మర్చిపోకూడదు. ఆశయ సాధనలో అసువులుబాసిన వీర గెరిల్లాలకు యీ సందర్భంగా వినమ్రంగా జోహార్లర్పిస్తూ విప్లవ ప్రజానీకానికి జేజేలు పలుకుదాం.

మనం రూపొందించుకున్న కార్యక్రమం వెలుగులో శక్తివంచన లేకుండా కృషిచేస్తున్న వీర గెరిల్లాలకు, విప్లవ ప్రజానీకానికి, విప్లవ ప్రజాసంఘాలకు, యితర అన్ని పార్టీ నిర్మాణాలకు నక్సల్‌బరీ 30వ వార్షికోత్సవ సందర్భంగా విప్లవ జేజేలు. మన లక్ష్యసాధనలో తెగించి పోరాడడం, కంటికి రెప్పలా ఉద్యమాన్ని కాపాడుకోవడమే నగ్సల్‌బరీ వారసులుగా మనముందున్న కర్తవ్యం. ❑

కఠినంగా అమలుపరుస్తున్నానే పేరుతో ప్రజలందరినీ నేరస్తులుగా చూస్తూ రోడ్లపైనా, ప్రయాణాల్లో, బస్సుల్లో, రైళ్ళల్లో, స్టేషన్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి దొరికిన మద్యం తామూ అమ్ముకోవడానికి, దొరికినవారి నుండి లంచాలు గుంజడానికి పోలీసుశాఖ ఉపయోగించుకుంది. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన 3.36 లక్షల మద్యంకేసులు, 3.10 లక్షల మంది అరెస్టులు పరిశీలించినపుడు సారా కింగ్‌లు, సారా రాజకీయ వ్యాపారుల, వారి ఉత్పత్తుల జోలికెళ్ళకుండా సారా త్రాగేవారిని నిరగింధించి యీ కేసులు పెట్టారు. సారా అమ్మేవాళ్ళు మాత్రం నగరాల్లో, పట్టణాల్లో రాజకీయ పెద్దమనుషులుగా చెలామణి అవుతూనే వున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సర్కారీ మేధావులు, సి.పి.ఐ. లాంటి రివిజనిస్టు పార్టీలు, మద్యనిషేధాన్ని అమలుపర్చడంలో ప్రజల పాత్ర శూన్యమైనదని ప్రజలను నిందిస్తున్నారు. నిజానికి తెలంగాణా, తదితర పోరాట ప్రాంతాల్లో ప్రజలు చైతన్యవంతంగా తమ గ్రామరాజ్య కమిటీల ద్వారా, తమ ప్రజాసంఘాల ద్వారా మద్యనిషేధ అమలుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు గ్రామాలపై దాడులుచేస్తూ ప్రజలను హింసిస్తున్నారు.

మద్యనిషేధం లేనికాలంలో కూడా నాటుసారా తయారీ, గుడుంబా అమ్మకాలు, సరిహద్దు ప్రాంతాల నుండి అక్రమ సారా ప్రవాహం కొనసాగుతూనే వున్నది. అలాంటి వ్యాపారాలు చూసేవారే నేటికీ కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీల్లో అగ్ర నాయకులుగా చెలామణి అవుతున్నారు. దీనికి పోలీసుల అండదండలు వుండనే వున్నాయి. కాబట్టి 'సరిహద్దుల నుండి సారాప్రవాహం' అనేది కొత్త విషయమేమీ కాదు. ఇది మద్యనిషేధం సడలింపుకు సాకు మాత్రమే.

ఈ నిషేధ సడలింపుకు ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిసి కూడా ప్రభుత్వం యీ నిర్ణయం ఎందుకు చేపట్టినట్లు?

## విదేశీ ఆర్థిక సంస్థలకు ఊడిగంచేసే చంద్రబాబు ప్రభుత్వం

ప్రభుత్వ ఖజానాను తమ స్వప్రయోజనాలకు అనుగుణ్యంగా వాడుకోవడం వలన ప్రభుత్వం ఆదాయం తరిగి ఖర్చు అధికమవడంతో రాష్ట్రప్రభుత్వం అప్పుల ఊబిలో దిగబడి పోయింది. ప్రభుత్వం చేసే దుబారాను, పథకాల అమలు పేరుతో వాటిని కొల్లగొడుతున్న విషయాలను ప్రజల ముందు మరుగునపెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంటూ ప్రభుత్వ ఆదాయం, అప్పులు వడ్డీల కాకిలెక్కలను ప్రజలకు చూపించింది. దీన్ని సాకుగా చూపి సబ్సిడీ బియ్యం ధర పెంచడం, సబ్సిడీపై రైతాంగానికి యిస్తున్న విద్యుత్ రేట్లను పెంచడం, ఆర్టీసీ బస్సుఛార్జీలు పెంచడంతో పాటు వివిధ రకాల పన్నుల పేరుతో రెండువేల కోట్లకు పైగా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై భారంవేసింది. బడా వ్యాపారస్తుల నుండి, కాంట్రాక్టర్ల నుండి వస్తున్న వత్తిడి, ప్రత్యేకించి ప్రపంచబ్యాంకు, యితర విదేశీ ఆర్థిక సంస్థల వలన చంద్రబాబు ప్రభుత్వం మద్యనిషేధ సడలింపుకే సిద్ధపడింది. కొత్తగా తీసుకుంటున్న 17,698 కోట్ల రూ॥ల అప్పులో 75% పాత బాకీ వడ్డీలకిందే పోవడం వలన, జోరుగా ప్రకటించిన వివిధ రకాల పథకాల కోసం ప్రపంచబ్యాంకు నుండి తాజాగా మరో 8 వేల కోట్ల రూ॥ల రుణసహాయాన్ని రాష్ట్రప్రభుత్వం కోరుతోంది. ఈ రుణసహాయం చేసేందుకు ప్రతిగా ప్రపంచబ్యాంకు రాష్ట్రప్రభుత్వ ఆర్థిక స్వస్థతకు కొన్ని విషచికిత్సలను సిఫారసుచేసింది. వాటిలో మద్యనిషేధం ఎత్తివేయడం మొదటిది. ప్రపంచబ్యాంకు విధానాలు పాలకవర్గాల మనుగడకు ఎంత ముఖ్యమైపోయాయంటే రాష్ట్ర బడ్జెట్ ప్రసంగంలో 17సార్లు ప్రపంచబ్యాంకును ప్రస్తావించి తమ స్వామిభక్తిని చాటుకున్నారు. గత సంవత్సరం విద్యుత్ సబ్సిడీల తొలగింపుతో, రెండు వేల కోట్ల రూ॥లను ఆఘమేఘాలమీద మంజూరుచేసిన ప్రపంచబ్యాంకు యిప్పుడు మద్యనిషేధాన్ని సడలించిన రెండు రోజులకే రాష్ట్రానికి విపత్తుల నివారణ, అత్యవసర సహాయ సమగ్రపథకం క్రింద 700 కోట్ల రూ॥లను రుణసహాయంగా ప్రకటించింది. దీంట్లో 40% పాత రుణాల, వడ్డీల చెల్లింపులకే వెళ్ళిపోతున్నదన్న వాస్తవాన్ని మాత్రం మరుగుపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన మద్యనిషేధ సడలింపును 'డేరింగ్ నిర్ణయం'గా త్రీ చీర్స్ చెప్పే సర్కారీ మేధావులు మద్యనిషేధం విఫలమయిందని చెప్పటానికి నానా తంటాలు పడుతున్నారు.

## మద్యనిషేధం ప్రపంచంలో ఎక్కడాకూడా విజయవంతం కాలేదా?

మద్యనిషేధం రాష్ట్రంలో అమలులోవున్న కాలంలో రాష్ట్రాన్ని సందర్శించిన నయా రివిజనిస్టు నాయకుడు జ్యోతిబాసు ''ప్రపంచంలో ఎక్కడాకూడా మద్యనిషేధం విజయవంతం కాలేదు''ని నిస్సిగ్గుగా ప్రకటించాడు. రివిజనిస్టు నాయకుడు అందించిన 'ఉప్పు'ను చంద్రబాబు మరింత ముందుకు తీసుకెళ్ళి ఫ్యూడల్ చైనాలోనూ, పూర్వపు జపాన్ ఫ్యూడల్ వ్యవస్థలోనూ, నేటి అమెరికాలో కూడా మద్యనిషేధం పూర్తిగా విఫలమైనదని ప్రకటించాడు. ఒకటి ఫ్యూడల్ వ్యవస్థ కాగా, మరొకటి సామ్రాజ్యవాద వ్యవస్థ. ప్రజల సంక్షేమం నిజంగా కోరే సోషలిస్టు ప్రభుత్వాలు వున్నచోట మద్యం అమ్మకాలను ఏమాత్రం ప్రోత్సహించకుండా ఎక్సైజ్ ఆదాయంపై ఆధారపడకుండా ప్రజలను ఐచ్ఛికంగా మద్యాన్ని మానుకునేలా ప్రచారంచేస్తూ మద్యపానం ప్రభుత్వానికి ఒక ఆదాయంగా, ప్రజలకు ఒక వ్యసనంగా లేకుండా చేశాయి. నేటికీ మన రాష్ట్రంలో తెలంగాణాలోనూ, యితర పోరాట ప్రాంతాలలోనూ ప్రజలు సారా

అమ్మకాలను నిరోధించి ప్రోత్సహించకుండా, మద్యపానానికి ఎరకాకుండా జాగరూకతతో వ్యవహరిస్తున్నారు. అలాగే రెండేళ్ళ క్రితం ప్రభుత్వం విధించిన మద్యనిషేధాన్ని యీ ప్రభుత్వం, రాజకీయ నాయకులు ఎన్ని తూట్లు పొడుస్తున్నప్పటికీ, ఎన్నో కుటుంబాలలో గృహ కలహాలు తగ్గాయనీ, ప్రజల్లో పొదుపు, ఆరోగ్యం పెరిగిందని, వీధి తగాదాలు తగ్గాయనీ పత్రికల రిపోర్టులు, సర్వేలు తెలియపరుస్తూనే వున్నాయి. వీటిల్లో ముఖ్యమైన మరో విషయమేమంటే రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతగా ప్రజల చిన్నపొదుపు మొత్తాల సేకరణ 600 కోట్ల రూ॥ల రికార్డుస్థాయికి చేరుకుంది. భార్యలపై భర్తల వేధింపులు తగ్గాయని అనేకమంది మహిళలు పత్రికాముఖంగా కూడా చెబుతూనే వున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 'మద్యనిషేధం విఫలమయిందని, అందుకని మద్యనిషేధ పోరాటం చేయకుండా సాంస్కృతికపరమైన యీ అంశాన్ని దృష్టిలో వుంచుకుని సారా తాగొద్దని మాత్రమే ప్రచారం చేస్తామని' చంద్రబాబు ప్రభుత్వానికి కావలికుక్కలైన రివిజనిస్టు నాయకులు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వంతో లోపాయికారీగా ఒప్పందానికి వచ్చిన ప్రతిపక్షాలు లోపల ఆమోదం, బయటకు అనామోదం నాటకంలో సి.పి.ఐ., సి.పి.ఎమ్.లు కాంగ్రెసుతో పోటీపడ్డాయి. ఈ సడలింపు వలన అమ్మకాలకు అనుమతించిన రాష్ట్ర ప్రభుత్వానికి 1,000 కోట్ల రూ॥కు పైగా ఆదాయంగా సమకూరుతుండగా, బడా వ్యాపారస్తులకు, కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయల ప్రజా కష్టార్జితం కైవసమవుతున్నది.

మద్యనిషేధంపై 'సోషలిస్టు' కబుర్లు చెప్పిన గవర్నరు కృష్ణకాంత్ మద్యం సడలింపు బిల్లుపై కనీసంగానైనా అభ్యంతరాలు తెలపకుండా బిల్లును శరవేగంతో 24 గంటలలోపే ఆమోదించి పంపాడు. తన గవర్నర్ పదవి పొడిగింపు కోసం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో పలుకుబడి కలిగిన చంద్రబాబు ముందు మోకరిల్లిన గవర్నర్ కృష్ణకాంత్ తన పాలకవర్గ అనుకూల స్వభావాన్ని భేషుగ్గా బట్టబయలు చేసుకున్నాడు.

## ప్రజల ప్రతిఘటన

మద్యనిషేధం సడలింపుపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సందర్భంలోనే వేలాదిమంది మహిళలు హైదరాబాద్‌లోనూ, రాష్ట్రంలోని యితర ప్రాంతాలలోనూ ప్రభుత్వాన్ని నిలదీయడానికి సిద్ధంకాగా చంద్రబాబు ప్రభుత్వం వారిని అణచివేయడానికి లాఠీలను ఝుళిపించి నిషేధాజ్ఞలను ప్రకటించి అక్రమ అరెస్టులను కొనసాగించింది. అలా తిరిగి రాష్ట్రంలో మద్యనిషేధ ఉద్యమం ప్రారంభమైంది. అణచివేతకు ముందుగా సన్నాహాలు చేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణచివేయడానికే సిద్ధపడుతున్నది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మద్యం అమ్మకాలకు టెండర్లు పిలవగా తెలంగాణాలో 50%, కోస్తాలో 20%, రాయలసీమలో 15% షాపులకు టెండర్లు దాఖలుకాలేదు. టెండర్లు గిట్టుబాటు కావని కొందరు దాఖలుచేయకపోగా, సిండికేటుగా ఏర్పడి తక్కువ ధరకు షాపులను కొట్టేయటానికి కొందరు ప్రయత్నించగా తెలంగాణా పోరాట ప్రాంతాల్లో పార్టీ, ప్రజల హెచ్చరికల వలన 600కు పైగా షాపులకు టెండర్లు దాఖలుకాలేదు. 'మద్యనిషేధాన్ని అతిక్రమించరాదని షాపులు తెరిచేవారు ప్రజల ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వుంటుందని' పార్టీ చేసిన హెచ్చరికలతో ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో టెండర్లు నామమాత్రంగా దాఖలైనాయని మద్యనిషేధ శాఖ మంత్రి స్వయంగా ఒప్పుకున్నాడు. ఈ పరిణామంతో ఖంగుతిన్న ప్రభుత్వం మద్యం అమ్మకాలకు పోలీసుల రక్షణ వుంటుందని ప్రకటించక తప్పలేదు.

కల్తీసారా, మాఫియా గ్యాంగుల సాకుతో IMFLకు స్వీకారం చుట్టిన తెలుగుదేశం ప్రభుత్వం యీ మాఫియా గ్యాంగుల పేరుతోనే రేపు నాటుసారా ప్రవహిస్తున్నదన్న నెపంతో సంపూర్ణ మద్యనిషేధాన్ని ఎత్తివేసి ప్రజలను వారుణివాహినిలో ముంచక తప్పదు. ఇప్పటికే మందుబార్లు అనుమతించమనీ, బహిరంగ ప్రదేశాల్లో అమ్మకాలు వుండవని చెప్పిన ప్రభుత్వం బార్లు ప్రైవేటు స్థలాల్లో వుండాలా, పబ్లిక్ స్థలాల్లో వుండాలా? అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నది.

ఈ పరిస్థితుల్లో మద్యనిషేధాన్ని సడలించరాదని, సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలుపర్చాలని డిమాండుచేయాలి.

ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా తెరిచిన దుకాణాలను మూసివేసి, మద్యం అమ్మకాలను నిరోధించడానికి ప్రజలు సిద్ధంకావాలి.

సారా, బ్రాందీలను వీధుల్లో ధ్వంసంచేసిన గత ఉద్యమ స్ఫూర్తితో ఈ మద్యం మహమ్మారిని అంతంచేయడానికి ప్రజలు సిద్ధంకావాలి.

ప్రజా వ్యతిరేక నిర్ణయాలను పోలీసుల పాశవిక బలంతో అమలుపర్చాలని చూస్తున్న చంద్రబాబు ప్రభుత్వ అణచివేత చర్యలను తిప్పికొట్టాలి.

మద్యనిషేధ వ్యతిరేక పోరాటంలో కలసిరాగల అన్ని ప్రజాస్వామిక శక్తులను, విప్లవ పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకుని ఐక్య పోరాటానికి సిద్ధంకావాలి. ❑

**1997 మే 23న కలకత్తాలో జరిగే నక్సల్బరీ పోరాట 30వ వార్షికోత్సవ ర్యాలీలో పాల్గొనండి !**

# భారతదేశ ఆరోగ్య పరిస్థితి
# సంవత్సరానికి 20 లక్షల మంది ప్రజల ఆహుతి

దేశంలోని ఉన్నత వర్గాలు అంటువ్యాధుల బారిన పడినపుడు మాత్రమే జాతీయ దినపత్రికలలో 'ఆరోగ్యం' ఒక చర్చనీయాంశ మవుతుంది. రాజస్థాన్‌లో వందలాది మలేరియా చావులు ఎలాంటి గుర్తింపూ లేకుండా మరుగున పడిపోతూండగా, సూరత్‌లో 'ప్లేగు' వ్యాధి, ఢిల్లీ 'డెంగ్' వ్యాధి నిత్యం పతాకశీర్షికలవుతుంటాయి. ఏదేమైనా అలాంటి సందరాగాలలో అయినా సరే మన ప్రజల దురాగరమైన ఆరోగ్య పరిస్థితుల గురించి దేశం కలవరపడింది.

దేశవ్యాప్తంగానే కాక విదేశాల్లో కూడా సూరత్ ప్లేగు వ్యాధి భయోత్పాతం సృష్టించగా, 'డెంగ్' జ్వరం ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేసింది. మురికినీళ్ళు, నిలువనీటి నుండి మామూలు దోమలు పుట్టుకొస్తుంటే 'డెంగ్' వైరస్‌ను మోసుకొచ్చే 'ఎయిడెస్' దోమలు కూడా కూలర్లు మొదలైనవాటిలో వుండే శుభ్రమైన నీళ్ళ నుండి తయారవుతున్నాయి. కాబట్టే దేశ రాజధానిలో 8,000 మంది డెంగ్ జ్వరం బారిన పడగా, అందులో చనిపోయిన 320 మందిలో ఎక్కువ భాగం ఉన్నత, మధ్యతరగతి ప్రజలే. అయితే దేశంలో బహుళజాతి కంపెనీల మందులు అమ్మకాలను ప్రోత్సహించడంలోనే తలమునకలైపోయిన ప్రభుత్వం అంటువ్యాధి చేయి దాటిపోయాకే మేలుకొంది. డెంగ్ వ్యాధి ఉనికిలోకి రాకముందే అది వ్యాపిస్తుందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనప్రాయంగా హెచ్చరించింది. కానీ, ఢిల్లీలో బి.జె.పి. ప్రభుత్వ ఆరోగ్య శాఖా మంత్రి, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి యిద్దరూ కూడా యీ హెచ్చరిక గురించి తమకేమీ తెలియదని చెబుతున్నారు. మరింత ఆశ్చర్యకరమైన విషయమేమంటే, అనేక భారతీయ సంస్థలు నిద్రపోతూంటే ఒక అంతర్జాతీయ సంస్థకు దీని గురించి ఖచ్చితమైన అవగాహన వుంది. ఇదంతా మరిన్ని అనుమానాలకు దారితీసున్నదెందుకంటే, ప్లేగు మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో యిలాంటి ఒక అంతర్జాతీయ ఏజెన్సీయే ప్లేగుకారక లక్షణాలకు గురైన రక్తం నమూనాలను దేశం వెలుపలకు దొంగచాటుగా చేరవేసింది (సూరత్‌లో వ్యాపించిన ప్లేగు ప్రకృతి సహజమైన క్రిమి ద్వారా వచ్చింది కాదని అమెరికన్లు తమ ప్రయోగాత్మక పరిశీలనలో వాడేందుకుగాను కృత్రిమంగా సృష్టించినట్లుగా అనుమానింపబడుతున్న క్రిమి ఫలితమని మనం గుర్తుంచుకోవడం మంచిది). ఈ అంతర్జాతీయ సంస్థల పాత్రనలా వుంచితే, డెంగ్ జ్వరం సృష్టించిన భయోత్పాతం వల్ల కనీసంగా అయినా ఆరోగ్యానికి సంబంధించిన పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి.

ఈ వ్యాసంలో దేశంలోని వ్యాధుల ప్రాబల్యం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రెండింటి ఆరోగ్య విధానం, ఆరోగ్యంపై ప్రపంచబ్యాంకు తన 'స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ ప్రోగ్రామ్' ద్వారా నిర్దేశించిన ఆర్థిక సంస్కరణల ప్రభావం, దేశంలోని బహుళజాతి మందుల కంపెనీల పాత్ర మున్నగు విషయాలను మనం విశ్లేషిద్దాము.

## వ్యాధి : దేశంలోని అతి పెద్ద హంతకి

ప్రతి సంవత్సరం టి.బి. వ్యాధి ఐదు లక్షల మందిని, అతిసార వ్యాధులు ఏడు లక్షల మందిని (ఎక్కువమంది పిల్లలే) చంపుతుండగా, హెపటైటిస్-బి (కామెర్లవ్యాధి క్రిమి) ఏటా రెండు లక్షల మందిని చంపుతోంది. దీనికి తోడుగా మలేరియా, కుష్టు, టైఫాయిడ్, ఇన్‌ఫ్లూయెంజా, ఇప్పుడు కాలా అజార్ (నల్లటి విరోచనాలు, విపరీతంగా జ్వరం రావడం) వంటి వ్యాధుల వల్ల ప్రతి సంవత్సరం వేలాది మంది చనిపోతున్నారు. అంటే సులభంగా నివారించగలిగే జబుగిలవల్లే సుమారు 15 లక్షల మంది చనిపోతున్నారు. ఇది ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సంఖ్య. నిజానికి సంవత్సరానికి ఇరవై లక్షల మంది యీ వ్యాధులబారిన పడి చనిపోతున్నారు.

ఇప్పటికే ప్రభుత్వం ఆరోగ్యంపై ఖర్చుపెడుతున్న అతి కొద్ది మొత్తంపై కూడా కోత విధించడంతో చాలా జబుగిలు పెద్దయెత్తున చెలరేగాయి. దేశంలోని ఆరోగ్య పరిస్థితిపై ఒకసారి దృష్టిసారిస్తే ...

1960లో మలేరియా వాస్తవంగా తుడిచిపెట్టుకుపోగా 1996లో 64 లక్షల కేసులు కొత్తగా నమోదయ్యాయి. మలేరియా నిర్మూలనా పథకాలను ప్రభుత్వం క్రమంగా తగ్గించివేయడమే దీనికి ప్రధాన కారణం. పోయిన వర్షాకాలంలో సెరిబ్రల్ (మెదడుకు సోకిన) మలేరియా వల్ల హర్యానా రాష్ట్రంలోని 300 గ్రామాలలో వేలాదిమంది చనిపోయారు. ప్రభుత్వం 1300 మంది చనిపోయారని ప్రకటిస్తుండగా అక్కడ పనిచేస్తున్న డాక్టర్ల అంచనా ప్రకారం మొత్తం పదివేల మంది చనిపోయారు. దేశంలో మలేరియా కేసులు 1947లో ఏడున్నర కోట్ల వరకు వుండగా 1964 నాటికి వాటి సంఖ్య లక్షకు పడిపోయింది. కానీ 1970ల నుండి ఆ సంఖ్య పెరుగుతూ వచ్చింది. గత నాలుగు సంవత్సరాలుగా మలేరియా కేసుల సంఖ్య జాంబవంతుని అంగాల్లాగా అమాంతంగా పెరిగిపోయాయి. 1992-93 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే' ప్రకారం ఏ మూడు నెలల కాలంలో చూసినా ప్రతి వందమంది భారతీయుల్లో 33 మంది మలేరియా బారిన పడుతున్నారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియాలోని మొత్తం మలేరియా కేసుల్లో 85% ఒక్క భారతదేశంలోనే వుండి పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి.

మరోవైపు టి.బి. (క్షయ) నిరంతరాయంగా పెరిగిపోతూనే వుంది. దేశంలో కోటీ నలభై లక్షల మంది ప్రజలు యిప్పటికే యీ వ్యాధికి గురైవుండగా సం॥కి మరో 25 లక్షల మంది కొత్తగా దీని బారిన పడుతున్నారు. అంటే 64% పెరుగుదల వుంది. జాతీయ టి.బి. కాన్ఫరెన్సు అధ్యక్షుడు చెప్పినదాని ప్రకారం మన జనాభాలో సగం మందిలో యీ టి.బి. వ్యాధి క్రిమి ప్రవేశించింది.

కామెర్ల వ్యాధి మరో పెద్ద హంతకి. భారతదేశంలో నాలుగు కోట్ల మంది ప్రజల్లో హెపటైటిస్-బి వైరస్ వుంది. కొత్తగా పుట్టిన బిడ్డలకు వాక్సినేషన్, టీకాలు వేయడం ద్వారా యీ వ్యాధిని సులభంగా నివారించవచ్చు. ఇప్పటికే 90 దేశాల్లో యీ వ్యాక్సినేషన్ ప్రవేశపెట్టారు. కానీ యీ టీకామందు వేయడానికి చాలా ఖర్చు అవుతుందని ఒక డోసు మందు 300 రూ॥లు అవుతూందన్న కారణంతో భారత ప్రభుత్వం దీని వాడకాన్ని తిరస్కరించింది. సం॥కి రెండు లక్షల చావుల్ని నివారించడానికి, మన పిల్లలకు H.B.V. మందు కొనుగోలుకు కేవలం 20 కోట్ల రూ॥లను ఖర్చు పెట్టేందుకు మాత్రం ప్రభుత్వం సిద్ధపడడం లేదు.

భారతదేశంలో సర్వసాధారణంగా కనపడే భయంకరమైన జబుగి కుష్టు వ్యాధి. ప్రపంచంలోని 20 లక్షల కుష్టువ్యాధి కేసుల్లో 60% మన దేశంలోనే వున్నాయి. 1995-96 ఆరోగ్య మంత్రిత్వశాఖ అంచనా ప్రకారం ప్రతి సం॥కి సరాసరి నాలుగు లక్షల కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయి.

బెంగాల్, బీహార్ గ్రామాల్లో కాలా అజార్ అనే జబుగి విజృంభించింది.1985-91 మధ్య కాలంలో యిది ఐదు రెట్లు పెరిగింది. లక్షలమంది దీని బారిన పడి 1992లో 1,500 మంది చనిపోయారు.

భారతదేశంలో గుడ్డివాళ్ళు దాదాపు కోటి మంది వుండగా, జనాభాలో 70% మంది కంటివ్యాధులకు గురవుతున్నారు. ప్రధాన నగరాల్లో లక్ష మంది జనాభాలో 140 మందికి క్యాన్సర్ వ్యాధి సోకుతూ పెరుగుతోంది. కొత్తగా దేశంలోకి ఎయిడ్స్ ప్రవేశించింది. 17 లక్షల మంది దీని ప్రభావానికి గురయినట్లు అంచనా. ఈ ప్రాణాంతక జబుగిలతో పాటు నిత్యం లక్షలాది ప్రజలు ఇన్ఫ్లూయెంజా, విరేచనాలు వంటి సాధారణ రోగాల బారిన పడుతున్నారు. ఇపుడు కొత్తగా కండ్ల కలకలు లాంటి (కంజక్టివిటీస్) అంటువ్యాధులు పెద్దయెత్తున ప్రబలుతున్నాయి. మానవ అభివృద్ధి నివేదిక ప్రకారం 1990లో 160 దేశాల ఆరోగ్య పరిస్థితి అంచనాలో భారతదేశం 123వ స్థానంలో వుంది. ఇప్పుడు అది మరింత దిగజారి వుంటుంది.

## దీనికి ఎవరు బాధ్యత వహించాలి?

ఈ అంటువ్యాధులలో చాలావాటిని పశ్చిమ దేశాల్లో దశాబ్దాల క్రితమే తుడిచిపెట్టేశారు. పైన వివరించిన పరిస్థితులు వెనకబడిన చాలా దేశాలలో కూడా యింత దారుణంగా లేవు. కాబట్టి యివి మానవులు కావాలని కల్పించిన మారణహోమాలేకానీ ప్రకృతి వైపరీత్యాలు కావు.

అయితే యీ చావులకు ప్రాథమికంగా ఎవరు బాధ్యత వహించాలి? భారత ప్రభుత్వ దేశవ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలే దీనికి ప్రధాన కారణం. వీళ్ళే మన ప్రజల్ని పోషకాహారలేమితోనూ, ఆకలితోనూ బతికే స్థితిలో ఉంచి అన్ని రకాల జబుగిలకు గురయ్యేలా చేస్తున్నారు. జనాభాలో ఎక్కువశాతం మందికి పారిశుద్య పరిస్థితులూ, స్వచ్ఛమైన తాగునీరూ కల్పించకుండాచేసి అతిసార వ్యాధులూ, కామెర్ల వంటి అంటువ్యాధుల విజృంభణకీ, మరణాలకీ దోహదంచేస్తున్నది వీళ్ళే. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందేందుకు దోహదపడే విదేశీ పర్యాటక పరిశ్రమను ప్రోత్సహించింది వీళ్ళే. తాము స్వయంగా నియమించిన హాథీ కమిటీ సిఫార్సులను మూలనపడేసి బహుళజాతి మందుల కంపెనీలు విపరీతంగా ధరలు పెంచి తద్వారా మన ప్రజల్ని నిలువుదోపిడీ చేసేందుకు అనుమతినిచ్చిందీ వీళ్ళే. చివరగా ప్రజారోగ్యంపై అతి తక్కువ మొత్తం ఖర్చుపెడుతూ ప్రజల్ని రక్తంపీల్చే ప్రైవేటు డాక్టర్ల చేతుల్లోకి నెట్టిందీ యీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే.

'ఎకనమిక్ టైమ్స్' పత్రిక ఉటంకించిన కింది స్టేట్‌మెంట్‌ను బట్టి ప్రభుత్వ విధానాన్ని యిలా క్రోడీకరించవచ్చు : ''మందుల ఉత్పత్తి యిప్పుడున్న 9,000 కోట్ల రూ॥ల నుండి 2000 సం॥కి 15,000 కోట్ల రూ॥లకు పెంచాల్సిన అవసరం గురించి పరిశ్రమ, ప్రభుత్వం రెండూ పదేపదే నొక్కిచెప్పాయి''. మరోలా చెప్పాలంటే మందుల కంపెనీలు వాళ్ళ అమ్మకాల్ని విపరీతంగా పెంచుకుని పెద్దయెత్తున లాభాలు పోగేసుకునేందుకు వీలుగా వ్యాధులు సర్వత్రా వ్యాపించడానికి పెంచడమే వీళ్ళ లక్ష్యం. ఆరోగ్యంపైన, వ్యాధుల నియంత్రణమైన వ్యయాన్ని ప్రభుత్వం తగ్గించడం ఆశ్చర్యం కలిగించదు. కండ్లకలక వ్యాధులు ఒకే ఒక్కసారి దాడిచేసి (యివి ఇపుడు దేశంలోని అన్ని నగరాల్లో ఏకకాలంలో విజృంభిస్తున్నాయి) అది మందుల కంపెనీల అమ్మకాలను ఎలా పెంచేస్తుందో ఎవరైనా ఊహించుకోవచ్చు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలు

దేశంలో రోగాలు సర్వత్రా వ్యాపించివున్నందువల్ల ప్రపంచంలో యితర వెనకబడిన దేశాలన్నింటికంటే ఆరోగ్యంమీద మనమే అంటే భారతీయులమే ఎక్కువ ఖర్చు పెడుతున్నాం. ఆరోగ్యంమీద స్థూల దేశీయోత్పత్తి - జి.డి.పి. - ఆరు శాతం వరకు భారతదేశంలో మనం ఖర్చు పెడుతుండగా మిగతా ఆసియా అంతటా జి.డి.పి.లో సగటున 4.5% మాత్రమే ఖర్చవుతోంది. విషాదకరమైన విషయమేమిటంటే ఆరోగ్యంపై పెట్టే మొత్తం వ్యయంలో ప్రభుత్వం 22% మాత్రమే ఖర్చుపెడుతుంటే ప్రైవేటు డాక్టర్ల వద్ద వైద్యం చేయించుకోవడం ద్వారా 78% ఎక్కువ ఖర్చును

రోగులే భరించాల్సివస్తోంది. ఆరోగ్యంపై భారత ప్రభుత్వం పెడుతున్న ఖర్చు వాటా ప్రపంచంలోకెల్లా అతి తక్కువ. యూరప్, జపాన్‌లలో ప్రభుత్వ వాటా 70% కాగా దక్షిణ అమెరికా, ఆసియాలలోని అత్యంత పేద దేశాల్లో సైతం ప్రభుత్వాలు 40% పైగా ఖర్చును భరిస్తున్నాయి.

పంచవర్ష ప్రణాళికలలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కోసం కేటాయించే నిధులు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఆరోగ్యంపై కేంద్ర ప్రణాళికా కేటాయింపులు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆరోగ్యానికి 3.3% కేటాయించగా ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక నాటికి ఆ కేటాయింపులు 1.75 శాతానికి తగ్గిపోయింది.

ఆరోగ్యంపై బడ్జెట్ పద్దును తగ్గించమని ప్రపంచబ్యాంకు చేస్తున్న తీవ్ర ఒత్తిడి వల్ల గత పది సం॥లలో మొత్తం బడ్జెట్‌లో ప్రజారోగ్యం వాటా వేగంగా క్షీణించిపోయింది. 1980-81 ధరల సూచి ప్రకారం చూస్తే ప్రజారోగ్యంపై ఖర్చు 1987లో 13.9 రూ॥ల నుండి 1993 నాటికి పది రూ॥లకు పడిపోయింది. రోగాల నియంత్రణపై ప్రభుత్వం 1987లో 9.2 రూ॥లు ఖర్చుపెట్టగా, అది 1993లో 6.5 రూ॥లకు తగ్గిపోయింది. 1996-97 కేంద్రబడ్జెట్‌లో ఆరోగ్యంపై కేటాయింపులను కేవలం 7 శాతం మాత్రమే పెంచినట్లు చూపించారు. ప్రభుత్వ మొత్తం వ్యయంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖకు 1.4% మాత్రమే కేటాయించారు. ఈ కేటాయింపు మొత్తంలో 50 శాతం పూర్తిగా కుటుంబనియంత్రణ ఖాతాలోకి పోతుంది. కాబట్టి మొత్తం బడ్జెట్‌లో ఆరోగ్యానికి ఉద్దేశించిన మొత్తం వాస్తవంగా 0.7% మాత్రమే.

సంవత్సరాల తరబడి కుటుంబ నియంత్రణ విభాగంపై పెట్టే ఖర్చు పెరిగిపోతుండగా ఆరోగ్యంపై ఖర్చు క్రమంగా క్షీణిస్తూవుంది. ఆరోగ్యంకోసం పెట్టే ఖర్చులో మూడొంతులు - 75% - భాగం జీతాల చెల్లింపుకు, ప్రయాణ ఖర్చులకు పోగా తక్కినదాన్నే మందులు, పరికరాల వంటివాటి కొనుగోళ్ళకు వాడుతున్నారు.

ఆరోగ్యంపై వ్యయంలో యిలాంటి కోత, వ్యాధి నియంత్రణ కార్యక్రమాలలోనూ ప్రతిబింబిస్తుంది. ఆరోగ్యానికి కేటాయించిన నిధుల్లో నుండి రోగనియంత్రణ కార్యక్రమాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పది శాతం మాత్రమే కేటాయిస్తున్నాయి. దీంతో 1970ల నుండి వ్యాధులు తిరిగి విజృంభించాయి. ఇలాంటి విధానం వల్ల అపరిమితంగా, సంతోషపడింది మందులకంపెనీలే. అమ్మకాలలో అవి బ్రహ్మాండమైన లాభాలను పోగేసుకున్నాయి.

ఆరోగ్యం అనేది ప్రాథమికంగా రాష్ట్రానికి సంబంధించిన విషయమే. అయినా కేంద్ర మార్గదర్శకత్వంలోనే రాష్ట్రాలు తమ విధానాలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో వున్నా ఆరోగ్యం విషయంలో అన్నింటి విధానాలూ ఒకటిగానే వున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు

ఆరోగ్యం కొరకు చేసే మొత్తం ఖర్చులలో సుమారు 80% వరకు రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయి. రాష్ట్ర వ్యయంలో 3% కంటే తక్కువే కేటాయిస్తుండడంతో, ఆరోగ్యానికి యిక్కడ కూడా తక్కువ ప్రాధాన్యతే వుంటోంది.

రాష్ట్రాలలో రోగనివారణపై (మొత్తంలో 26%) కంటే చికిత్స (60%)పై ఖర్చుపెట్టడానికే ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది. దీంతోపాటుగా గ్రామీణ ప్రాంతాల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ పట్టణ ప్రాంతాలకే నిధులు కేటాయించి పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. మొత్తం ఖర్చులో పట్టణరంగానికి 67% కేటాయించగా గ్రామీణ ప్రాంతాలకు కేవలం 33% మాత్రమే కేటాయించారు. ఆసుపత్రుల డాక్టర్లు, మంచాల విషయంలో కూడా యిదే విధమైన అసమానతలు కనపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులలో ఒక లక్ష జనాభాకు 17 మంచాల చొప్పున వుంటే, పట్టణాలలో లక్ష మందికి 254 మంచాల చొప్పున వున్నాయి. ఒక లక్ష జనాభాకు పట్టణ ప్రాంతాలలో అర్హత పొందిన డాక్టర్లు 151 మంది ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 12 మందే వున్నారు.

## ప్రపంచబ్యాంకు నిర్దేశిత విధానాలు

1993 ప్రపంచ అభివృద్ధి నివేదిక (World Development Report)లో ఆరోగ్యం గురించి ప్రపంచబ్యాంకు తన విధానాన్ని ''ఆరోగ్యరంగంలో మదుపు'' అనే సెక్షన్‌లో వివరించింది. ఈ శీర్షిక సూచించినట్లుగానే, ఆరోగ్య సంరక్షణ అనేది యింకెంతమాత్రమూ సామాజిక సేవ కాదు. అది అత్యధిక లాభాలను పండించే మదుపుగా వుంటుంది. నివేదిక నగ్నంగా యిదే విషయాన్ని వివరిస్తుంది.

''ప్రభుత్వ ధనంతో కూడిన ఆరోగ్య కార్యక్రమాన్ని ఎంచుకునేందుకుగాను వ్యయాన్ని సమర్థవంతంగా వెచ్చించడం అంటే, వ్యాధి తీవ్రత అధికంగా వున్నచోట అత్యధిక వనరులను ఖర్చుపెట్టాల్సిన అవసరముంటుందని అర్థంచేసుకో పనిలేదు. దీనికి బదులుగా, ఆరోగ్యంపై ప్రభుత్వం ఖర్చుపెట్టే ప్రతి డాలర్‌కూ అత్యధిక లాభాలనందించే కార్యక్రమాలపై కేంద్రీకరించమని అర్థం''.

ప్రపంచబ్యాంకు ప్రస్తుత విధానాన్ని యీ విధంగా వివరించవచ్చు.

1. అన్ని రకాల మౌలిక ఆరోగ్య సేవలపై ''వినియోగదారుని రుసుము (user-fees)'' ఖర్చును రాబట్టడం (cost-recovery) అనే పద్ధతుల్ని ప్రవేశపెట్టాలి. మరోలా చెప్పాలంటే,

ప్రభుత్వ ఆసుపత్రులలోనూ, యితర ప్రజారోగ్య సేవల విషయంలోనూ రోగుల నుండి ఫీజు వసూలుచేయాలి.

2. ఆరోగ్య సేవలపై ప్రభుత్వం పెట్టే ఖర్చును తగ్గించి ప్రైవేటురంగానికి ఎక్కువ బాధ్యతలను అప్పగించాలి.
3. ప్రభుత్వ ప్రైవేటు రంగాలు రెండింటిలోనూ వైద్య సహాయ సేవలను, వైద్య అవసరాలకు మందులు లాంటి ఉత్పాదకాలను అందించుటకు పోటీపడేలా ప్రైవేటురంగ పంపిణీదారులను ప్రోత్సహించాలి.
4. ప్రైవేటు (మరియు ప్రభుత్వం) రంగంలోని మందుల యంత్రాంగాన్ని నియంత్రించాలి.

సారాంశంలో ఆరోగ్య సంరక్షణ ఎక్కువ భాగం ప్రైవేటు రంగానికి అప్పగించాలని, నిరుపేదలకు ప్రభుత్వం అందించే మౌలిక, ఆరోగ్య రక్షణను కూడా వదిలివేయాలని, ప్రైవేటు రంగాల్ని క్రమబద్ధీకరించాలని పేద దేశాలకు యీ నివేదిక గట్టిగా సలహా యిస్తోంది.

నూతన ఆరోగ్య విధానం యొక్క తక్షణ ప్రభావం ఏందంటే, భారతదేశంలో ఆరోగ్య రంగానికి బడ్జెట్ కేటాయింపులో కోత విధించడమే. ''సంస్కరణల'' మొదటి రెండు సంవత్సరాల కాలంలో బడ్జెట్‌లో కోతలు చాలా తీవ్రంగా వున్నాయి. ప్రపంచంలో ఆరోగ్యంపై అతి తక్కువ ఖర్చుపెట్టే దేశాలలో భారతదేశం ఒకటి.

ప్రపంచబ్యాంకు నూతన పథకాల్ని భారత ప్రభుత్వం ఖచ్చితంగా అమలుపర్చడం యిప్పటికే మొదలుబెట్టింది. అన్ని రకాల ప్రజారోగ్య సేవలకు రోగుల నుంచి ఎంతో కొంత ఫీజు వసూలుచేసే స్థితికి అంతిమంగా అది చేరుకుంటోంది. దేశంలో మూడు ప్రధానమైన రాష్ట్రాలలో (పంజాబ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్) ఐ.డి.ఏ. (International Development Agency) సహాయంతో నడిచే ప్రాజెక్టు పనిచేయడానికి కేంద్రం అనుమతి నిచ్చింది. జ్యోతిబసు వ్యవహరించే తీరుపట్ల ప్రపంచబ్యాంకు చాలా సంతోషంగా వుందనేది ఆశ్చర్యపడాల్సిన విషయం కాదు. ఐదు సం॥ల యీ ప్రాజెక్టుకు ఐ.డి.ఏ. నుండి 540 కోట్ల రూ॥ల అప్పు వస్తోంది. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో ప్రైవేటురంగం (NGOs) పాల్గొనడం, ప్రభుత్వం కల్పించే ఆరోగ్య సదుపాయాలపై ''వినియోగదారుని రుసుము''ను వసూలుచేయడం అనే రెండు ప్రపంచబ్యాంకు ఉచిత సలహాలను మొట్టమొదటిసారిగా పద్ధతి ప్రకారం ఆచరణలోకి తెచ్చే ప్రయత్నం కాబట్టి యీ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనది. మొత్తం ఖర్చులో 4 శాతంగా వసూలుచేస్తున్న యిప్పటి ''వినియోగదారుని రుసుము''ను 15-20 శాతానికి పెంచి వసూలుచేయాలని ప్రాజెక్టు పరిశీలిస్తోంది.

గత ఏడాది దేశంలో కోటీ నలభై లక్షల మంది క్షయరోగులు, ఐదు లక్షల మంది కుష్టురోగులు, దాదాపు 60 లక్షల మంది మలేరియా రోగులు వుంటే, అదే సమయంలో రెండు వేల మంది ఎయిడ్స్ రోగుల కోసం పాశ్చాత్యదేశాలు అందించిన 60 కోట్ల రూ॥ల ఆర్థిక సహాయంలో అధిక భాగం రెండు వేల మంది ఎయిడ్స్ రోగుల కోసం ఉద్దేశించారు.

## బహుళజాతి సంస్థల పాత్ర

మందుల పరిశ్రమపై బహుళజాతి సంస్థలు, వాటి అనుబంధ పరిశ్రమల ద్వారా దుర్మార్గమైన పట్టును కల్గివున్నాయి. రాన్‌బాక్సీ (RANBAXY) అనే అతి పెద్ద బహుళజాతి సంస్థకు, అనుబంధ సంస్థ కాకపోయినప్పటికీ ఒక పెద్ద ఫ్రెంచి బహుళజాతి సంస్థతో కొలాబరేషన్‌లో వుంది.

విదేశీ మందుల కంపెనీల కార్యకలాపాలకు లొంగిపోయి మందుల తయారీపైన, ధరలపైన గల అనేక ఆంక్షలను ప్రభుత్వం క్రమంగా ఎత్తివేసింది. హాథీ కమీషన్‌ను ప్రభుత్వం 1974లో ఏర్పర్చిన ఫలితంగా మందుల ధరలను నియంత్రించగల 1978 'మందుల విధానం' అమలులోకి వచ్చింది. అయితే ప్రభుత్వం 1986లో యీ విధానాలన్నింటినీ తిరగేసి ధరల నియంత్రణను ఎత్తివేసింది. 1994 నాటి 'నూతన మందుల విధానం' ప్రకారం ధరల నియంత్రణ క్రింద వున్న మందుల సంఖ్య చాలావరకు తగ్గిపోయింది. 51% విదేశీ మూలధనంతో వున్న కంపెనీలను కూడా స్వదేశీ కంపెనీలుగా పరిగణించేందుకు రంగం సిద్ధమైంది. మందుల తయారీలో పారిశ్రామిక లైసెన్సింగ్‌లు రద్దయి పోయాయి. విదేశీ ముడిమందుల్ని (bulk drugs) ఉపయోగించు కోవడంపై ఉన్న కంట్రోళ్ళు పూర్తిగా తొలగిపోయాయి. ధరల నియంత్రణ విధానం క్రింద వున్న మందుల సంఖ్య 1978లో 378 వుంటే, 1994 నాటికి ఆ సంఖ్య 73కి తగ్గిపోయింది.

1994 నూతన మందుల విధానం అమలుచేయడం మొదలుపెట్టినప్పటి నుండి కూడా ధరలు ఆకాశానికెగిసి నిరుపేదల నుండి డబుగి విపరీతంగా దోచుకోబడుతుంది.స ఉప్పు, ఆహారంతో పాటుగా నిరుపేదలైనా నిరగింధంగా కొనకతప్పని ఒకే యితర సరుకు ఏదంటే మందులు మాత్రమే. 1994లో యాంటాసిడ్స్‌పై 46%, లాక్సాటివ్స్‌పై 32%, యాంటీ కోయాగ్యులెంట్స్‌పై 614%, యాంటీ బయాటిక్స్‌పై 46%, యాంటీ మలేరియల్ డ్రగ్స్‌పై 56%, యాంటీ టి.బి. డ్రగ్స్‌పై 114%, ఐరన్ మాత్రమలపై 148% వరకూ ధరలు పెరిగాయి.

దీంతో పాటుగా, పేటెంట్ చట్టంలో తెచ్చిన మార్పు (WTO సలహా మేరకు) కొత్త మందుల టెక్నాలజీపై పట్టు గల బహుళజాతి కంపెనీలు, భారతీయ మార్కెట్‌ను సొంతం చేసుకునేందుకుగాను గొప్పగా సహకరించగలదు. భారత ప్రభుత్వ సహాయం ద్వారా ప్రస్తుత స్థితిలోని 9,000 కోట్ల రూ॥ల మందుల అమ్మకాలను 2000 సం॥కి 15,000 కోట్ల రూ॥లకు పెంచుకునేందుకు ... ఈ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. రోగాలు మరింతగా పెరగడం, ధరలు పెద్దయెత్తున పెరగడమని దీని అర్థం. రెండు

సందరాంగిలలోనూ బాధితులు భారత ప్రజలే.

## పోషకాహార లోపం, అపరిశుభ్ర పరిస్థితులు – వ్యాధి

భారతదేశంలో రోగం సర్వవ్యాప్తం కావడానికి పోషకాహార లోపం, అపరిశుభ్ర పరిస్థితులే ముఖ్య కారణాలు.

1984కల్లా ''ఆకలితో ఏ బిడ్డా, స్త్రీ, పురుషుడూ మంచం పట్టకూడదు. పోషకాహార లోపం వలన ఏ మనిషియొక్క శారీరక, మానసిక సామర్ధ్యాలు కుంచించుకుపోకూడదు'' అని 1974లో ప్రపంచ ఆహార మహాసభ తీర్మానించింది. 22 సం॥ల తర్వాత 74 కోట్ల మంది ప్రజలు (ప్రపంచంలో ప్రతి 8 మందిలో ఒకరు) ఉత్పత్తికి అనువైన జీవితాన్ని గడిపేందుకు అనవసరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారనీ, సరైన ఆహారం లేకపోవడం వలన ఎదుగుదల లేని లోపాలకు గురైనవారు మరో 34 కోట్ల మంది ప్రజలున్నారని ప్రపంచబ్యాంకు అంచనావేసింది. ఒక బిలియన్‌కి పైగా (100 కోట్లు) ప్రజాలు బొటాబొటిన బ్రతుకుతున్న పరిస్థితులలో ఉన్నారని 90 కోట్లు పైగా ప్రజలు పోషకాహార లోపం, రోగాలు వగైరా లక్షణాలతో కటిక పేదరికంలో వున్నారని ఐక్యరాజ్యసమితి మరింత లోతుగా అంచనావేసింది. పోషకాహార లోపం కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఐదేళ్ళ కంటే తక్కువ వయస్సున్న పిల్లల్లో ప్రతి సంవత్సరం ఒక కోటీ 35 లక్షల మంది చనిపోతున్నారు.

నవంబరు 1996లో 200 దేశాల నాయకులు రోమ్‌లో ప్రపంచ ఆరోగ్య శిఖరాగ్ర సమావేశంలో హాజరై ''వచ్చే శతాబ్దారంభం నాటికి అందరికీ ఆహారం'' అని మరోసారి ప్రకటించారు. 1980ల మధ్య నుండీ ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి సం॥కి 1% చొప్పున మాత్రమే పెరుగుతోందనే విషయాన్ని వాళ్ళు వదిలేశారు. దీనితో పోలిస్తే 1950, 1960లలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 7% వుంది. అతి పెద్ద దేశాలలో 1983 నుండీ తలసరి ఆహారోత్పత్తి దారుణంగా పడిపోయింది.

భారతదేశంలో 63% పిల్లలు పోషకాహార లోపంతో వున్నారు. ప్రపంచంలోని పోషకాహార లోపంతో వున్న పిల్లల్లో వీళ్ళ సంఖ్య 40%గా వుంది. ఆర్థిక సంస్కరణలు మొదలుపెట్టిన సంవత్సరంలోనే (1991-92) గ్రామీణ ప్రాంతాలలో 1991లో నెలకు 14.1 కేజీలుగా వున్న ధాన్యాల వాడకం, 1992లో నెలకు 13.5 కేజీలకు తగ్గిపోయింది. పట్టణ ప్రాంతాలలో సైతం 10.8 కేజీల నుండి 10.7 కేజీలకు ధాన్యాల వాడకం కొద్దిగా తగ్గింది.

దీంతోపాటుగా మన ప్రజలు జీవించే మురికివాడలలోని గ్రామాలలోని అపరిశుద్య పరిస్థితులు ఆందోళనకరంగా వున్నాయి. భారతదేశంలో 89% జనాభాకు (64.5 కోట్లు) కనీస ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు లేవు. 18.5 కోట్ల మంది ప్రజలు పరిశుభ్రమైన తాగునీరు లభించకుండా వున్నారు. ఇలాంటి జీవన పరిస్థితులే రోగాలను పుట్టిస్తున్నాయి.

## ప్రత్యామ్నాయం

మహారాష్ట్రలోని రెండు ఇరుగుపొరుగు జిల్లాలను మనం పోల్చిచూసినపుడు బీజదశలోని ప్రత్యామ్నాయాన్ని గమనించ వచ్చు. అమరావతి జిల్లా మెల్ఘాట్ ప్రాంత ఆదివాసులకూ, గడ్‌చిరోలి జిల్లా ఆదివాసులకూ మధ్య యీ పోలికను చూడొచ్చు. మొదటిది, ఆకలిచావుల ద్వారా, రెండోది నక్సలైట్ల ద్వారా ప్రసిద్ధి పొందాయి.

మెల్ఘాట్ ప్రాంతంలో ఆకలిచావులు విషాదకరంగా ఏటాటే క్రమం తప్పకుండా సంభవిస్తున్నాయి. మరణాల సంఖ్య రుతుపవనాలపుడు 300 మంది పిల్లలు పోషకాహార లోపంతో చనిపోయారని అధికార పూర్వకంగా నమోదయ్యింది. 1993లో 400 మంది చనిపోయారు. వాస్తవ మరణాల సంఖ్య యింతకుమించే వుండొచ్చు. దశాబ్దాలుగా ఆదివాసులు సాగుచేస్తున్న అటవీ భూముల నుండే గాక, అటవీ ఉత్పత్తుల నుండి కూడా అటవీశాఖ ఆదివాసులను పూర్తిగా దూరం చేయడమే యీ మరణాలకు కారణం అని భావిస్తున్నారు. దీనికి బదులుగా ప్రత్యామ్నాయ ఉపాధి సౌకర్యాలు లేకపోవడమే గాక 900 హెక్టార్లలోని జలాశయాలను కూడా వేలం వేయడంతో గిరిజనులు తమ జీవనాధారమైన చేపల వేటకు కూడా దూరమైపోయారు. దీనికి తోడు అమరావతి జిల్లా మొత్తానికి మెడికల్ బడ్జెట్ కేటాయింపులు 30 లక్షల రూ॥లే కాగా, దీంట్లో చాలా భాగం లంచగొండితనంలో భాగంగా కరిగిపోయింది.

దీంతో పోలిస్తే సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్) పార్టీకి పట్టువున్న గడ్‌చిరోలి జిల్లాలో ఆదివాసులు అడవిమీద, దాని ఉత్పత్తుల మీద ఆధిపత్యం పొందారు. ఆదివాసులందరికీ తగినంత భూమి వుంది. సాగుచేయడం అలవాటయ్యింది. తునికాకు, వెదురుబొంగు కూలీల ధరలు గణనీయంగా పెరగడం వలన, మరీ ముఖ్యంగా అటవీ అధికారుల, రెవిన్యూ పోలీసు అధికార్ల, డాక్టర్ల లూటీపర్వాలు అంతమైపోయినందువల్ల పోషకాహార లోపానికి సంబంధించిన మరణాల ఊసే లేకపోకపోవడమేగాక, రోగాలు కూడా తగ్గుముఖం పట్టాయి. అక్షరాస్యత, రాజకీయాల మీదనేగాక, పరిసరాల పరిశుభ్రత లాంటి ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపట్ల కూడా పార్టీ ఆదివాసులకు అవగాహన కల్పించినందువల్ల ఆరోగ్య పరిస్థితులు కూడా మెరుగైనాయి. అయితే దోమలు వంటి రోగకారక కీటకాలను సమర్ధవంతంగా నిర్మూలించడం, రోగాల అదుపుకు సమర్ధ పథకాలు, స్థానిక ఆధునిక విధానాల శాస్త్రీయ పొందికతో వైద్య ప్రక్రియను సులభతరం చేయడం, వృత్తిపరమైన డాక్టర్ల, 'కాలినడక' డాక్టర్ల మధ్య విస్తృత సమన్వయం, మురికినీటి కాలువ ఏర్పాటు, పరిశుభ్రమైన నీరు, పారిశుద్య పరిస్థితులు వంటి సరైన ఆరోగ్య

# సంఘటిత పోరాటాలతో ముందడుగువేస్తున్న ఉత్తర తెలంగాణా ప్రాంత ప్రజానీకం

## తునికాకు రేటు పెంచాలని మండల కేంద్రాలలో ఊరేగింపులు ధర్నాలు

గత సంవత్సరం ప్రభుత్వం వైల్డ్ లైఫ్ ఏరియా పేరుతో (వన్యమృగ సంరక్షణ) ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాలను ఎన్.టి.ఎఫ్.డి.లోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల పరిధిలోని కొంత భాగాన్ని, ఖమ్మంజిల్లా మర్కోడు ప్రాంతంలో కొంత భాగాన్ని కేటాయించి యీ ప్రాంతాల్లో తునికాకు తెంపడాన్ని నిలిపివేసింది. దీంతో అడవి ప్రాంత ప్రజలకు సం॥కి ఒక మారు కొంత డబుగిలు సంపాదించుకునే మార్గాన్ని హరించివేసి ప్రజల్ని మరింత యిబగిందులకు గురిచేసింది.

ఆదిలాబాద్ జిల్లాలో వైల్డ్‌లైఫ్ ఏరియాలను ఎత్తివేసి తునికాకు తెంపించాలని, తునికాకు కట్ట ధర 125 పైసలు యివ్వాలని మొదలైన డిమాండ్లతో ఏప్రిల్ 24, 25 తేదీలలో కడెం మండలంలో 1500 మంది, ఖానాపూర్‌లో 300 మంది, పెంబిలో 500 మంది, మామడలో 200 మంది, లక్ష్మణ్‌చాంధాలో 250 మంది, నిర్మల్‌లో 200 మంది, బెజ్జూర్‌లో 200 మంది, దహిగాంలో కొంతమందితో 'అఖిలపక్ష కమిటీ'ల నాయకత్వం క్రింద ధర్నాలు నిర్వహించి ఎమ్మార్వోలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ ఊరేగింపులు అడ్డుకోవాలని దహిగాంలో 144వ సెక్షన్ విధించారు. కడెం మండలానికి తరలివచ్చిన ప్రజల్ని అరెస్టుచేసి స్టేషన్‌లో వుంచారు. ఆ తర్వాత మరింత పెద్దయెత్తున ప్రజలు వచ్చి నినాదాలిస్తూ ఊరేగింపు జరిపి పోలీసులు ఎత్తులను చిత్తుచేశారు.

తిర్యాని మండలంలో పది గ్రామాల నుండి 200–300 మందితో ఊరేగింపు జరిపి ఎమ్మార్వో, ఎమ్డిఓలకు వినతిపత్రాలు యిచ్చారు. ఆసిఫాబాద్ మండలంలో మెహడం, జోర్లీ, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు 300 మందితో ఊరేగింపు జరిపి సబ్‌కలెక్టరుకు వినతిపత్రాలు అందజేశారు.

సిర్పూర్ ఏరియాలోని 11 యూనిట్లలో పోరాడడం ద్వారా బెజ్జూరు, పెంచికలపేట, సలుగుపెల్లి, లోలాయిగూడెం, గూడెం, డబాగి, చల్లపెల్లి, లోన్‌పెల్లి తదితర యూనిట్లలో కాంట్రాక్టర్లు లొంగివచ్చి ప్రభుత్వరేటుకు అదనంగా మరో ఐదు పైసలు పెంచడంతో మొత్తంగా కట్టకు 90 పైసలు సాధించుకోవడం జరిగింది. అలాగే తునికాకు రేటుతోపాటు గ్రామాభివృద్ధి కోసం కట్టకు రెండు పైసల చొప్పున ప్రజలకు పన్ను చెల్లించే లాగా ఒప్పందం కుదిరింది.

ఉత్తర తెలంగాణా ఫారెస్టు డివిజన్‌లో యీ సంవత్సరం తునికాకు తెంపే సీజన్‌లోనే పార్లమెంటు ఎన్నికలు రావడంతో ఎన్నికల బందోబస్తు కోసం పోలీసు నిరగింధం పల్లెలపై తీవ్రంగానే వుంది. పెద్ద గ్రామాలలో పోలీసుల క్యాంపులు వేశారు.

---

విధానాలకు సంబంధించి చేయాల్సింది యింకా ఎంతో వుంది. అన్నింటికంటే మించి జీవన పరిస్థితులలో మరింత అభివృద్ధిని సాధించడం చాలా ముఖ్యమైన కర్తవ్యం. గ్రామకమిటీల అధికారం దృఢంగా నిలబడి ప్రభుత్వ శక్తుల పీడన పూర్తిగా వైదొలిగే క్రమంలో గెరిల్లాజోన్ మరింతగా వృద్ధిచెంది స్థిరపడినపుడు పై విధానాలు మరింత సులభంగా అమలవుతాయి.

ఈలోగా సం॥కి ఇరవై లక్షల మంది ప్రజలు సునాయాసంగా మరణిస్తూనే వుంటారు. నిముషానికి నలుగురు, రోజుకు 5,500 మంది చొప్పున నిష్కారణంగా మరణిస్తూనే వుంటారు. ఇది భారత పాలకవర్గాలు, వారి సామ్రాజ్యవాద యజమానులు మన ప్రజలపై కొనసాగిస్తున్న నేరపూరిత హత్యాకాండ. లోక్‌సభ, విధాన సభల్లోని 'పెద్ద మనుషులను' యిందుకుగాను యుద్ధ నేరస్థుల కింద విచారించాలి. ఎందుకంటే, యిది యుద్ధంలో కంటే ఎక్కువగా వణికిస్తున్న, నగ్నంగా సాగిస్తున్న హత్యాకాండ. ఇక్కడ ప్రతి ఒక్క రోగీ దుర్భరమైన బాధలకు గురైన తర్వాతే మరణిస్తుంటారు. ప్రతి కేసులోనూ చావుకు ముందర వచ్చే తీవ్రమైన జబుగి వల్ల మందులకు, డాక్టర్ల ఫీజులకు, ఆసుపత్రి ఖర్చులకు అయిన డబగింతా ఖర్చవడమే కాకుండా చాలా తరచుగా రోగులు దారుణ మరణంపాలవుతున్నారు. ఇలాంటి జబుగి, బాధ, చావుల వెనక గల మానవ విషాదం ఊహించశక్యం కానిది. ఇది యుద్ధనేరాల, ఘాతుల చర్యలంత సందడిగా కనిపించదు. అయితే ప్రతి యుద్ధంలో వలె యిదీ క్రూరంగా నిర్దాక్షిణ్యంగా విధ్వంసకరంగానే వుంటుంది. ఇంత విస్తృతస్థాయిలో ఘోర హత్యాకాండకు, నేరాలకు పాల్పడుతున్నవారికి జీవించే హక్కుగానీ, దేశాన్ని పాలించే హక్కుగానీ వుండవచ్చా? ఈలోగా మందుల కంపెనీలు తమ లక్ష్యాలను సాధించడానికి ఒక్కోసారి అధిగమించడాన్ని కూడా కొనసాగిస్తున్నాయి. వీటి పెరుగుతున్న లాభాలను ప్రభుత్వం, పత్రికలూ మరింతగా ప్రశంసిస్తూనే వున్నాయి. స్టాక్ మార్కెట్లలో వీటి షేర్లు మరింతగా పెరుగుతూనే వున్నాయి. ❑

చుట్టుప్రక్కల గ్రామాలపై పెట్రోలింగు, అరెస్టులు తీవ్రతరంచేశారు. అయినప్పటికీ నిరగింధం మధ్యనే ఏప్రిల్‌లో తునికాకు రేట్లు పెంచాలని పోస్టర్ల ద్వారా ప్రచారంచేశాము. కొన్ని ఏరియాలలో కరపత్రాల ద్వారా కూడా ప్రచారం జరిగింది.

## డిమాండ్లు

1. తునికాకు కట్ట ధర 125 పైసలకు పెంచాలి.
2. కట్టకు మూడు పైసల చొప్పున స్థానిక ప్రజలకు పన్ను చెల్లించాలి.
3. పాముకాటు, క్రూర జంతువుల బారిన పడి చావడం, వడదెబగి మొదలగు ప్రామాదాలకు గురయ్యేవారికి నష్టపరిహారం చెల్లించాలి.
4. కల్లెదార్ల, ఫారెస్టు అధికారుల అవినీతిని అరికట్టి ప్రజలకు డబుగి అందేలా చూడాలి.
5. నీటి, వైద్య సదుపాయం కల్పించాలి.
6. కోర్ ఏరియాను (వన్యవృష సంరక్షణ పేరుతో కేటాయించిన ప్రాంతం. ఇందులో తునికాకు తెంపడం బంద్‌చేశారు) ఎత్తివేయాలి.

ఈ డిమాండ్లపై ప్రచారం నిర్వహించి ప్రజలను సమ్మెను సిద్ధంచేశాం. మే 7వ తేదీ వరకు సమ్మె కొనసాగింది.

కిన్నెర దళం ఏరియాలో చింతకుంట, తోకబందాల, మద్రిగూడెం, పుణుకుడుచెలక, లక్ష్మీపురం గొల్లగూడెం తదితర గ్రామాల ప్రజలు సుమారు 70 నుండి 80 మంది దళం సమక్షంలో సమావేశమై తునికాకు కాంట్రాక్టర్లతో చర్చలు నిర్వహించి డిమాండ్లను సాధించారు. సుమారు నాలుగైదు గంటలు కొనసాగిన చర్చల్లో ప్రజలు తమదైన శైలిలో రకరకాల జీవితానుభవ సామెతలతో చర్చిస్తూ కాంట్రాక్టర్లను నిలదీసి ప్రశ్నించడం గమనార్హం. చర్చలు నిర్వహించడానికి ప్రజల నుండే ఐదుగురితో కమిటీని నిర్ణయించుకుని చర్చలు డీల్‌చేశారు.

పాండవ ఏరియాలో పాకాల, కొత్తగూడ, గుండాల మండలాల్లో షాయినిపెల్లి, ఎలగలగడ్డ, లింగాల, దుబగిగూడెం, మామిడిగూడెం తదితర గ్రామాల ప్రజల సమక్షంలో చర్చలు జరిగాయి. మణుగూరు, ఏటూర్ నాగారం ఏరియాలలో కూడా చర్చలు జరిగి డిమాండ్లు సాధించబడ్డాయి.

ఏటూరునాగారం ఏరియాలో సాపెల్లి, కొండాయి, దొడ్ల, మల్యాల గ్రామాల ప్రాంతాన్ని కోర్ ఏరియాగా ప్రకటించగా, ప్రజలు దాన్ని ఎత్తివేయాలని అక్కడ కూడా తునికాకు తెంపించాలని డిమాండుచేస్తూ ఏటూరునాగారం ఐ.టి.డి.ఏ. ముందు ధర్నాచేయగా కోర్ ఏరియాను ఎత్తివేసి ఆకు తెంపించారు.

ఎస్.టి.ఎఫ్.డి.లోని అన్ని సెంటర్లలో తునికాకు కట్ట ధర 110 పైసలకు పెరిగింది. మహదేవ్‌పూర్, ఏటూరునాగారం, కిన్నెర, పాండవ ఏరియాల్లో స్థానిక ప్రజలకు కట్టకు రెండు పైసలు పన్ను చెల్లించేలా ఒప్పందం కుదిరింది. కాగా మణుగూరు సెంటర్‌లో కట్టకు మూడు పైసలు పన్ను చెల్లించేలా నిర్ణయమైంది.

అడవి సంపదపై హక్కు- ఆదివాసీలదే (స్థానిక ప్రజలదే) అనే అవగాహనను పెంపొందిస్తూ ఈ అడవి నుండి ఏ సరుకు తీసుకెళ్ళినా ప్రజలకు పన్ను చెల్లించాలనే అవగాహనలో భాగంగా గత రెండు సం॥లుగా బొంగు కాంట్రాక్టర్ల నుండి ప్రజలు పన్ను వసూలుచేసి గ్రామాభివృద్ధికి వినియోగించుకుంటున్నారు. ఈ సంవత్సరం తునికాకు విషయంలో కూడా ఆ పోరాటం ద్వారా సాధించిన డబుగిను గ్రామాభివృద్ధికి వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## నిర్బంధ బాధితుల సహాయనిధి క్యాంపెయిన్

ఆంధ్ర రాష్ట్రకమిటీ, ఉత్తర తెలంగాణా స్పెషల్ జోనల్ కమిటీల పిలుపు మేరకు ''నిరగింధ బాధితుల సహాయనిధి'' వసూళ్ళకై పెద్దయెత్తున ప్రచారం చేపట్టడం జరిగింది. తీవ్ర నిరగింధాల మధ్య ఎస్.ఎస్.ఎఫ్. బలగాల గాలింపుల మధ్య ఆర్.వై.ఎల్., ఆర్.సి.ఎస్. సంఘాలు కదిలి సభలు, సమావేశాలు నిర్వహించడం, క్యాంపెయిన్ బ్యాచ్‌లుగా గ్రామాలకు పోయి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్ని సమీకరించి యీ దోపిడీ ప్రభుత్వాలు పోరాడుతున్న ప్రజల్ని తీవ్ర నిరగింధానికి గురిచేసి మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా నష్టపర్చి విప్లవాన్ని ఆపడానికై ఎలా తాపత్రయపడుతున్నారో వివరించి విప్లవోద్యమంలో నష్టపోతున్న కుటుంబాలకు అన్ని విధాన చేయూతనిచ్చి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజలపైననే వుందని నొక్కిచెప్తూ ప్రచారంచేశాం. ప్రజలు యీ కార్యక్రమం పట్ల సానుకూలంగా స్పందించారు. నిరగింధాల మధ్యనే తమకు తోచినంత సహాయంచేసి సహకరించారు. మెజారిటీ గ్రామాల్లో 10, 20 కుటుంబాలు తప్ప మిగతావారంతా సహాయంచేశారు. ఒక రూపాయి నుండి 500 రూ॥ల వరకు సహాయంచేశారు. బియ్యం, వడ్లు మొదలగు ధాన్యరూపంలో కూడా నిధులు జమ అయినాయి.

**వరంగల్ :** ధర్మసాగర్ మండలం వేలేరు, దేవునూరు, పీసర, సొడాష్‌పల్లి, పెద్దపెండ్యాల, రాంపూర్, మల్లక్కపెల్లి, తాటికాయల, ఉనికిచెర్ల, గుండ్లసాగర్, సోమదేవరపెల్లి, ఘనపూర్ మండలం కృష్ణాజిగూడెం, తాటికొండ, చాగల్లు, కొత్తపెల్లి, పల్లగుట్ట, చెల్పూరు, వెంకటాద్రిపేట, కొండాపూర్, మల్కాపూర్, రాయిగూడెం, హసన్‌పర్తి మండలంలో మడిపెల్లి, అన్నాసాగరం, జయగిరి, నర్మెట్ట మండలంలో అబ్దుల్‌నాగారం, ఇతర మండలాల్లోని దామెర, వెంకటాపూర్, ఎర్రబెల్లి గ్రామాలలో సభలు జరిపారు. ఈ సభలకు సుమారు 50 నుండి 1800 మంది

వరకు హాజరయ్యారు. గ్రామాలపై పోలీసు దాడులు జరుగుతున్నప్పటికీ సభలకు హాజరై నిబగిరంగా మన కార్యక్రమం విని అవును మంచి చేస్తున్నారు అంటూ పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలు, బాధలు విని కంటతడి పెడుతూ సహాయంచేశారు. ఈ ఏరియాలో నాలుగు క్యాంపెయిన్ బ్యాచ్‌లు ప్రచారంచేశాయి. రాంపూర్‌లో సభ జరుగుతుండగానే పోలీసు దాడితో విచ్ఛిన్నం అయింది. క్యాంపెయిన్ కొనసాగుతున్న గ్రామాలపై నిత్యం దాడులు కొనసాగాయి. ప్రజల్ని కొట్టడం బెదిరించడం చేశారు. కొన్ని గ్రామాలకు కరెంటు, బస్సు సౌకర్యం బంద్‌చేశారు. అయినప్పటికీ ప్రజలు సభలకు హాజరయ్యారు.

సుమారు 70 గ్రామాలలో కరపత్రాలు, పోస్టర్లు, బ్యాడ్జీల పంపకం, వాల్‌రైటింగ్‌ల ద్వారా ప్రచారం జరిగింది. కాగడాల ప్రదర్శనలు సైతం జరిగాయి. క్యాంపెయిన్ బ్యాచ్‌లు బత్తిగ్రేనేడ్లు, మైన్లు వెంటపెట్టుకుని తిరిగారు. ఈ ఏరియాలో సుమారు 55 వేల రూ॥లు, 15 బస్తాల ధాన్యం వసూలు అయినాయి. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లెలో 200 మంది, కడివెండిలో కొన్ని వందల మందితో ఊరేగింపు, బహిరంగసభ జరిగింది.

ఉత్తర తెలంగాణా అటవీ డివిజన్ : డిసెంబరు 10 నుండి డివిజన్‌లో నిరగింధ బాధితుల సహాయనిధి కార్యక్రమాన్ని పోస్టర్లు, కరపత్రాల ద్వారా భూపాలపెల్లి, మహాముత్తారం, మహదేశ్‌పూర్, ఏటూర్‌నాగారం, తాడ్వాయి, గోవిందరావుపేటు, గుండాల, పాకాల, కొత్తగూడెం, ఖమ్మం కొత్తగూడెం, బయ్యారం తదితర మండలాలలో ప్రచారం చేశాం. మహదేవ్‌పూర్ ఏరియాలో 8 నుండి పది మందితో కూడిన క్యాంపెయిన్ నాలుగు బ్యాచ్‌లు ఏరియా అంతటా క్యాంపెయిన్ నిర్వహించి సహాయనిధి వసూలుచేశారు. బోనగిరిపల్లి, నర్సింగాపూర్, సింగారం, నీలంపెల్లి, ముకునూరు, రెడ్డిపెల్లి, నిమ్మగూడెం, మినాజీపేట్ మొదలగు 30–40 గ్రామాలలో ప్రచారంచేశారు. పాండవ, ఏటూరునాగారం, మహదేవ్‌పూర్ ఏరియాలో నిధులు వసూళ్ళు జరిగాయి. కిన్నెరలో కొంత తక్కువ నిధి జమ అయింది. మణుగూరు కార్యక్రమం తీసుకోలేదు. పాండవ ఏరియాలో మడగూడెం, దొరవారి వేంపెల్లి, మెస్సుగూడెం, కర్నెగండి, అందుగులగూడెం, ఎల్లాపురం, కాటి నాగారం, బాపురుకొండ, కోమట్లగూడెం, జంగాలపెల్లి, లింగాల, దుబగిగూడెం మొదలగు గ్రామాలలో నిధులు వసూలైనాయి.

జననాట్యమండలి పై కార్యక్రమాన్ని వీధినాటికలు, పటల ద్వారా ఏటూరునాగారంలో 12 ప్రోగ్రామ్‌లు, కిన్నెరలో నాలుగు ప్రోగ్రామ్‌లు యిచ్చి ప్రచారం చేశారు. అమరవీరులైన గ్రామాలలో ప్రజలు బాగా స్పందించారు. వీధినాటికలు ప్రజలను బాగా ఆకట్టుకుంది.

# కార్మికరంగం

## సింగరేణి పోరాటాలు

పనిస్థలాల్లో కార్మికుల సంఖ్యను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడి విజయం సాధించిన మార్గన్స్‌పిట్ గని కార్మికులు

బెల్లంపల్లి డివిజన్‌లోని మోర్గన్స్‌పిట్ (68 డీప్‌మైన్) గని కార్మికులు, సింగరేణి యాజమాన్యం పనిస్థలాలలో పది మందికి బదులు 12 మందిని నియమిస్తూ సంఖ్యను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ AITUC, INTUC యూనియన్‌ల విద్రోహకర విధానాన్ని వ్యతిరేకిస్తూ సి.కా.స. మద్దత్తుతో 1996 జూన్ 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిరవధిక సమ్మె పోరాటాన్ని సాగించి విజయం సాధించారు.

పనిస్థలాలలో కార్మికుల సంఖ్యను పెంచడం ద్వారా గ్యాంగుల సంఖ్యను, పనిస్థలాల సంఖ్యను కుదించుకోవచ్చునని, తద్వారా దినసరి వేతనంపై పనిచేసే (జాబ్ వర్కర్స్) కార్మికుల సంఖ్య తగ్గిపోయి, యంత్రాల వాడకం తగ్గిపోయి కంపెనీకి మరిన్ని లాభాలు చేకూరతాయని యాజమాన్యం భావించింది. కాగా పనిస్థలాల్లో బొగ్గునింపే లాడీసు కార్మికులు (కోల్ పిల్లర్స్) పీస్‌రేటు (పనిచేయగల్గిన మేరకే వేతనం పొందే) కార్మికులైనందున పనిస్థలంలో కార్మికుల సంఖ్య పెరిగితే బొగ్గు సప్లయి, టబుగిల సప్లయి కొరత ఏర్పడుతుందని, పనిస్థలం యిరుకుకాబడి రక్షణ కొరవడుతుందని, అంతేగాకుండా కోల్‌కట్టర్స్ (బొగ్గుకు రంధ్రాలు వేస్తూ బ్లాస్టింగ్ ద్వారా బొగ్గును కూల్చే కార్మికులు)కు అధిక పనిభారం పెరుగుతుందని భావించి పనిస్థలంలో (గ్యాంగులో) కార్మికుల సంఖ్యను పెంచడాన్ని కార్మికులు వ్యతిరేకించారు. మేనేజ్‌మెంటు మొండిగా వ్యవహరించడంతో సమ్మెకు తలపడ్డారు. బెల్లంపల్లి డివిజన్‌లో ఉత్పత్తి తగ్గిపోతూ నష్టాలు పెరుగుతున్నందున డివిజన్‌ను ఎత్తివేసే అవకాశాలు పెరుగుతున్నాయి. కాబట్టి డివిజన్ ఎత్తివేస్తే కార్మికులకు అనేక నష్టాలు, కష్టాలు ఎదురవుతాయి. కాబట్టి ఆ పరిస్థితి రాకుండా వుండేందుకు సమ్మెచేయడం మానుకుని గ్యాంగుకు 12 మంది చొప్పున పనిచేసేందుకే ఒప్పుకోవాలని అంటూ మేనేజ్‌మెంటుకు వత్తాసు పలుకుతూ సమ్మె పోరాటాన్ని విచ్ఛిన్నంచేసే విద్రోహకర విధానాలను దొంగ యూనియన్లు అవలంబించాయి. రివిజనిస్టు, బూర్జువా ట్రేడ్ యూనియన్ల నాయకుల విద్రోహకర పాత్రను సహించలేక తిట్టి తరిమికొట్టి సమ్మెపోరాటాన్ని కొనసాగించారు. బొగ్గు, టబుగిల సప్లయితో సంబంధం లేకుండా, ఎవరెన్ని టబుగిలు నింపగలిగారనే దానితో సంబంధం లేకుండా సగటు కార్మికుడు నింపగలుగుతున్న విధంగా తలా రెండేసి టబుగిల చొప్పున నింపగలిగినట్లుగా లెక్కలు రాయగగలిగితే పనిస్థలంలో

(తరువాయి ??వ పేజీలో)

**నివేదిక :**

# బ్రస్సెల్స్ సెమినార్ రిపోర్టు

'అంతర్జాతీయ కార్మికదినాన్ని' జరుపుకునేందుకుగాను 1996 మే 1న ప్రపంచమంతటి నుండి వందలాదిమంది కమ్యూనిస్టులు, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటవాదులు బ్రస్సెల్స్ చేరుకున్నారు. దీనితోపాటు మూడు రోజుల పాటు సెమినార్ జరిగింది. ఇందులో వివిధ కమ్యూనిస్టు, సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలకు చెందిన 125 మంది ప్రతినిధులు సామ్రాజ్యవాద వ్యతిరేకోద్యమ దృక్పథం గురించి చర్చించి తమతమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సెమినార్‌లో 40 దేశాలకు చెందిన 60 సంస్థలు పాల్గొన్నాయి. అనేక లాటిన్ అమెరికా దేశాల నుండి మెక్సికో, క్యూబాల నుండి, అమెరికా నుండి, ఫిలిప్పైన్స్, జపాన్, ఉత్తర కొరియా యిలా ప్రపంచం నలుమూలల నుండి యీ కామ్రేడ్స్ వచ్చారు. దాదాపు యూరప్ దేశాలన్నింటి నుండీ, రష్యా నుండి ప్రతినిధులు వచ్చారు. ఆఫ్రికా ఖండం నుండి కూడా కొంతమంది వచ్చారు. పాలస్తీనా, కుర్దిస్థాన్ టర్కీలతో సహా అనేక మధ్యప్రాచ్య దేశాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. దక్షిణాసియాలో బంగ్లాదేశ్, నేపాల్, భారతదేశాలు యీ సెమినార్‌కు ప్రాతినిధ్యం వహించాయి. ఆగ్నేయాసియా దేశాలు, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, తూర్పు యూరప్, చైనా యీ సెమినార్‌కు హాజరుకాలేదని స్పష్టమైంది. పలువురు రాలేకపోయినప్పటికీ మేడే ర్యాలీకి వారు సందేశాలు పంపించారు.

## చరిత్ర

గత ఆరేళ్ళ నుంచి క్రమంతప్పకుండా బ్రస్సెల్స్ (బెల్జియం) సెమినార్లు జరుగుతున్నాయి. కానీ, ఈసారి మాత్రమే సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్)కి సంబంధం ఏర్పడిన సెమినార్ ఆహ్వానం అందింది. ఈ సెమినార్‌లకు గాను కార్యక్రమం (ఫ్రేమ్‌వర్క్) విశాల ప్రాతిపదిక మీద ఏర్పడివున్నా రెండేళ్ళ క్రితం యీ సెమినార్‌కి ఆతిథ్యమిచ్చిన PTB (బెల్జియం వర్కర్స్ పార్టీ) ఈ సెమినార్‌కు హాజరవడానికి కనీస రాజకీయ కార్యక్రమాన్ని ప్రతిపాదించింది. ఈ కార్యక్రమం రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటం చాలా ముఖ్యమైందనీ, సోవియట్ యూనియన్‌లో రివిజనిజం కృశ్చేవ్ నుంచే మొదలైందని స్పష్టంగా చెప్పినా యితర ప్రధాన సమస్యలను బహిరంగ చర్చకుగానూ వదిలిపెట్టింది. విభిన్న దృక్పథాలు ఘర్షించాలనీ, సరైన దృక్పథం దాని సైద్ధాంతిక బలం ద్వారానే ధ్రువపడుతుందనీ బెల్జియం వర్కర్స్ పార్టీ అవగాహన. అందుకే యీ సెమినార్‌కి అనేక ప్రధాన మావోయిస్టు సంస్థలతో పాటు ఎన్వర్ హోక్సా - ఆలేగినియా - అనుకూల బృందాలూ, స్టాలిన్‌ని అంగీకరిస్తూ మావోను ఆమోదించని పార్టీలూ అనేక సోషల్ డెమొక్రటిక్ నిర్మాణాలూ చివరకు క్యూబా, ఉత్తర కొరియాలకు చెందిన అధికార ప్రతినిధులు కూడా యీ సెమినార్‌కి హాజరైనారు.

ఆతిథ్యమిచ్చిన పి.టి.బి. పార్టీ బ్రస్సెల్స్ పట్టణం నట్టనడిమి భాగంలో వున్న తమ కార్యాలయం వద్ద అంతర్జాతీయ ప్రతినిధులకు స్వాగతం పలకడంతో యీ కార్యక్రమం ఏప్రిల్ 30 సాయంత్రం నుండి మొదలైంది. పి.టి.బి. కార్యదర్శి యిచ్చిన స్వాగతోపన్యాసంలో తమ పార్టీ ఐదవ కాంగ్రెస్‌లో రూపొందించి చేర్చిన దిద్దుబాటు అంశాలు (రెక్టిఫికేషన్స్) గురించి ప్రత్యేకించి వివరించింది. ఈ అంశాలు రివిజనిస్టు ధోరణులకు వ్యతిరేకంగా జరిపిన తమ పోరాటపు దృఢమైన వ్యక్తీకరణలుగా ఆమె వర్ణించింది. ప్రతినిధుల వివరాలు నమోదయ్యాక వారిని వ్యక్తిగతంగా విందుకు ఆహ్వానించారు. ఈ విందు అన్నది భోజన ఏర్పాట్లు చేసిన కొంతమంది పి.టి.బి. కార్యకర్తలను పరిచయం చేసిన సందర్భంగానూ, పరస్పర సమన్వయంగానూ వుండింది. విందు ముగిశాక కార్యకర్తలూ, సానుభూతిపరులూ తమకు కేటాయింపబడ్డ అతిథులను తమ యిళ్ళకు తీసుకునిపోయారు.

## మేడే ప్రదర్శన

మరుసటి రోజు మేడే ఉత్సవాలు మొదలైనాయి. ఇక్కడ అనేక సంస్థలు తమతమ పోస్టర్లను, హస్తకళలను, పెయింటింగ్‌లను, బ్యాడ్జీలను తదితరాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. తమ సాహిత్యాన్ని కూడా యీ సందర్భంగా అమ్మారు. అదే సమయంలో పై భాగంలో మూడు ప్రత్యేక హాళ్ళలో అనేక అంశాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. అలాంటి ఒక చర్చాక్రమంలో ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్) మెక్సికో, నేపాల్, కొలంబియా, బెనిన్ దేశాల నుండి వచ్చిన సంస్థలు సాయుధ పోరాటానికి సంబంధించిన తమతమ అనుభవాలను పంచుకున్నాయి. కింది ఎగ్జిబిషన్ హాలులలో కొన్ని సంస్థలు నిరంతరంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించాయి. ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకోవడానికి, చర్చించడానికి మొట్టమొదటిసారిగా అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఆ సాయంత్రం రెండు వేల మందితో పెద్ద ఆడిటోరియంలో ప్రధానమైన మేడే ర్యాలీ ఉత్సవాలు మొదలైనాయి.

పి.టి.బి. తరపున శ్రోతలందరికీ స్వాగతం పలికిన యిద్దరు వింగ్ కార్యకర్తలు మేడే సమావేశాన్ని నిర్వహించారు. మొదట్లో రెండు నెలల నుంచి సమ్మె పోరాటంలో వుంటున్న యీ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు క్లుప్తంగా నివేదికలను సమర్పించారు.

తర్వాత యూత్ ఆర్గనైజేషన్ ఒక స్ఫూర్తిదాయకమైన ప్రదర్శనను నిర్వహించింది. తర్వాత ఒక ఆఫ్రికన్ ట్రూప్ చిన్న సాంస్కృతిక కార్యక్రమం చేపట్టింది. తర్వాత మొత్తం 60 అంతర్జాతీయ సంస్థల్లో ఐదింటికి క్లుప్తమైన లిఖిత సందేశాలు చదివేందుకు అవకాశమిచ్చారు. ఆ ఐదు సంస్థలు ఏవంటే క్యూబా, సిరియా, రువాండా, మెక్సికో, సి.పి.ఐ. (ఎమ్-ఎల్) (పీపుల్స్‌వార్). చివరగా పి.టి.బి. ఛైర్మన్ లూడో మార్టెన్స్ సమావేశాన్నుద్దేశించి అరగంట పాటు ప్రసంగించాడు. బెల్జియంలో అధికారంలో వున్న డెమొక్రటిక్ పార్టీ తప్పుడు విధానాలకు దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరాన్ని గురించి సవివరంగా చెప్పాడు. ఆ దినం ఉత్సవాలన్నింటిలో పి.టి.బి. కార్యకర్తలు భోజనవసతి, హాళ్ళను శుభ్రంచేయడం వంటి అన్ని ఏర్పాట్లనూ కల్పించడమేగాకుండా పటిష్టమైన భద్రతా పర్యవేక్షణ కింద ప్రతినిధులను ఆహ్వానించారు ....

## సెమినార్ విశేషాలు

మరునాటి నుండి అంతర్జాతీయ సెమినార్ మొదలయ్యింది. సెమినార్‌ను మూడు విభాగాలుగా చేశారు. మొదటి సెషన్‌లో పార్లమెంటరీ పోరాటాల్లో పాల్గొంటున్న పార్టీల అనుభవాలను సమర్పించారు. రెండవ సెషన్‌లో సాయుధపోరాట అనుభావాల గురించి, మూడవ సెషన్‌లో కొన్ని యూరోపియన్ పార్టీలు సామ్రాజ్యవాదం, బాల్కన్ సంక్షోభం, గ్లోబలైజేషన్‌లపై తమ విశ్లేషణలను అందించాయి. పై అన్నింటినీ ఇంగ్లీషు, ఫ్రెంచ్, స్పానిష్, జర్మన్ భాషల్లోకి ఏకకాలంలో అనువదించారు.

మొదటగా ప్రతినిధులు తమ అధికారిక పత్రాలను ఒక్కొక్కరు ఇరవై నిముషాల పాటు చదవడం, తరువాత ఐదు నిముషాల పాటు వాటిపై యితరుల ప్రతిస్పందనలకు వీలు యివ్వడం, తర్వాత క్లుప్తంగా చర్చ జరగడం - సెమినార్ పద్ధతి యిలా వుండింది. ఆయా పార్టీల అధికారిక పత్రాలు ముందుగానే ప్రతినిధులందరికీ అందించారు.

తొలి సెషన్‌లో భారతదేశం నుండి పత్రాలను సమర్పించినవాటిలో సి.పి.ఐ. (ఎమ్-ఎల్) లిబరేషన్ ఒకటి. ఈ పార్టీపత్రంపై జనశక్తి గ్రూపు తన అభిప్రాయాలను ప్రకటించింది. నేపాల్, బ్రెజిల్, సిరియా, బంగ్లాదేశ్ తదితర దేశాల పార్టీలు కూడా యీ సెషన్‌లో తమ పత్రాలను సమర్పించాయి. రెండవ సెషన్‌లో ఫిలిప్పైన్స్, పెరూ, మెక్సికో, కొలంబియా, కుర్దిస్తాన్ పార్టీలతో పాటు మన పార్టీ కూడా తన అవగాహనా పత్రం సమర్పించింది. దీని తర్వాత ప్రభుత్వంతో చర్చలకు సంబంధించిన సమస్యపై తీవ్రమైన చర్చ సాగింది. చర్చల ప్రక్రియను వ్యతిరేకిస్తున్నందుకుగాను పెరూ కమ్యూనిస్టు పార్టీని లాటిన్ అమెరికా సంస్థలు తీవ్రంగా విమర్శించాయి. ఈ సందర్భంగా ఇరుపక్షాల నుండి చర్చ కొనసాగింది. పెరూ కమ్యూనిస్టు పార్టీ యిందుకు సమాధానమిస్తూ చర్చల మీద చర్చలు సాగుతూనే వున్నాయనీ, రాజకీయ ఖైదీలను విడుదల చేయడం వంటి సమస్యలపై తామూ ప్రభుత్వంతో చర్చలకు దిగామనీ, అయితే రాజకీయాధికారం కోసం చర్చలు జరపడం సరైనదేనా అన్నదే అసలు సమస్య అని, యిటువంటి చర్చల ఫలితాలేమిటో నికరాగువా, ఎల్‌సాల్వడార్‌లలో స్పష్టంగా కనబడుతూనే వున్నాయనీ పేర్కొంది. తర్వాత పాలస్తీనా, టర్కిష్, ఆఫ్రికన్ పార్టీలు తమ అవగాహనా పత్రాలను సమర్పించాయి. జపాన్, జర్మనీ, బెల్జియం వంటి అభివృద్ధి చెందిన దేశాల పార్టీల సామ్రాజ్యవాదం గురించి వివిధ విశ్లేషణల్ని సమర్పించాయి. మన ఉద్యమం గురించి చాలామంది ప్రతినిధులకు యింతవరకు పెద్దయెత్తున తెలియనందువల్ల మన అవగాహనా పత్రం చాలామంది దృష్టిని ఆకర్షించింది. మన ఉద్యమం రిపోర్టులను బెల్జియం, స్థానిక దినపత్రికల్లో ప్రచురించారు. ఇంకా వివిధ పార్టీల వారపత్రికలు తమ డచ్, ఫ్రెంచ్, స్వీడిష్, నార్వేజియన్, జర్మన్ భాషా పత్రికలలో మన ఉద్యమం గురించి రిపోర్టులను ప్రకటించాయి. ఈ పత్రికలలో చాలావాటికి ఒక్కోదానికి ఏడు వేల పైగానే సర్క్యులేషన్ వుంది. నార్వేజియన్ దినపత్రికకైతే 20,000 సర్క్యులేషన్ వుంది.

ఈ సెమినార్‌తో పాటు పి.టి.బి. పార్టీ తన కార్యకర్తల తోడ్పాటుతో భారతదేశంమీద, మన ఉద్యమంమీద, మూడు సమావేశాలను ఏర్పాటుచేసింది. తొలి సమావేశం, దక్షిణ బెల్జియంలోని బొగ్గుగనుల పట్టణమైన 'చార్లెరోయ్'లో జరిగింది. పి.టి.బి. యువజన సంస్థ ట్రేడ్ యూనియన్‌ల కార్యకర్తలు దీంట్లో పాల్గొన్నారు. రెండవది, ఉత్తర బెల్జియంలోని ఆంట్వెర్ప్ - దేశంలోకెల్లా పేరొందిన పారిశ్రామిక నగరంలో జరిగింది. ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు షాప్ స్టీవార్డ్లు దీంట్లో పాల్గొన్నారు. మూడవది, బ్రస్సెల్స్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. పి.టి.బి. ఉన్నత నాయకత్వం దీనికి హాజరైంది.

## అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంయొక్క ప్రస్తుత దృశ్యం

కాన్ఫరెన్సుకి హాజరైన వివిధ పార్టీలు విస్తృత ద్వైపాక్షిక చర్చలు జరిపి తమ అనుభవాలను పంచుకున్నాయి. యూరప్‌లో బెల్జియం, నార్వే, జర్మనీ, స్వీడన్‌లలో బలమైన కమ్యూనిస్టు పార్టీలున్నాయి. ఫ్రాన్స్, బ్రిటన్‌లలో ట్రాట్స్కీయిస్టు గ్రూపులు బలంగా వున్నాయి. నార్వే, జర్మనీ, కొన్ని మినహాయింపులతో బెల్జియం కమ్యూనిస్టు పార్టీలు ప్రాథమికంగా మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని ఆమోదిస్తున్నాయి. స్వీడన్, 1970లలో బలమైన మావోయిస్టు పార్టీలుగా వున్న పోర్చుగల్, స్పెయిన్ పార్టీలు యిపుడు చిన్న గ్రూపుల స్థాయికి తగ్గిపోయాయి. ఇటలీలోనూ, అనేక చిన్న బృందాలున్నాయికానీ, వాటిలో చాలా భాగం రివిజనిస్టుల ఆధిపత్యంలోనే వున్నాయి. అనేక పార్టీలు 1966-76 మధ్యకాలంలో

చైనా సాంస్కృతిక విప్లవం, వియత్నాంకి మద్దత్తు తెలిపే ఉద్యమాల ఫలితంగా ఏర్పడి అభివృద్ధిచెందాయి. ఈ దశలోని వారు యిప్పటికీ నాయకత్వ స్థానాల్లో వున్నారు. కార్మికవర్గంపై దాడులు పెరుగుతున్నాయి. ద్రవ్యోలగిణం, నిరుద్యోగం పెరుగుదల, ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే సామాజిక భద్రతపై కోత విధించి వేతనాలను స్థంభింపజేసే చర్యలకు దిగడంవల్ల ఈ దేశాల యువత తిరిగి కమ్యూనిజంవైపుకు మళ్ళుతున్నది. గతంలో ఆలేగినియాతో సన్నిహితంగా వున్న డెన్మార్క్ పార్టీకి కూడా బలమైన నిర్మాణం వుంది. ఈ పార్టీలన్నీ అత్యధిక ప్రతులమ్ముడుబోయే వారపత్రికలను ప్రచురిస్తున్నాయి. నార్వే, డెన్మార్క్ పార్టీలు గత ఇరవై సంవత్సరాలుగా దినపత్రికను నడుపుతున్నాయి.

మధ్యప్రాచ్యం నుండి చాలావరకు టర్కిష్ బృందాలూ, పి.కె.కె. (కుర్దిస్తాన్) పార్టీలే సాయుధ పోరాటాలను నడుపుతున్నాయి. పాలస్తీనా, సిరియా పార్టీల ప్రతినిధులు మరింతగా రాజీ విధానాలతో కొట్టొచ్చినట్లు కనపడ్డారు. టర్కీలోని అనేక గ్రూపులున్నాయి. వాటిలో ఒకటి మావోయిస్టు గ్రూపు. దీనికి సి.పి.ఐ. (ఎమ్-ఎల్) తరహా చరిత్ర వుంది.

ఇక ఎరిత్రియా సోమాలియా, ఇథియోపియాలలోని ఉద్యమాలు వ్యవస్థీకృతమయ్యాక (Institutionalisations) ఆఫ్రికా ఉద్యమాలు సాపేక్షికంగా బలహీనపడినాయి. ఈ ప్రాంతం నుంచి వచ్చిన చాలా పార్టీలు పార్లమెంటరీ పోరాటాలకు ప్రాముఖ్యతనిస్తున్నాయి. దక్షిణ అమెరికా నుండి అనేక సంస్థలు వచ్చాయిగానీ, యిప్పటికి వాటిలో పెరూ కమ్యూనిస్టు పార్టీ పి.సి.పి. మాత్రమే ధృవతారగా వెలుగుతోంది. దక్షిణ అమెరికాలోని యితర సంస్థల్లో ఎక్కువ భాగం సాయుధ పోరాటాలనే నిర్వహిస్తున్నా కొన్ని చర్చలకు రాజీలకు మొగ్గుచూపుతున్నాయి. మధ్య అమెరికాలో మెక్సికోలో నికరాగువా తరహా పెద్ద ప్రజాసంస్థ వుంది. జపాటిస్టా ఉద్యమం దాంట్లో ఒక చిన్న భాగం.

చివరగా ఆసియా నుండి కొద్ది పార్టీలే హాజరైనాయి. అనేక గ్రూపులున్న జపాన్ నుండి ఒక గ్రూపు మాత్రమే హాజరయ్యింది. ఆసియా నుండి వచ్చిన పార్టీలో ఫిలిప్పైన్స్ పార్టీ చాలా బలంగా వుంది. తీవ్రమైన అంతర్గత పార్టీ పోరాటం తర్వాత యిది రివిజనిస్టు పంథాను విజయవంతంగా ఓడించి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో కొనసాగుతోంది. వాస్తవంగా కూడా సెమినార్‌లో ఫిలిప్పైన్స్ పార్టీయే బలమైన ఉద్యమాన్ని, ఉన్నత రాజకీయ పరిపక్వతను ప్రతిబింబించింది.

మొత్తంగా చూస్తే, అంతర్జాతీయంగా బలమైన ఉద్యమం యొక్క సాధారణ చిత్రణ యిపుడు లేదు. 1980ల మలిదశ, 1990ల తొలిదశలో అనేక పార్టీలు అంతర్గత సంఘర్షణల్లో మునగగా కొన్ని రాజకీయ నిర్మాణ స్థిరత్వాన్ని సాధించాయి. ఇతరులు యిప్పటికీ ఈ క్రమంలోనే కొనసాగుతున్నారు. బలహీనంగానే వున్నప్పటికీ, సామ్రాజ్యవాదపు ఆర్థిక సంక్షోభం తీవ్రతరం కాగల రాబోయే సంవత్సరాలలో కమ్యూనిస్టు పార్టీల శీఘ్ర అభివృద్ధి రూపం యిప్పుడు బీజదశలో ఉనికిలో వుంటోంది. ❑

---

**(ఉత్తర తెలంగాణా పోరాటవార్తలు : *19వ పేజీ తరువాయి*)**

(గ్యాంగులో) ఎందరిని నియమించినా విబేధించమని, ఇందుకు మేనేజ్‌మెంటు ఒప్పుకోవాలిన కార్మికులు డిమాండుచేశారు. కార్మికుల సమ్మెకు సి.కా.స. మద్దత్తు తెలుపుతూ సమ్మెను ఉధృతంచేస్తూ, యితర గనులకు విస్తరింప ప్రయత్నించడంతో కార్మికుల డిమాండుకు తలవొగ్గి మేనేజ్‌మెంటు దిగిరాక తప్పలేదు. మేనేజ్‌మెంటు దోపిడీవర్గ విధానాలను, దొంగ యూనియన్ల విద్రోహాన్ని సంఘటిత పోరాటం ద్వారా త్రిప్పికొట్టి కార్మికులు విజయం సాధించారు.

## ఐదవ వేజ్‌బోర్డు బకాయిల చెల్లింపుల్లో జరిగిన అవకతవకలకు నిరసనగా కార్మికుల సమ్మె

కార్మికుల, వారి కుటుంబాల జీవితావసరాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్టు సరుకుల రేట్లను దృష్టిలో పెట్టుకుని సకాలంలో జీతబత్తాలను సవరించడంలో నిర్లక్ష్య వహిస్తూ నాలుగేండ్లు కాలాయాపన చేయడమేగాకుండా సికాస నాయకత్వంలో నిరవధికంగా సాగిన సమ్మెపోరాటం ఫలితంగా వేజ్‌బోర్డును పరిష్కరించినప్పటికీ, వేజ్‌బోర్డు ఒప్పందాల్లోనే అనేక విద్రోహాలు జరిగాయనుకుంటే వేజ్‌బోర్డు బకాయిలు చెల్లించడంలో కూడా అనేక అవకతవకలు జరిగి అనేక డివిజన్లలోని అనేక గనులలో కార్మికులు సమ్మెకు పూనుకోక తప్పలేదు. ఒకే క్యాటగిరీ, ఒకే డిజిగ్నేషన్, సమానమైన హాజర్లు కలిగినవారికి బకాయిల చెల్లింపుల్లో 10-15 వేల రూ॥ల తేడాలు రాగలిగాయియి. జనరల్ మజ్దూర్స్ (అతి తక్కువ జీతం పొందేవారు) కార్మికుల్లో కొందరికి బకాయిల క్రింద ఏమీ రాకపోవడం కూడా జరిగింది. అలాంటివారికి షప్పుగా 1500 రూ॥లు యిచ్చి, తిరిగి నెలనెలా జీతంలో కోత విధిస్తామని యాజమాన్యం తెలిపింది. 25.4.1996న జరిగిన చెల్లింపుల్లో పదివేలు మొదలుకుని 60 వేల వరకు బకాయిల పేర ప్రతి కార్మికుడు డబుగి పొందుతున్న పరిస్థితుల్లో కొందరికి అతి తక్కువగానూ మరికొందిరికి అసలే రాకుండానూ కంపూటల లెక్కల్లో అవకతవకలు జరగడాన్ని కార్మికవర్గం సహించలేక సమ్మెలకు, ఆందోళనకు పూనుకుంది. 25.4.1996న బెల్లంపల్లి డివిజన్ శాంతి ఖని గనిలో సమ్మె ప్రారంభమై మూడు రోజుల వరకు కొనసాగి ఆ సమ్మె డివిజన్‌లోని అన్ని గనులకు విస్తరించింది. ఫలితంగా మేనేజ్‌మెంటు దిగివచ్చి

కంప్యూటర్ లెక్కల్లో తప్పులు జరిగింది వాస్తవమేనని ఒప్పుకుంటూ మూడు నెలలోగా తిరిగి ఆడిట్‌చేసి సరైన లెక్కలతో తిరిగి చెల్లిస్తామని హామీ యివ్వడంతో కార్మికులు సమ్మెను విరమించారు.

## బెల్లంపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని తరలించడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన

బెల్లంపల్లిలో గల జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ఎత్తివేసేందుకు యాజమాన్యం నిర్ణయించుకోగా ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కార్యాలయాన్ని యథావిధిగానే కొనసాగించాలనే డిమాండుతో బెల్లంపల్లిలో నిరవధిక ఆందోళనా కార్యక్రమాలు సాగాయి. సికాస కృషిమూలంగా స్థానికంగా వున్న వివిధ యూనియన్లు, వివిధ పార్టీలతో ఫ్రంట్ ఏర్పడి అఖిలపక్ష కార్యక్రమాలు సాగించారు. సికాస సూచనల ప్రకారంగా అఖిలపక్ష కమిటీ నిర్ణయాల ప్రకారం దీక్షాశిబిరం వేసి రోజుకొక్కరు చొప్పున రిలే నిరాహారదీక్షలు సాగించేందుకు, రెండు రోజులకొకరకమైన పోరాటరూపాన్ని తీసుకుని అందులో భాగంగా మొదట టౌన్‌బంద్, తర్వాత జి.ఎమ్. ఆఫీసు వరకు ఊరేగింపు, ధర్నా కార్యక్రమం, ఆ తర్వాత రైల్‌లోకో, రాస్తారోకో తదితర కార్యక్రమాలన్నీ సాగించాక, చివరగా మొత్తం డివిజన్ వ్యాప్త గనులను సమ్మెలోకి దించి నిర్ణయించుకోవడం జరిగింది. నిర్ణయించుకున్న కార్యక్రమాల ప్రకారంగా ఊరేగింపు, ధర్నా, టౌన్ బంద్, రాస్తారోకో కార్యక్రమాల్లో ప్రజలు పెద్దయెత్తున పాల్గొని విజయవంతమయ్యాయి. ఈ ఆందోళనల్లో వ్యాపార వర్గాలు కూడా పాల్గొన్నాయి.

## కార్మికుల పోరాటాలు

హన్మకొండ పట్టణంలోని నిరూప్ సింక్రోమ్ ఫ్యాక్టరీ కార్మికులు యీ క్రింది డిమాండ్ల పరిష్కారానికై పోరాడారు.

వేతనాల పెరుగుదల–హెల్పర్స్‌కు 620 నుండి 920 రూ॥కు, టెక్నీషియన్స్‌కు 715 నుండి 1025 రూ॥కు, అసిస్టెంట్స్‌కు 835 నుండి 2145 రూ॥కు, సూపర్‌వైజర్స్‌కు 720 నుండి 1000 రూ॥కు పెంచాలని, సెలవులు, ఎరన్డ్ లీవు 18 నుండి 25 రోజులకు, క్యాజువల్‌లీవు 9 నుండి 15 రో॥కు, సిక్‌లీవు 8 నుండి 15 రో॥కు, ఫెస్టివల్ హాలిడేస్ 8 నుండి 14 రో॥కు పెంచాలని సం॥కి రెండు కాటన్ డ్రెస్సులు, మూడు నెలల ఏరియర్స్ యివ్వాలని, మైకో షూ జత యివ్వాలని, ఐదు సం॥ల సీనియారిటీ గల వాళ్ళకు ఇంక్రిమెంట్ యివ్వాలని, ప్రమాదాలకు గురైనవాళ్ళకు నష్టపరిహారంతోపాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగం యివ్వాలని, అధునాతన యంత్రాలను తెచ్చి కార్మికులను తొలగించే ప్రయత్నం మానుకోవాలని వారం రోజులు సమ్మెచేయగా ఉద్యోగం నుండి తొలగించబడ్డ 16 మంది సెక్యూరిటీ గార్డులను తిరిగి తీసుకున్నారు. మరికొన్ని నామమాత్రం డిమాండ్లు ఆమోదించారు. వీటికి సంతృప్తిచెందిన తొత్తు ట్రేడ్ యూనియన్లరాజీ వైఖరిని తిరస్కరిస్తూ మరింత మిలిటెంట్‌గా పోరాటానికి సిద్ధమవుతున్నారు.

## బయ్యారం పెంకు ఫ్యాక్టరీ కార్మికుల పోరాటం

ఉత్తర తెలంగాణా అటవీ డివిజన్ : ఖమ్మంజిల్లా బయ్యారం మండలంలో 24 పెంకు (టైల్స్) ఫ్యాక్టరీలు వున్నాయి. ఇందులో 1500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులోని లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులు, మట్టితోలే లారీడ్రైవర్స్ మన పిలుపుతో సమ్మెచేసి యాజమాన్యం మెడలు వంచి యీ క్రింది డిమాండ్లు సాధించారు. మట్టి లోడింగ్‌కు, చిన్న లారీలకు 45 రూ॥ల నుండి 60 రూ॥లకు, పెద్ద లారీలకు 55 రూ॥ల నుండి 70 రూ॥లకు (1995లో) పెంచుకున్నారు. ఈ సంవత్సరం 70 రూ॥ల నుండి 86 రూ॥లకు పెంచుకున్నారు.

లారీ డ్రైవర్ల జీతం 1000 రూ॥ల నుండి 1125 రూ॥లకు పెంచుకున్నారు. ఇందులో లారీడ్రైవర్లు నాలుగు రోజులు సమ్మె చేయగా, లోడింగ్ కార్మికులు 12 రోజులు సమ్మెచేసి పై డిమాండ్లు సాధించారు.

## పాలేర్ల జీతాల పెంపుదల పోరాటం

సింగాపూర్ ఏరియాలోని సోమారిపేట, మందపల్లి, నల్‌దుర్తి, మేడిపెల్లి మొదలగు గ్రామాలలో రైతుకూలీ సంఘం నాయకత్వంలో పాలేర్లు సమ్మెచేసి జీతాలు పెంచుకున్నారు. గత సంవత్సరం ఏడు వేల రూ॥లు వుండగా యీ సం॥ 8000 రూ॥కు పెరిగింది. మేకలుకాసే వారికి మందపెల్లి గ్రామంలో 8000 నుండి 8500 రూ॥లకు, మేడిపెల్లిలో 9000 రూ॥ల నుండి 10,000 రూ॥లకు పెరగడంతోపాటు సం॥కి ఒక జత బట్టలు, ఒక టార్చి చెప్పులు జత, 24 రోజుల సెలవులు సాధించుకున్నారు.

బోథ్ మండలంలో దన్నూరు గ్రామంలో 300 మంది పాలేర్లు నాలుగు రోజులు సమ్మెచేసి 6800 నుండి 8000 రూ॥ వరకు పెంచుకున్నారు. కుచులాపూర్ గ్రామంలో 300 మంది పాలేర్లు మూడు రోజులు సమ్మెచేసి 6000 రూ॥ నుండి 8000 రూ॥కు పెంచుకున్నారు. పొచ్చరలో 300 మంది 15 రోజులు సమ్మెచేసి 6800 రూ॥ల నుండి 85000 రూ॥లకు పెంచుకున్నారు. ఈ పోరాట ప్రభావంతో సారంగపూర్, బజార్ హత్నూర్ మండలాల్లో కూడా 8000 రూ॥ల నుండి 9000 రూ॥కు పెరిగింది. ఈ సంవత్సరం పాలేర్ల పోరాటానికి రోజుకూలీలు, చేతివృత్తులవాళ్ళు, చాకలి, మంగలి, వడ్రంగి,కమ్మరి మొదలగువాళ్ళు మద్దత్తు యివ్వడం విశేషం.

**ఉత్తర తెలంగాణా ఫారెస్టు డివిజన్ :** ఖమ్మంజిల్లా బయ్యారం మండలంలో బాలోచిపేటలో జీతగాళ్ళు పోరాడి మూడు పుట్ల

ఆరు బస్తాల నుండి నాలుగు పుట్లకు, సం॥కి రెండు చెప్పుల జతలు, గొంగడి, నెల రోజుల సెలవులు, మిత్తి లేకుండా 1000 రూ॥ల అప్పు, బస్తాకు ఐదు రూ॥ల పొగాక మొదలగు డిమాండ్లు సాధించారు. మెట్ల తిమ్మాపురంలో నెల జీతం 300 రూ॥ నుండి 400 రూ॥కు, ఐదు రూ॥ల పొగాకు, చెప్పుల జత సాధించుకున్నారు.

## జి.సి.సి. కో-ఆపరేటివ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు యిచ్చిన అప్పులు మాఫీ చేయాలని రైతాంగం, లైజన్ల వర్కర్ల ధర్నా

గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ (జి.పి.సి.ఎమ్.ఎస్.) నర్సంపేట శాఖ పలు అక్రమాలకు పాల్పడుతూ కొత్తగూడ, గూడూరు మండలాల్లోని గిరిజన రైతాంగాన్ని మోసంచేస్తుంది. లోగడ గిరిజన రైతుల నుండి పంటల భీమా, సర్వీసింగ్ చార్జి, గ్రూపు ఇన్సూరెన్సు కింద తొమ్మిది శాతం రొక్కం వసూలుచేశారు. రైతుల నుండి 16 క్వింటాళ్ళ మొక్కజొన్నలు సేకరించి నిల్వచేసి అధిక ధరలకు అమ్మి అదనపు సొమ్మును రైతులకివ్వలేదు. పొదుపు డిపాజిట్ పేర ఏడాదికి 120 రూ॥లు వసూలుచేశారు. 1994-95 సం॥లో సబ్సిడీ విత్తనాలు యివ్వకపోవడంతో ఐ.టి.డి.ఏ. నుండి ఆరు లక్షల ఆదాయం లబ్ధిపొందలేక పోయారు. డి.ఏ.పి. ఎరువుల్ని అధిక ధరలకు అమ్మారు. లైజను వర్కర్లను ఉద్యోగాల నుండి తీసివేశారు. ఈ అక్రమాలన్నింటిపై విచారణ జరిపించాలని, పాత అప్పులన్ని రద్దుచేసి కొత్త రుణాలను యివ్వాలని, లైజన్ వర్కర్లకు ఉద్యోగాలు కల్పించాలని, కరెంటు కోతను ఎత్తివేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రేషనుకార్డు ఆదాయ పరిమితి 11,000 నుండి 24,000 రూ॥లకు పెంచి అర్హులైన వారందరికీ రేషనుకార్డులు యివ్వాలని, ఐదు సం॥ల నుండి కట్‌చేసిన ఇన్స్యూరెన్సులు, నష్టపోయిన రైతులకు పరిహారం యివ్వాలని, మొక్కజొన్నలు అధికరేట్లకు అమ్మగా వచ్చిన లాభాలన్నీ రైతాంగానికి చెల్లించాలని, 370 రూ॥ల డి.ఏ.పి. ఎరువుల బస్తాను 570 రూ॥కు అమ్మి కాజేసిన డబుగిను రైతాంగానికి వాపసు యివ్వాలని మొదలగు డిమాండ్లతో 1996 ఫిబ్రవరి 20న 3000 మంది రైతులు, 300 మంది లైజన్ వర్కర్స్ కలిసి కొత్తగూడ ఎమ్మార్వో ఆఫీసు ముందు నర్సంపేట జి.పి.సి.ఎమ్.ఎస్. ఆఫీసు ముందు భారీయెత్తున ధర్నా చేశారు.

## వడ్డీ షావుకార్లకు వ్యతిరేకంగా పోరాడిన రైతాంగం :

ఖమ్మంజిల్లా గుండాల మండలం అనంతోగు గ్రామ నివాసి అయిన బాబు సేట్ అక్కడి చుట్టుప్రక్క గ్రామాలైన ముత్తాపూర్, రాయపాడు, జిన్నాలగూడెం, మోట్లగూడెం, జగ్గారం గ్రామాల్లో వడ్డీవ్యాపారం చేస్తూ పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు కమీషన్‌తో యిచ్చి రైతాంగం పంటలు పండిన వెంటనే వడ్డీ మొత్తం చెల్లించడం మరియు పండించిన పంటను మార్కెట్‌లో అమ్ముకోకుండా తక్కువ ధరకు బాబుసేట్‌కు అమ్మే విధంగా ఒప్పందం చేసుకుని రైతాంగాన్ని పీడిస్తున్నాడు.

గతంలో బాబుసేట్ వడ్డీ నూటి మూడు రూ॥లు వసూలుచేసేవాడు. 1992లో మన పార్టీ నాయకత్వంలో రైతాంగం అధిగవడ్డీకి వ్యతిరేకంగా పోరాడి నూటికి 2.50 రూ॥ చొప్పున చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది.

వీడు యీ సంవత్సరం పత్తి విత్తనాలు ఎమ్.సి.-5కి మార్కెట్‌లో ఒక బ్యాగు 110 రూ॥లు వుండగా, రైతాంగానికి 130 రూ॥కు యిచ్చాడు. మరియు నువ్వుల ధర మార్కెట్‌లో మొదటి విడత 1800, రెండవ విడత 1900, మూడవ విడత 2050 రూ॥ల వరకు వుండగా, వీడు రైతాంగం వద్ద నుండి మొదటి విడత 1500, రెండవ విడత 1600, మూడవ విడత 1700 రూ॥కు పెద్ద కుంచాలతో కొనుగోలు చేశాడు. 3.12.1995న రాయపాడ్, ముత్తాపురం రైతాంగం మన పార్టీ నాయకత్వంలో వీడి దోపిడీని అరికట్టడానికి చర్చించుకుని బాబుసేట్‌ను పర్చులో నిలదీసి ప్రతి విత్తనాలు ఎమ్.సి.-5కి ఒక బ్యాగుకు 120 రూ॥ రైతాంగం వద్ద నుండి తీసుకునే విధంగా మరియు నువ్వులు క్వింటాలుకు 100 రూ॥ రైతాంగానికి వాపసు యిచ్చే విధంగా ఒప్పించుకున్నారు. పెద్ద కుంచంతో ఎన్నడూ కొనుగోలు చేయకుండా కాంటాతో కొనుగోలుచేసే విధంగా ఒప్పించారు.

ఖమ్మంజిల్లా కొత్తగూడెం మండలం బంగారుచెలక గ్రామంలో కండెం నర్సయ్య, పట్టాభి, పారెపత్తి మల్లయ్య, బరపటి ప్రసాదు, బుడిగం రామయ్య, గొల్ల నారాయణ (గొల్లగూడెం) అనేవారు వడ్డీ వ్యాపారస్థులు. పునుకుడు చిలక, మర్రిగూడెం, గొల్లగూడెం, తోకబందాల, చింతకుంట, చింతపెంటికూడెం, మాలగూడెం, బొజ్జలగూడెం, లక్ష్మీపురం, ఆర్లగండి, పడిగాయగూడెం, తుమ్మలగూడెం, చంద్రలగూడెం, రేగులగూడెం గ్రామాలలోని రైతాంగానికి ఎరువుల బస్తాలు డి.ఏ.పి. యూరియా 20:20, 23:23, పురుగుమందులు, ఎండోసల్ఫాన్, రోగోర్, గ్రోమోర్, పిన్‌బాల్, టునేట్, మోనో మొదలగు మందులను మరియు ప్రతి విత్తనాలు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని తక్కువ రేటు వున్న కంపెనీవి తెచ్చి ఎక్కువ రేటుకు రైతాంగానికి 120 రూ॥కు యిస్తున్నాడు. పత్తి విత్తనాలు ఎమ్.సి.-5కి కొత్తగూడెం మార్కెట్‌లో 95 రూ॥లు వుండగా, రైతాంగానికి 120 రూ॥లకు యిచ్చినారు. ఎరువుల బస్తాలు మార్కెట్‌లో డి.ఏ.పి. 398 రూ॥లు ఉండగా, రైతాంగానికి 525 రూ॥లకు యిచ్చారు. యూరియా 175 రూ॥లు మార్కెట్‌లో ఉండగా, రైతాంగానికి 220 రూ॥లకు యిచ్చినారు. 20:20 మార్కెట్‌లో 340 రూ॥లు వుండగా రైతాంగానికి 380 రూ॥లకు, 23:23 మార్కెట్‌లో 340 రూ॥లు వుండగా రైతాంగానికి 380 రూ॥కు యిచ్చినారు. పురుగుమందులు

ఎండోసల్ఫాన్ ఒక లీటరుకు 200 రూ॥లు మార్కెట్‌లో వుండగా 240 రూ॥లకు, మోనో మార్కెట్‌లో ఒక లీటర్‌కు 252 రూ॥లు వుండగా రైతాంగానికి 280 రూ॥లకు, పినుబాల్ ఒక లీటర్‌కు 252 రూ॥లు మార్కెట్‌లో వుండగా 280 రూ॥కు, డునేట్, రోగోర్ మొదలగు మందులు కూడా మార్కెట్ రేటు కాక 30 రూ॥ల అదనపు రేటుకు అమ్మినారు.

రైతాంగం పండించిన పంట కూడా మార్కెట్‌లో అమ్మకుండా యీ వడ్డీ వ్యాపారస్తులకు అమ్మే విధంగా ఒప్పందం చేసుకుని వ్యాపారస్తుల నుండి యిక్కడి ప్రజానీకాన్ని దోపిడీచేస్తున్నారు. రైతాంగం పండించిన నువ్వులను మార్కెట్ రేటు 2140 రూ॥ వుండగా కేవలం 1500 రూ॥లకు మాత్రమే షావుకార్లు తీసుకుంటున్నారు. బంగారుచెలక, చింతకుంట, మర్రిగూడెం, తొౌకబంధాల, లక్ష్మీపురం, గొల్లగూడెం, పుణుకుడుచెలక, మొదలగు గ్రామాల ప్రజలు సమావేశమయ్యి దళం ముందుకు షావుకార్లను పిలిపించి విచారించి, వడ్డీవ్యాపారస్తులు నువ్వులు కూడా మార్కెట్‌లో మొదటి దఫా క్వింటాల్‌కు 1900, రెండవ దఫా 2140 రూ॥కు అమ్మారు. మొదటి దఫా 1900 రూ॥కు షమ్మిన నువ్వులకు రవాణా ఖర్చు 103 రూ॥లు వడ్డీ వ్యాపారులకు 40 రూ॥లకు లాభం తీసుకుని రైతాంగానికి క్వింటాల్‌కు 1757 రూ॥ యిచ్చేటట్టుగా, రెండవ దఫా నువ్వులు రవాణాఖర్చు 126 రూ॥లు, లాభం 40 రూ॥లు తీసుకుని రైతాంగానికి 1974 రూ॥లు యిచ్చేటట్లుగా ఒప్పందం జరిగింది. ధాన్యాన్ని రైతాంగం వద్ద కొనుగోలు చేసేటప్పుడు పెద్ద కుంచం పెట్టవద్దని, స్ప్రింగ్ కాటా లెక్కలు ప్రజలకు అర్థంకావు కాబట్టి స్ప్రింగ్ కాంటా బందుపెట్టి ధర్మ కాంటా పెట్టి కొనుగోలు చేయాలని ఒప్పందం కుదిరింది. వడ్డీ నూటికి 2.50 రూ॥లు తీసుకోవాలని ఒప్పందం జరిగింది.

## విద్యాసౌకర్యాల మెరుగుదలకోసం స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీల నాయకత్వంలో జరిగిన ప్రదర్శనలు, ధర్నాలు

1. రామకృష్ణారావు కమిటీ నివేదికను రద్దుచేయాలి.
2. ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, టీచర్లకు, లెక్చరర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు యివ్వాలి.
3. విద్యారంగానికి సరిపడు నిధులు కేటాయించాలి.
4. నిరగింధ ఉచిత విద్య, అందరికీ ఉచితంగా పుస్తకాలు అందజేయాలి.
5. ఉపాధ్యా ఖాళీలన్నింటిని వెంటనే పూర్తిచేయాలి.
6. అవసరం అయిన తరగతులు, తరగతి గదులు, లైబ్రరీ, సైన్సు, క్రీడా సౌకర్యాలు కల్పించాలి.
7. దరఖాస్తు చేసుకున్న అందరికీ హాస్టలులో సీట్లు యివ్వాలి, మెస్ చార్జీలు పెంచాలి, హాస్టల్స్‌లో అన్ని సౌకర్యాలు మెరుగుపర్చాలి.
8. హాస్టల్స్‌లో అవినీతిని అరికట్టాలి, వగైరా డిమాండ్లపై నూతన విద్యాసంవత్సర ప్రారంభ మాసమైన జూన్‌లో ఊరేగింపులు, ధర్నాల ద్వారా వినతిపత్రాలు సమర్పించాలని స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీల పిలుపులతో ఉత్తర తెలంగాణాలోని వివిధ జిల్లాల్లో పెద్దయెత్తున ప్రదర్శనలు, ధర్నాలు జరిపి ప్రభుత్వాధికార్లకు వినతిపత్రాలు సమర్పించారు.

రోజురోజుకు విద్య పేదలకు దూరమవుతున్నది. విలువైన వస్తువులా తయారైంది. ఉన్న పాఠశాలల్లో సైతం కనీస సౌకర్యాలు లేవు. విద్యార్థులకు ఎలాంటి ప్రోత్సాహం లేదు. విద్య అన్ని గ్రామాలలో అందుబాటులో లేకపోవడం ఒక సమస్య అయితే వున్న పాఠశాలలు అధ్వాన్నంగా వున్నాయి. ప్రభుత్వ అవినీతికి, నిర్లక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తాయి. ఉపాధ్యాయుల కొరత, స్కూలు భవనాలు లేకపోవడం, గదుల కొరత, పాఠ్యపుస్తకాల కొరత, బెంచీలు, బల్లల కొరత, గ్రామ విద్యార్థుల అవసరాలు తీర్చే రీతిలో తరగతులు లేకపోవడం, నీటి సౌకర్యం లేకపోవడం వగైరా అనేక సమస్యలతో అస్తవ్యస్తంగా విద్యా సౌకర్యాలు కొనసాగుతున్నాయి. అనేక సంవత్సరాలుగా అందరికి ఉచిత నిరగింధ విద్య అందిస్తామంటూ వాగ్దానాలు కురిపించిన ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తూనే వున్నాయి. ఊసరవెల్లిలాగా రంగులు మార్చే పాలకవర్గాలు మొదటి పంచవర్ష ప్రణాళికలో 7.2 శాతం నిధులు విద్య కోసం కేటాయించగా 8వ ప్రణాళిక నాటికి రెండు శాతం నిధులు కేటాయించారు. రాష్ట్రంలో 9 వేల పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూసివేశారు. సుమారు 37 శాతం పాఠశాలలు స్వంత భవనాలు లేవు. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు డిమాండు చేసినప్పటికీ అవసరం అయినంత మంది ఉపాధ్యాయుల్ని కేటాయించడంలేదు. అనేక గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు టీచర్లకు ప్రజలే జీతాలిస్తూ నియమించుకుంటున్నారు. గదులు, టేబుల్స్, కుర్చీలు, బల్లలు ప్రజలే సమకూర్చుకుంటున్నారు. స్థానిక ప్రజలే నిధులు సేకరించుకుని పాఠశాలలు నడుపుకోవాలని ప్రభుత్వం, అధికార్లు ప్రకటించడం వారి పక్షపాత నిర్లక్ష్యాన్ని రుజువుచేస్తున్నది.

సంక్షేమ హాస్టళ్ళ పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారై అవినీతికి నిలయంగా మారిపోయాయి. గతిలేక, గత్యంతరం లేక పిల్లలను హాస్టళ్ళలో చేర్చుతున్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని నరకకూపాలుగా హాస్టళ్ళు నడుస్తున్నాయి. పరిశుభ్రత వుండదు, లైట్లు వుండవు, వైద్య సౌకర్యాలు అసలే వుండవు. పౌష్టికాహారం యివ్వడం మాట అటుంచి, పురుగుల అన్నం, చెడిపోయిన ఆహారం యివ్వడం సాధారణమైంది. నీటిసౌకర్యం వుండదు. అనారోగ్యానికి గురైన పిల్లలకు ప్రత్యేక ఆహారం యివ్వరు.

బాత్‌రూమ్, మరుగుదొడ్లు ఆమడదూరంలో వుంటాయి. పిల్లలతో స్వంత పనులు చేయించుకోవడం, కొట్టడం, హాస్టల్ వార్డెన్ల నిత్యకృత్యమయింది. దినదినం సరుకుల ధరలు పెరుగుతున్నప్పటికీ దీనికనుగుణంగా మెస్ చార్జీలు పెరగడంలేదు. హాస్టళ్ళ పరిస్థితి పెరుగుపర్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. బాలికల హాస్టళ్ళ పరిస్థితి మరీ అధ్వాన్నంగా, అమానుషంగా వుంటున్నవి.

సామ్రాజ్యవాదుల, బడాబూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలు నెరవేర్చడంకోసం పాలకవర్గాలు పారిశ్రామిక రంగాన్ని (ఉత్పత్తి రంగాన్ని) ప్రైవేటుపరం చేస్తున్నది. నూతన ఆర్థిక విధానం, నూతన విత్తన విధానం పేరుతో దోపిడీ వర్గాల ప్రయోజనాలను నెరవేర్చుతున్నట్టే నూతన విద్యావిధానం పేరుతో విద్యను వ్యాపారంగా మార్చివేసింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలు దోపిడీవర్గ ప్రభుత్వాల కుట్ర ఫలితమే. ఇంకొకవైపు ప్రాథమిక పాఠశాలలో నిర్వహణ సర్పంచ్ నాయకత్వంలోని విద్యాకమిటీలపైకి నెట్టి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నది. ఈ పరిణామాలన్నీ కూడా స్థానిక పెత్తందార్ల, దోపిడీదార్ల ఆధిపత్యం పెరగడానికి, విద్యా ప్రమాణాలు పడిపోవడానికి దోహపడతాయి. దీనిద్వారా ప్రైవేటు పాఠశాలలకు ప్రాముఖ్యత పెరుగుతుంది. రామకృష్ణారావు నివేదికతో ప్రైవేటు పాఠశాలలకు పర్మిట్ చేయడం ద్వారా పేదవిద్యార్థులకు విద్య అందుబాటులో లేకుండాపోతుంది. 'డబుగిన్నవాడికే విద్య' అనే పరిస్థితి ఏర్పడింది.

ఈ విధంగా ప్రభుత్వం అనుసరిస్తున్న పక్షపాత, నిర్లక్ష్య దోపిడీ వర్గ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, పోరాడితే తప్ప ఏ సమస్యలూ పరిష్కారంకావని, విద్యా సౌకర్యాల మెరుగుదలకోసం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, అన్ని సంఘాలవారు కలిసికట్టుగా పోరాడేందుకు కదిలిరావల్సిందిగా విజ్ఞప్తిచేస్తూ స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీలు యిచ్చిన పిలుపుపై ఉత్తర తెలంగాణా జిల్లాల్లోని అనేక ప్రాంతాలలో ప్రజలు పెద్దయెత్తున కదిలి ఊరేగింపులు, ధర్నాలతో మండల, జిల్లా ప్రభుత్వాధికార్లకు వినతిపత్రం సమర్పించారు.

నిజామాబాద్ జిల్లా : విద్యా సమస్యల పరిష్కారం కోసం స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీ యిచ్చిన పిలుపుపై జూన్ 27న నిజామాబాద్ పట్టణంలో పెద్దయెత్తున ప్రదర్శన జరిపి, కలెక్టరేట్ ముందు ధర్నా జరిపి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం యిచ్చేందుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్దయెత్తున కదిలారు. కామారెడ్డి ఏరియా నుండి 50 లారీలలో పది బస్సులలో, పది జీపులలో దాదాపు ఏడు నుండి పది వేల మంది ప్రజలు కదిలారు. ప్రజల్లో విద్యార్థులు, మహిళలు, చిన్న పిల్లలు సైతం పెద్దయెత్తున తరలివెళ్ళారు. సిర్నపెల్లి ఏరియా దర్పల్లి మండలానికి చెందిన ఇరవై గ్రామాల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులంతా దాదాపు ఐదు వేల మంది 60-70 వాహనాలలో తరలివెళ్ళారు. భీంగల్, సిర్నపెల్లి ఏరియాలకు చెందిన వేల్పూర్, జక్రాన్‌పల్లి మండలాలకు చెందిన ప్రజలు 80 వాహనాల్లో (లారీలు, ట్రాక్టర్లు) వేలాదిగా తరలివెళ్ళారు.

కాగా ప్రజల కదలికలను పసిగట్టి గుండెలదిరిన దోపిడీవర్గ ప్రభుత్వ తన పోలీసు యంత్రాంగంద్వారా ప్రజా స్పందనను అరికట్టడానికి, ప్రజా ప్రదర్శనలిచ్చి విచ్ఛిన్నం చేయడానికి పూనుకుంది. వివిధ ప్రాంతాల నుండి తరలివెళ్ళిన ప్రజానీకాన్ని నిజామాబాద్ పట్టణానికి చేరుకోనీయకుండా ప్రయత్నించారు. కామారెడ్డి ఏరియా నుండి బయలుదేరిన ప్రజల్ని మార్గమధ్యంలో దగ్గ చౌరస్తా వద్ద పోలీసులు ఆపివేసి లాఠీచార్జీ జరిపారు. పోలీసుల చర్యను ప్రజలు నిరసిస్తూ తిడుతూ పోలీసులపైకి రాళ్ళు రువ్వారు. తమతో వచ్చిన రాజకీయ నాయకులు పోలీసుల చర్యల్ని చూస్తూ గమ్మునగా వుండడంతో ప్రజలంతా వారిని నిలదీశారు. పోలీసుల చర్య మూలంగా ప్రదర్శనకు వచ్చిన ప్రజలు తిరిగి వెనక్కి వెళ్ళిపోవాల్సి రాగా దాదాపు 200 మంది ప్రజలు పోలీసుల్ని తప్పుకుని నిజామాబాద్ వెళ్ళారు. అదే విధంగా దర్పల్లి మండదం నుండి తరలిన ప్రజల్ని జాతీయ రహదారిపై వందలాది మంది పోలీసులు అడ్డగించి కాల్పులు జరుపుతామంటూ బెదిరించి విపరీతంగా లాఠీచార్జీ జరిపి చెదరగొట్టారు. పోలీసుల చర్యల్ని వ్యతిరేకిస్తూ మాట్లాడిన విద్యార్థులపై, తల్లిదండ్రులపై లాఠీలు ఝుళిపిస్తూ విపరీతంగా కొట్టారు. భీంగల్, సిర్నాపల్లి ఏరియాల నుండి వచ్చే ప్రజల్ని చాంద్‌మియా బాగ్ వద్ద ఆపా అడ్డగించి లాఠీచార్జీ జరిపి విపరీతంగా కొట్టారు. పోలీసుల చర్యల్ని సహించలేక ప్రజలు రాళ్ళు విసరగా కొందరు పోలీసులు గాయపడ్డారు. కొద్దిమంది ప్రజలు చేన్లలో నుండి తప్పుకుని నిజామాబాద్‌కు చేరుకోగా మిగతా ప్రజలంతా వెనక్కి వెళ్ళిపోయారు. కొన్ని గ్రామాల ప్రజలు పోలీసుల దృష్టిలో పడకుండా వేరువేరు దారుల గుండా నిజామాబాద్ చేరుకోగలిగారు. ఆ విధంగా పోలీసు నిరగింధకాండను తట్టుకుంటూ వివిధ ప్రాంతాల నుండి దాదాపు ఐదారు వేల మంధి ప్రజలు నిజామాబాద్ పట్టణం చేరుకుని ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా జరిపి డిమాండ్ల పత్రాన్ని సమర్పించారు.

ఆదిలాబాద్ జిల్లా : జిల్లా స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీ పిలుపుమేరకు విద్యాసమస్యల పరిష్కారం కోసం సింగాపూర్ ఏరియాలోని వివిధ గ్రామాలలో గల పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి ప్రజలతో కలిసి ఊరేగింపులు జరిపారు. ఆ విధంగా పెంబిలో 1000 మందితో, లింగాపూర్‌లో 1000 మందితో, రాజారాంలో 800 మందితో, మస్తాన్ ఎల్లాపూర్‌లో 1000 మందితో ఊరేగింపులు జరిగాయి. జూన్ 22, 24, 25 తేదీలలో కడెం మండలంలో 1500 మందితోనూ, ఖానాపూర్ మండల కేంద్రంలో 3000 మందితోనూ, మామడ లక్ష్మణ చాంద మండలాల్లో 1000 మందితోనూ ఊరేగింపులు

జరిగి ఎమ్.ఇ.ఓ.కు, ఎమ్మార్వోకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ ఊరేగింపులల్లో ఉపాధ్యాయులు కూడా పాల్గొని తమ పూర్తి మద్దత్తును తెలిపారు. మంగి ఏరియా తిర్యాని మండలంలోని ఐదారు గ్రామాలకు చెందిన ప్రజలు ఊరేగింపుగా పోయి ధర్నా నిర్వహించి ఎమ్మార్వో, ఎమ్.ఇ.ఓ.లకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లా చెన్నూర్ ఏరియా నెన్నెల మండలంలోని గ్రామాల్లో గల పాఠశాలల విద్యార్థులంతా తరగతులను బహిష్కరించడం విద్యార్థులు వారి తల్లిదండ్రులు దాదాపు 1200 మంది కలిసి మండల కేంద్రంలో జూన్ 24న ఊరేగింపు, ధర్నా నిర్వహించి, ఎమ్.ఇ.ఓ.ను ఘెరావ్‌చేసి వినతిపత్రాన్ని సమర్పించారు. అదే విధంగా చెన్నూర్ విద్యార్థులు, భీమారం విద్యార్థులు, కోటపల్లి, వేమన్‌పల్లి మండలాల్లోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి దాదాపు 500 మంది చెన్నూర్‌లో ఊరేగింపు జరిపి ఎమ్.ఇ.ఓ.కు వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ విధంగా జిల్లాలోని పై ప్రాంతాలలోనేగాకుండా జిల్లాలోని నిర్మల్, మామడ, బోథ్, గుడిహత్నూర్, బజార్‌హత్నూర్, నేరెడిగొండ, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, ఉట్నూర్, వేమనపెల్లి, జైపూర్, ఆదిలాబాద్ మండలకేంద్రాల్లో ప్రజలు ఊరేగింపులు జరిపి వినతిపత్రాలు సమర్పించారు. వివిధ తేదీలలో ఊరేగింపులు, ధర్నాలతో వినతిపత్రాలు సమర్పించడం జరిగాక, జిల్లా స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీ యిచ్చిన 'ఛలో కలెక్టరేట్' పిలుపుమేరకు జూన్ 27న జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 11 వేల మంది ఆదిలాబాద్ పట్టణానికి చేరుకుని పెద్దయెత్తున ప్రదర్శన జరిపి జిల్లాకలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

**కరీంనగర్ :** స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ కమిటీ యిచ్చిన 'ఛలో కలెక్టరేట్' పిలుపును విజయవంతం చేయడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వేలాదిమంది ప్రజలు జిల్లా కేంద్రానికి తరలివచ్చే ప్రయత్నం చేయగా అన్ని ప్రాంతాలలో ఎక్కడికక్కడ ప్రజలు వచ్చే ప్రయత్నం చేయగా, అన్ని ప్రాంతాలలో ప్రజల రాకను నిరోధించేందుకు పోలీసులు తీవ్ర నిరగింధకాండను అమలుజరిపి ఆటంకపరిచారు. ఉత్తర తెలంగాణా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం నిరగింధకాండను ప్రయోగించి విద్యాసమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ప్రదర్శన జరిపి వినతిపత్రాలను సమర్పించదల్చుకునేందుకు కూడా ప్రజలకు అవకాశం ఇవ్వకుండా ఆటంకపర్చారు.

## ఉత్తర తెలంగాణా ఉద్యమాల్లో కదం కలుపుతూ కదుల్తున్న మహిళాశక్తి

సింగరేణి ప్రాంతంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికై జరిగిన పోరాటాల్లో మహిళల పాత్ర: మద్యపాన నిషేధాన్ని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చిత్తశుద్ధితో అమలుజరపకపోవడం ప్రొహిబిషన్, పోలీసు శాఖల్లో అవినీతి పెరిగిపోవడంతో మడా కాంట్రాక్టర్లు నిరాటంకంగా పెద్దమొత్తాల్లో బ్రాందీలను తెప్పించి చిల్లర వ్యాపారుల చేత అమ్మించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి తోడు గుడుంబా అమ్మకాలు కూడా విపరీతంగా పెరిగాయి. గతంతో పోల్చితే మద్యం అమ్మకాలు తగ్గిపోయినందున తెల్ల కల్లుకు గిరాకి పెరిగిపోవడాన్ని అవకాశంగా తీసుకుని కల్తీని పెద్దయెత్తున సాగిస్తూ తెల్ల కల్లు రేటును పెంచుతున్నారు. కాగా బ్రాందీ, బీరు, గుడుంబా, కల్తీ కల్లుల అమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు పార్టీల విభేధాలను విడనాడి మద్యపాన నిషేధ కమిటీలను ఏర్పర్చుకుని ఐక్యంగా పోరాడేందుకు ప్రజలు పూనుకుంటుండగా ఆ పోరాటాల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు.

మాదారం టౌన్ కాలనీకి చెందిన దాదాపు 500 మంది మహిళలు మహిళా మండలిగా ఏర్పడి అనేక సమస్యలతో పాటు మహిలలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగానూ, సంపూర్ణ మద్యపాన నిషేధ అమలుకుగానూ పోరాటాలకు పూనుకున్నారు. గుడుంబాను అమ్మకూడదంటూ 1995 నవంబరు-డిసెంబరు నెలల్లో ఊరంతా తిరిగి ప్రచారం చేసి అమ్మకాలు చేసేవారిని హెచ్చరించారు. అమ్మకాలు సాగించేవారిని దొరకబట్టుతూ గుడుంబాను పారబోయడం, హెచ్చరించడం చేస్తూవచ్చారు. మహిళలను ఎద్దేవాచేసిన పురుషులకు నచ్చచెప్తూ బంద్ చేయించారు. కాలనీ నుండి తెల్ల కల్లు దుకాణాన్ని ఎత్తివేయాలని డిమాండుచేస్తూ ఊరేగింపుగా పోయి హెచ్చరించారు. మహిళల పోరాటాన్ని వ్యతిరేకిస్తూ నీరుగార్చేందుకు సి.పి.ఐ. రివిజనిస్టులు చేసిన ప్రయత్నాన్ని త్రిప్పికొడుతూ పట్టుదలగా సంఘటిత పోరాటం సాగించి 1996 మార్చిలో పట్టణంలో నుండి ఊరి బయటకు కల్లు దుకాణాన్ని ఎత్తివేయించగలిగారు. అదే విధంగా చిన్నబూదె గ్రామంలో కూడా 30 మంది మహిళలతో పాటుగా 100 మంది ప్రజలు కదిలి 1995 అక్టోబరులో తెల్ల కల్లు దుకాణంపై దాడిజరిపి సీసాలను పగులగొట్టి దుకాణాన్ని బంద్‌పెట్టాలని హెచ్చరించారు. తాను బంద్‌పెట్టి మరొక కాంట్రాక్టర్ ద్వారా అమ్మకాలు సాగిస్తున్నందుకు మరొకమారు ప్రజలు హెచ్చరించారు. పోలీసుల సహాయంతో అమ్మకాలు సాగించ ప్రయత్నించడంతో కల్లు గుడిసె దుకాణాన్ని ప్రజలు కాలబెట్టారు. ఫలితంగా అమ్మకాలు నిలిచిపోయాయి. అదే విధంగా బెల్లంపల్లి కల్లుడిపోకు చెందిన కల్లుదుకాణం చిన్నబూదె గ్రామం శివారులోని అంబేద్కర్ నగర్ వద్ద రోడ్డుపైన వుండడంతో కల్లు తాగి మత్తెక్కినవారు దారినపోతున్న జనాలనకు యిబగిందులు కలిగిస్తుండడంతో ఆ దుకాణాన్ని సైతం ఎత్తివేయించాలని చిన్నబూదె గ్రామాభివృద్ధి కమిటీని మహిళలు డిమాండుచేశారు. దుకాణాన్ని కాంట్రాక్టరు ఎత్తివేయనందుకు ఆగ్రహిస్తూ 50 మంది మహిళలతో పాటు 300 మంది ప్రజలు 1996 జనవరిలో గ్రామాభివృద్ధి కమిటీ నాయకత్వంలో కదిలి దుకాణంపై దాడిచేసి సీసాలను పగులగొట్టి హెచ్చరించడంతో దుకాణాన్ని కాంట్రాక్టరు

మూసివేయక తప్పలేదు. ప్రజల ప్రతిఘటనను తట్టుకోలేక మూసివేసుకున్న దుకాణాలను తిరిగి తెరిచేందుకు గ్రామాభివృద్ధి కమిటీ వారితో కాంట్రాక్టరు మంతనాలు సాగించడంతో గ్రామాభివృద్ధి కమిటీని సైతం మహిళలు హెచ్చరించారు.

అదే విధంగా రాళ్ళపేట గ్రామంలో 300 మంది మహిళలు కలిసి మహిళా సమాఖ్యను ఏర్పాటుచేసుకుని గ్రామ సమస్యలు, మహిళల సమస్యలతో పాటుగా మద్యపాన నిషేధం కోసం పోరాడపూనుకున్నారు. ఇందులో భాగంగా సంఘంలోని మహిళలందరూ కలిసి గ్రామంలో గుడుంబా పెట్టి తెచ్చి అమ్మేవారిని బంద్ పెట్టాలని మొదట కోరుతూవచ్చారు. అయినా వినకపోయేసరికి హెచ్చరికలతో పాటు గుడుంబా కుండలను, డబాగిలను పగులగొట్టి వచ్చారు. ఓ.పి.డి.ఆర్. పేరుతో చెలామణి కాబడుతున్న కొందరు గుడుంబా అమ్మకందార్లకు మద్దత్తునిస్తూ మహిళాసంఘ నాయకులపైకి గుడుంబా వ్యాపారుల్ని రెచ్చగొట్ట పూనుకోగా మహిళా పోరాటానికి అంతగా సి.కా.స. నిలవడంతో గుడుంబా అమ్మకందార్ల దౌర్జన్యాలు, ఓ.పి.డి.ఆర్. అక్రమాలు ఆగిపోయాయి. బెల్లంపల్లి పట్టణంలోని 9వ వార్డు ప్రజానీకం సైతం తమ బస్తీలో గల కల్లు దుకాణాన్ని ఎత్తివేయాలనే డిమాండుతో మున్సిపల్ కమీషనర్‌కు, ఎక్సయిజ్‌వారికి, పోలీసులకు, కల్లు కాంట్రాక్టరుకు విజ్ఞప్తి చేస్తూ గడువు పెటిట ఫలితం లేకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం, ప్రజల నుండి పెద్దయెత్తున మద్దత్తు రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో దుకాణాన్ని ఎత్తివేయక తప్పలేదు. అదే విధంగా శ్రీరాంపూర్ ఏరియా ముదిగుంట గ్రామంలో గల కల్తీ సాగించే తెల్ల కల్లు గోదాము ఎత్తివేత కోసం 30 మంది మహిళలు, 30 మంది పురుషులు కదిలి ఆందోళన జరిపారు. రైతుల సమస్యలపై 1995 ఆగస్టులో జరిగిన పోరాటవారం సందర్భంగా మండల కేంద్రానికి కదిలిన 1000 మంది ప్రజలలో 50 మంది వరకు మహిళలు కూడా కదిలారు.

## పోలీసులనెదిరించి అరెస్టుచేయబడ్డవారిని బేషరతుగా విడిపించుకున్న మహిళలు

గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గ్రామాలపై పెద్దయెత్తున దాడులు సాగిస్తూ భయాందోళనల్ని సృష్టిస్తూవచ్చిన పోలీసులు నిజామాబాద్ జిల్లా భీంగల్ ఏరియా రహత్‌నగర్ గ్రామంపై దాడిజరిపి గ్రామ యువకులందరినీ చితకబాది కొంతమందిని అరెస్టుచేసి తీసుకుపోతున్న దాదాపు 30 మందితో కూడిన పోలీసు బ్యాచ్‌ను గ్రామంలోని 25 మంది మహిళలు చుట్టుముట్టి అక్రమ అరెస్టుల్ని వ్యతిరేకిస్తూ పోలీసుల్ని నిలదీశారు. ధైర్యంగా వుండి పట్టుదలతో ఎదిరిస్తున్న మహిళల్ని చూసి తప్పనిసరి పరిస్థితుల్లో అరెస్టుచేసినవారిని తిరిగి విడిచిపెట్టి వెళ్ళిపోయారు.

అదే విధంగా నిజామాబాద్ జిల్లా కామారెడ్డి ఏరియా మాచారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో పోలీసులు గ్రామ యువకుల్ని అక్రమంగా అరెస్టుచేయడాన్ని వ్యతిరేకిస్తూ అరెస్టుచేసినవారిని బేషరతుగా విడిచిపెట్టాలని డిమాండుచేస్తూ గ్రామంలోని దాదాపు 40 మంది మహిళలు పోలీసుల్ని చుట్టుముట్టి నిలదీయడంతో అరెస్టుచేసినవారిని విడిచిపెట్టి వెళ్ళిపోయారు.

కామారెడ్డి ఏరియా కొండాపూర్‌లో పీపుల్స్‌వార్ పార్టీ దళ నాయకురాలు సనీత వుందన్న కారణంతో 1996 జూలై మొదటి వారంలో పోలీసులు గ్రామంపై దాడిచేసి ప్రజల్ని విపరీతంగా కొట్టారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించారు. మహిళలపై చేయిచేసుకున్నారు. పోలీసుల చర్యల్ని సహించలేక ఏమైనాసరేనంటూ తెగించిన మహిళలు దాదాపు 200 మంది కలిసికట్టుగా పోలీసులపై విరుచుకుపడి ఆగ్రహావేశాలతో నిలదీశారు. తిరగబడ్డ మహిళాశక్తిని తట్టుకోలేక తాము చేసింది తప్పేనని పోలీసులు మహిళలను ప్రాధేయపడి క్షమాపణ చెప్పుకున్నారు. మరొకమారు యిలాంటి అరాచకాలకు పాల్పడితే తగిన బుద్ధి చెపుతామని పోలీసుల్ని హెచ్చరించారు. మహిళల ప్రతిఘటనకు భయపడి పోలీసులు గ్రామాన్ని వదిలి వెళ్ళిపోయారు.

## విద్యుత్ అధికార్లను నిలదీసిన ప్రజానీకం

నిజామాబాద్ : సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో జూన్ 15న విద్యుత్ బకాయిలు వసూలుచేయడానికి వచ్చిన అధికారులు కరెంటు బిల్లు చెల్లించకుంటే కనెక్షన్లు తొలగిస్తామని బెదిరించగా 300 మంది ప్రజలు జమ అయ్యి కరెంటు కోత విధిస్తూ రైతులకు నష్టంచేస్తూ ప్రభుత్వం మారినప్పుడల్లా యిష్టం వచ్చినంత పన్ను వసూలుచేయడం ఏంనీతి? అని ప్రశ్నించారు. పెద్దపెద్ద ఫ్యాక్టరీలవాళ్ళు లక్షల బకాయిలు వున్నా ఏమనకుండా మమ్మల్ని బెదిరిస్తున్నారంటూ ప్రశ్నించి కనెక్షన్ పీకేస్తే ఊరుకోం అని హెచ్చరించడంతో తోకముడిచారు.

**ఆదిలాబాద్ :** విద్యుత్ కోతతో పంటలు నష్టపోయిన రైతులు బాధతో వుండే అక్రమ కనెక్షన్లు పీకేస్తాం అంటూ కరెంటు అధికారులు రావడంతో నీలాయిపేట, అనంతపేట, ఎల్లారెడ్డిపేట, తాండ్ర, నిర్మల్ గ్రామాలకు చెందిన దాదాపు 500 మంది ప్రజలు అధికారుల్ని దళం సమక్షంలో నిలదీసి ప్రశ్నించారు. మరోసారి గ్రామాలపై దాడులకు వస్తే బాగుండదని హెచ్చరించడంతో అధికారులు క్షమాపణ చెప్పి వెనుదిరిగారు.

## నిర్బంధాన్ని ప్రతిఘటిస్తున్న ప్రజలు

**నిజామాబాద్ :** కామారెడ్డి ఏరియాలోని కొండాపూర్-తూంపెల్లి నిషేదాన్ని పురస్కరించుకుని 60, 70 మంది పోలీసులతో స్కూల్లో క్యాంపు వేశారు. గ్రామ ప్రజలు క్యాంపువద్దకు వెళ్ళి మీ

క్యాంపు మూలంగా మా పిల్లల చదువు పాడైపోతుందని, స్త్రీలు స్వేచ్ఛగా తిరగడానికి భయపడుతున్నారని క్యాంపు తీసేయాలని గొడవచేశారు. పై నుండి ఆదేశాలు రానిదే వెళ్ళం అని పోలీసులు చెప్పడంతో యీ రెండు గ్రామాల ప్రజలు కలెక్టరు వద్దకు వెళ్ళి మాట్లాడారు. గ్రామంలో పోలీసులకు సామాను దొరకకపోవడం, ప్రజల సహకారం లేకపోవడం, గ్రామ అడవి మధ్యలో వుండడంతో నాలుగైదు రోజులలో క్యాంపు ఎత్తివేశారు.

ఎన్నికలు మూడు నాలుగు రోజులు వుందనగా కొలప్యాక్ గ్రామ మాజీ మిలిటెంట్లను కొందరు ప్రజల్ని జక్రాన్‌పల్లి పోలీసులు అరెస్టుచేయగా, ఆ గ్రామ ప్రజలు 7వ నెంబరు రోడ్డుపై గంటసేపు రాస్తారోకో జరిపి విడిపించుకున్నారు.

జూన్ 24న దళం ఆచూకీకోసం పంచల నడ్కుడ గ్రామాన్ని దిగగింధనం చేసి సోదాచేయగా ఒక టైలర్ వద్ద బ్యానర్ దొరకడంతో అరెస్టుచేశారు. గ్రామ ప్రజలంతా స్టేషన్‌కు వెళ్ళి బ్యానర్ దొరికినంత మాత్రాన అరెస్టుచేయాల్సిన అవసరమేముందని పోలీసులను నిలదీసి అతనిని విడిపించుపోయారు.

జూన్ 20 దర్పల్లి మండలం చల్లగరిగె, దుబాగిక గ్రామాలపై పోలీసులు దాడిచేసి సంఘ నాయకుల ఆచూకీ కోసం ప్రజల్ని విపరీతంగా కొట్టారు. ముత్యమ్మ అనే మహిళతో అసభ్యంగా ప్రవర్తించడంతో ఆ అక్క 'మీకు అక్కచెల్లెండ్లు లేరా బాడుకావ్' అని తిట్టింది. లక్ష్మీ అనే మహిళతో గూడా అలాగే ప్రవర్తించడంతో మహిళలు కోపోద్రిక్తులయ్యారు. మరో ముగ్గురు యువకుల్ని అరెస్టుచేసి తీసుకువెళుతుండగా మహిళలు కోపోద్రేకంతో పోలీసులపైకి దూసుకుపోయారు. పోలీసు కాల్పులు చేస్తాం అన్నప్పటికి బెదరకపోవడంతో ముగ్గురు యువకుల్ని వదిలి వెళ్ళిపోయారు.

## ప్రజా వ్యతిరేకులకు శిక్షలు

**ఆదిలాబాద్ జిల్లా :** జైపూర్ మండలం భీమారం గ్రామానికి చెందిన అవుడం మల్లయ్య ప్రజలు ఆక్రమించిన భూస్వాముల మామిడి తోటలను గత రెండు సం॥లుగా లీజుకు తీసుకుంటూ పోలీసుల అండతో మామిడి కాయలు కోసుకుపోయేవాడు. తోటల ఆక్రమణలోపాల్గొన్న ప్రజలను అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపించాడు. ప్రజల మాటను పెడచెవినబెట్టి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందుకు వాడిని మార్చి 26న ఖతంచేసి పీడ వదిలించుకున్నారు.

కోటపెల్లి మండలం షిర్డి గ్రామానికి చెందిన భూస్వామి మండల మాజీ ఉపాధ్యక్షుడు (తెలుగుదేశం) చైత భాస్కర్ ప్రజల మధ్య ఘర్షణలు సృష్టిస్తూ పోలీస్‌స్టేషన్‌లో పైరవీచేస్తూ వేల రూపాయలు లంచం తీసుకునేవాడు. సంఘ నాయకుల్ని లొంగదీసుకుని, దళం సమాచారం పోలీసులకు చేరవేసేవాడు. అన్నారంలో 40 మందిని, ఎదలబందలో ఐదుగురిని, శిర్షలో ఐదుగురిని, రొయ్యలపల్లిలో నలుగురిని అరెస్టుచేయించాడు. గతంలో దేహశుద్ధిచేసినా మారకపోవడంతో ఏప్రిల్ 11న ఖతంచేశారు.

## ఆసిఫాబాద్ జైలర్ ఖయ్యూం ఖతం

జైలును ఒక కాన్సంట్రేషన్ క్యాంపుగా మార్చి విప్లవపార్టీల కార్యకర్తల్ని, సాధారణ ఖైదీల్ని శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. గతంలో మన పార్టీ కార్యకర్తలైన ముల్కు, ఎర్మ సీతారాంలు జైలుకు వస్తే ఎటువంటి వైద్య సదుపాయం అందించ కుండా మరింత హింసిస్తూ వాళ్ళ మరణానికి కారణమయ్యాడు. దీనితోప్రజల అభిప్రాయం మేరకు వీడిని ఖతం చేశారు.

## ఇన్‌ఫార్మర్ ఖతం

చెల్వాడ (మహారాష్ట్ర) గ్రామస్థుడైన నిట్టూరి ఇస్తారి, దళం కదలికలను, సంఘసభ్యుల పేర్లను సేకరించి పోలీసులకు చేరవేస్తుండేవాడు. అక్కడ ప్రజల ఆగ్రహానికి గురై వుండలేక ఆదిలాబాద్ జిల్లా సలుగుపెల్లి గ్రామానికి వచ్చివున్నాడు. దండకారణ్య కమిటీ నిర్ణయంమేరకు కాల్చిచంపారు.

నిజామాబాద్ జిల్లా సదాశివనగర్ మండలంలోని కల్వరాత గ్రామానికి చెందిన పాశపు నర్సయ్య పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తూ దళం సమాచారాన్ని, సంఘసభ్యుల సమాచారాన్ని చేరవేయడమే కాకుండా మిలిటెంట్లయిన కామ్రేడ్స్ మామిండ్ల రాజన్న, క్యామలింగు ఎన్‌కౌంటర్‌కు కారకుడైనాడు. 1989లో కల్వరాత ప్రజలపై పోలీసులు జరిపిన కల్పాలపై న్యాయవిచారణ సందర్భంగా పోలీసులపక్షం వహించాడు. గతంలో దేహశుద్ధి చేసినా మారకపోవడంతో 19.7.1996న కాల్చిచంపారు.

## హోంగార్డులు ప్రజల చేతుల్లో ఖతం

వరంగల్ జిల్లా ధర్మసాగర్ పోలీసు స్టేషన్‌లోని హోంగార్డు మల్లయ్య మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ సంఘం, సానుభూతిపరుల, దళాల సమాచారం సేకరించి పై అధికారులకు చేరవేసేవాడు. ఏరియా ఉద్యమాన్ని కాపాడుకోవడనాకి సంఘసభ్యుల సహకారంతో ముప్పారం గ్రామానికి వచ్చిన మల్లయ్యను అరెస్టుచేసి విచారించి కాల్చిచంపారు.

ఉత్తర తెలంగాణా ఫారెస్టు డివిజన్ పస్రా పోలీసు స్టేషన్ పరిధిలోని కొడిశెల గ్రామానికి చెందిన జోగయ్య పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తూ, పెట్రోలింగు చేస్తున్న ఎస్.ఎస్.ఎఫ్. బలగాలకు గైడ్‌గా పనిచేసేవాడు. 1994లో వాడు యిచ్చిన సమాచారంతో ఒడ్డుగూడెం వద్ద మన దళానికి పోలీసులకు కాల్పులు జరిగాయి. తర్వాత కొత్తగూడ మండలంలో హోంగార్డుగా పనిచేస్తూ గ్రామాలు తిరిగి సమాచారం సేకరించేవాడు. పెగడపెల్లి గ్రామానికి పెళ్ళికి హాజరైన జోగయ్యను మిలిటెంట్ల బ్యాచ్ అరెస్టుచేసి దళంతో కలిసి కోమట్లగూడెం వద్ద కాల్చిచంపారు. ❑

# ప్రపంచబ్యాంకు ప్రయోజనాలకు అనుగుణ్యంగా రూపుదిద్దుకున్న రాష్ట్రబడ్జెట్

''సామాజిక విప్లవానికి నాందిపలికే వినూత్న బడ్జెట్''గా వర్ణిస్తూ, 1997-98 ''పన్ను''ల్లేని బడ్జెట్‌ను ఫిబ్రవరి 15న అసెంబ్లీలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రపంచబ్యాంకు ప్రత్యక్ష పర్యవేక్షణలో తెలుగుదేశం ప్రతిపాదించిన రెండవ బడ్జెట్ యిది. బడ్జెట్ అంటే ఆ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక కార్యకలాపాల సమీక్ష కాబట్టి, ఆ సమయంలోనే ప్రత్యక్ష, పరోక్ష పన్నులు వేస్తే, ఆర్థిక వ్యవస్థ లొసుగులు స్పష్టంగా అర్థమై, సంవత్సరాల తరబడి బడ్జెట్ అంటే పన్నులు వడ్డించడం, ధరలు పెరగడం అనే అనుభవాన్ని చవిచూస్తున్న ప్రజలను మభ్యపెట్టడానికి పన్నుల రహిత బడ్జెట్లను ప్రవేశపెడుతున్నాడు. బడ్జెట్‌కు ముందుగానీ, వెనకగానీ పన్నుల్ని, ధరల్ని పెంచే మోసపూరిత పద్ధతిని ప్రపంచబ్యాంకు 'ఉచిత' సలహా మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంతకాలంగా అనుసరిస్తున్నాయి.

రాష్ట్ర బడ్జెట్‌ను 562 కోట్ల రూపాయల లోటుతో రూపొందించారు. వాస్తవానికి యీ లోటు 1100 కోట్ల రూపాయల వరకు వుంటుందని అంచనా. గత బడ్జెట్‌కు ముందు 2,305 కోట్ల రూపాయలకు పైగా ప్రజలపై పన్నుల భారం వేసిన ప్రభుత్వం 227 కోట్ల రూపాయల లోటుతో 1995-96 బడ్జెట్ ప్రవేశపెట్టింది. బడ్జెట్ అంటేనే ''తీరని లోటు'' అనే విధంగా అర్థం మారిపోయింది. చౌకధర బియ్యం ధర కేజీ 2 రూ॥ల నుండి 3.50 వరకు పెంచడం; వ్యవసాయదారులకు సరఫరా చేసే విద్యుత్ రేటు యూనిట్‌కు 3 పైసల నుండి 17 పైసలకు పెంచడం, హార్స్‌పవర్‌కు 50 రూ॥లు వున్న విద్యుత్ చార్జీలు హార్స్‌పవర్‌కు 250 రూ॥ల వరకు, 3 హార్స్‌పవర్ మోటారు బావులకు 350 రూ॥లకు పెంచి యీ బడ్జెట్‌లో పన్నులు కానరాకుండా చూసుకుంది.

ఆదాయ వనరుల సమీకరణ, వ్యయాలలో తన వర్గస్వభావం రీత్యానే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల పక్షాన నిలిచే నిర్దిష్ట విధానం లేదు. 1997-98లో ప్రణాళికేతర పద్దుల కింద 13,097 కోట్ల రూ॥లు, రాష్ట్ర ప్రణాళిక పద్దుల కింద 3,809.60 కోట్ల రూ॥లను ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాశ్వత ఆధార వనరులను సమకూర్చే పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో వ్యయాన్ని పెంచకుండా, ప్రణాళికేతర వ్యయం అంటే అప్పులకు వడ్డీల చెల్లింపూ, పరిపాలనా వ్యయం. ప్రజా ఉద్యమాలపై అప్రకటిత యుద్ధం చేసేందుకు ప్రభుత్వ బలగాలకి సమకూర్చే హద్దూపద్దూలేని కేటాయింపులూ మొదలగు రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయిస్తున్నారు. ఒకవైపు పారిశ్రామిక రంగానికి, సినిమా రంగానికి కలిపి 566 కోట్ల రూపాయల్ని ప్రభుత్వం వివిధ రూపాలలో సబ్సిడీగా యిస్తోంది. మరోవైపు ప్రభుత్వ వ్యయంలో 80 శాతం ఉద్యోగుల జీతభత్యాలకు ఖర్చవుతూందనీ, యిది లోటును పెంచుతుందని ఆరోపిస్తూ ప్రపంచబ్యాంకు నివేదిక తప్పుడు లెక్కల్ని ప్రచారం చేస్తూంది. వాస్తవంలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో అత్యధికంగా మంత్రుల, గవర్నర్ల, అధికార్లకు ఖర్చవుతున్న విషయం అందరికీ తెలిసినదే. ప్రభుత్వ పథకాల ప్రచారానికి కూడా కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. ఉన్నతాధికారులూ, రాజకీయ నాయకులూ ఆఖరికి జడ్జీలుకూడా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దిగమింగిన కుంభకోణాలు (ఏలేరు స్కామ్ లాంటివి) నిత్యావార్తలవుతున్నాయి. నికర రాష్ట్రోత్పత్తి (GSDP) ప్రతి సంవత్సరం పెరుగుతూవుంటే, రెవిన్యూ ఆదాయాలు, భూమిశిస్తు వసూలు ప్రతి సంవత్సరం తగ్గిపోతున్నాయి. అమ్మకంపన్ను 6,000 కోట్ల రూ॥ల వరకు రావాల్సివుండగా, గత సం॥ 3,000 కోట్ల రూ॥లే వసూలయ్యాయి. దాంతో ప్రతిసారి లోటు పెరగడం, దాన్ని పూడ్చుకోడానికి మరిన్ని పన్నులు వేయడంపైనా, స్వదేశీ, విదేశీ అప్పులపైనా ఆధారపడడంతో, ఆర్థికస్థితి మరింత దిగజారుతున్నది. 1991-92 నాటికి 9,388 కోట్ల రూ॥లు వున్న అప్పు 1995-96 నాటికి 17,696 కోట్లకు చేరుకున్నది. కేవలం నాలుగు సం॥లలో 8,308 కోట్ల రూ॥లు అప్పు చేయాల్సివచ్చింది. 1991-92లో 695 కోట్ల రూ॥ల వడ్డీచెల్లింపులు - నాలుగు సం॥లలో అంటే 1995-96 నాటికి అప్పుల్లో ప్రతి వంద రూ॥లలో74.95 రూ॥లు పాత బాకీ కింద, వడ్డీలకు పోయి కేవలం 20.05 రూ॥లు మాత్రమే ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నది. అదీకాక, మరో 8 వేల కోట్ల రూ॥ల రుణం ప్రపంచబ్యాంకు నుండి సేకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచబ్యాంకు ఆజ్ఞలను శిరసావహించే విధంగా రాష్ట్ర అవసరాలను, ప్రజల ఆకాంక్షలను సమాధికట్టే కార్యక్రమాన్ని యీ ప్రభుత్వం చేపడుతున్నది. శాశ్వత వనరుల్ని సృష్టించి, స్థిరమైన ఆదాయ మార్గాలను అన్వేషించకుండా, ప్రభుత్వ దుర్వ్యయాన్ని అరికట్టకుండా రాష్ట్ర బడ్జెట్‌ను కొల్లగొట్టే రాజకీయ నాయకులకు, కాంట్రాక్టర్లకు పగ్గాలు వేయకుండా పన్నుల పెంపు, బస్సు ఛార్జీల పెంపు ద్వారా మాత్రమే లోటును పూడ్చుకోవాలని ప్రయత్నిస్తున్నందువల్ల ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతినిపోతున్నాయి. రాష్ట్రాన్ని జపాన్‌గానూ, దక్షిణ కొరియాగానూ మారుస్తానని ప్రగల్భాలు పలికే చంద్రబాబు నాయుడు, సోమాలియాగానో, ఇథియోపియాగానో మార్చడం తథ్యం.

## సంక్షేమం, సబ్సిడీ, మద్యనిషేధంల అదృశ్యం

నేటి తాజా బడ్జెటులో 'జన్మభూమి' పథకానికి నిధులు కేటాయించడం తప్ప, మిగతావన్నీ గతంలో వాటి కొనసాగింపే. మహిళలు, యువకులకు కొత్త పథకాలంటూ పాత పథకాలను

కలిపేసుకుని గత ఏడాది 150 కోట్ల రూ॥లు ఖర్చుపెడతామని అట్టహాసంగా ప్రకటించిన ప్రభుత్వం, ఒక కోటి రూ॥లు కూడా ఖర్చుపెట్టలేదు. గత ఒకటిన్నర దశాబ్దాలుగా కొనసాగుతున్న సబ్సిడీబియ్యం పథకం, జనతా వస్త్రాలు, రిక్షా తొక్కే-వారికి ఉచిత వస్త్రాల పంపిణీ, వితంతు వృద్ధుల పెన్షన్‌ల సంక్షేమ పథకాలు, కేటాయింపులు అన్నీ మాయమవుతున్నాయి. గత కొద్ది సం॥లుగా పోరాడి సాధించుకున్న మద్యనిషేధాన్ని కూడా సడలించింది. 1996-97లో ప్రధాన రంగాలకు కేటాయించినది 2,209.96 కోట్లు కాగా, దాంట్లో 1970.75 కోట్ల రూ॥లని మాత్రమే ఖర్చుపెట్టి 10.8 శాతం కోత విధించింది. ఈ కోత ముఖ్యంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలోనే అవడంతో, ప్రజలకు ఎంత ద్రోహంచేశారో అర్థంచేసుకోవచ్చు. కోట్లాది రూ॥లు సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం యిస్తున్న నిధులకు మాచింగ్ గ్రాంట్ యివ్వకపోవడం వలన రాష్ట్ర ప్రజలకు ఆయా పథకాలు ఉపయోగపడకుండా పోతున్నాయి.

ఆహార సబ్సిడీ వలన 1,143 కోట్లు, విద్యుత్తు సబ్సిడీ వలన 1,350 కోట్ల రూ॥లు ప్రభుత్వం నష్టపోవాల్సివస్తోందని తప్పుడు లెక్క-లు ప్రచారంచేసి, బడ్జెట్‌లో వాటి ఊసే ఎత్తలేదు. ఈ మౌనం ప్రజలపై పడబోయే పెనుభారానికి సంకేతంగా అర్థంచేసుకోవాలి. ఆహార సబ్సిడీ ద్వారా ప్రభుత్వం 70 శాతం మంది ప్రజానీకానికి అనవసరంగా సహాయంచేస్తోందనీ, దాన్ని 30 శాతానికి తగ్గించాలని ప్రపంచబ్యాంకు యిచ్చిన సలహాల్ని 'బహుళ ప్రయోజన కార్డుల' వ్యవహారం ద్వారా ప్రభుత్వం అమలుపరుస్తోంది. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువనున్నవారు 40 శాతం మంది అంటే 3 కోట్ల మంది వుంటే, యీ పథకం అనేక అవకతవకలతో ఒక కోటి మందికి మాత్రమే వాస్తవంలో అందుబాటులో వుంది. అలాంటిది యింకా కుదించడం ప్రజలకు ద్రోహం చేయడమే. అదేవిధంగా విద్యుత్తు సబ్సిడీకి 450 కోట్ల రూ॥లను వాస్తవంలో యిస్తుంటే, మూడు రెట్లు పెంచి 13,500 కోట్ల రూ॥లు యిస్తున్నట్లు ప్రజల్లో ప్రచారం చేస్తోంది. రోజులు 9 గంటలు కరెంటు అందడం గగనమైపోతుండగా, లో-వోల్టేజి సమస్యలతో రైతాంగం విలవిల్లాడి పోతుంది. మెదక్‌లో యి,దుకుగాను ఒక రైతు ఆత్మహత్య చేసుకోగా ఇంకొక రైతు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. నీళ్లందక పంటలు దెబగితినిపోతున్నాయి. ఇప్పటికే మోయలేని భారంగా వున్న కరెంటు యూనిట్‌కు సగటున 22 పైసల చొప్పున పెరిగిన ఛార్జీలు రైతుకు పెనుభారం అయినాయి. సక్రమమైన విద్యుత్తు సరఫరా, ఉత్పత్తిలో జరిగే నష్టాన్ని, ఉన్నతాధికార యంత్రాంగం యొక్క- అవినీతిని, పారిశ్రామికవేత్తలు ఎగవేస్తున్న కోట్ల రూ॥ల విద్యుత్తు బిల్లులు వగైరాలని పరిష్క-రించగలిగితే విద్యుత్‌బోర్డుకు లాభాలే వస్తాయి. విద్యుత్ సబ్సిడీని నష్టంగా చూపి, ప్రపంచబ్యాంకు సలహా మేరకు ప్రైవేటుపరం చేయడం వలన, యూనిట్‌కు 4 రూ॥లకు తక్కు-వ లేకుండా వుండే రేటు రైతాంగం కట్టలేక వ్యవసాయరంగం దెబగితినిపోతుంది. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థే దెబగితింటుంది.

## సామాజిక సేవలు, అభివృద్ధి రంగాల్ని నిర్లక్ష్యంచేసిన బడ్జెట్

అనుత్పాదకమైన, కేవలం రాజకీయ ప్రచారానికి మాత్రమే పరిమితమైన బూటకపు ''జన్మభూమి'' పథకానికి 200 కోట్లు కేటాయించి, ఆర్థిక వ్యవస్థ వెన్నెముకైన వ్యవసాయ రంగానికి కేవలం 128.74 కోట్ల రూ॥లను మాత్రమే కేటాయించడం దారుణమైన విషయం. ప్రభుత్వం గత సం॥ నీటితీరువా పన్ను, వ్యవసాయ స్లాబ్‌రేటు పెంపుచేసి రైతాంగాన్ని దెబగితీసింది. పెంచిన నీటితీరువాకు, విద్యుత్తు చార్జీల పెంపుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించిన రైతాంగాన్ని ప్రభుత్వం అనేక విధాలుగా వేధించింది. కాల్దరిలో కాల్పులు జరిపి యిద్దరు రైతులను పొట్టనబెట్టుకుంది. గ్రామీణ జనాభాకి అత్యధిక పనిదినాలు కల్పించి, వారు స్వయంపోషకం అయ్యే దున్నేవారికే భూమి ప్రాతిపదికపై భూస్వాముల భూముల పంపకాన్ని అమలు చేయకుండా యీ ప్రభుత్వాలు మరుగునపడేశాయి.

భూసంస్క-రణ తతంగంలో వేలాది ఎకరాల్ని పంచామని ప్రచారం తప్ప, వాటి సాగుకు పరపతి, పెట్టుబడి నీటి వసతి వగైరాల్ని కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం వలన యిది తిరిగి భూములు భూస్వాములకే దక్కా-యి. పారిశ్రామిక వేత్తలు, పెద్ద భూస్వాములు వేల ఎకరాలను సేకరించడానికి అనువుగా భూచట్టాలను సవరిస్తున్నారు. అందుకనే బడ్జెట్ ప్రతిపాదనలను భూసంస్క-రణ గురించి కనీస ప్రస్తావన లేదు. గ్రామాలలో భూసమస్యను పరిష్క-రిస్తూ, ముందుకు వెళ్తున్న విప్లవోద్యమాన్ని అణచేందుకు కోట్ల రూపాయల్ని వెచ్చిస్తూ, రైతాంగాన్ని నెత్తురుటేరుల్లో ముంచెత్తుతున్నారు.

రాష్ట్రంలో సాగుచేస్తున్న భూమి 292 లక్షల ఎకరాలు వుంటే, 1/3 వంతుకు కూడా నీటి వనరులు లేవు. మిగిలిన భూమి కేవలం వర్షాకాలంలో మాత్రమే సాగుచేసే పరిస్థితి వుంది. సరిగా నిధులు కేటాయించక, పునాదిరాళ్ళలోనో, కాగితాలలోనో కొంత పని జరిగిన ప్రాజెక్టుల నిర్మాణం సకాలంలో పూర్తిచేయకపోవడం వలన నీటిపారుదల దెబగితినిపోయింది. మన రాష్ట్రంలో ప్రాజెక్టులను భర్తీచేయడానికి సం॥కి 8,150 కోట్ల రూపాయలు పైగా ఖర్చవుతాయని అంచనా. ఈ బడ్జెట్‌లో శ్రీరాంసాగర్‌కు 106 కోట్లు, శ్రీశైలం ప్రాజెక్టు కాల్వకు 83 కోట్ల రూ॥లను ప్రకటించి, చాలా ప్రాజెక్టులకు తగినన్ని నిధుల్ని విడుదల చేస్తామని మాత్రమే ప్రకటించడం సిగ్గుచేటు. గతం నుండి నీటిపారుదలకు, మౌలిక రంగాలకు కేటాయింపులు గణనీయంగా తగ్గిపోయింది.

విద్య, వైద్యం, గృహవసతి, గనులు, పరిశ్రమలు మొదలగు ప్రధాన రంగాలకి కేటాయింపు నామమాత్రమే. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో పబ్లిక్‌రంగ పరిశ్రమల్లో ప్రభుత్వ పెట్టుబడి 1942.62

# వర్గపోరాటాన్ని తీవ్రతరంచేస్తూ ముమ్ముందుకు సాగుతున్న దక్షిణకోస్తా, రాయలసీమ రైతాంగ పోరాటాలు

దక్షిణ కోస్తా, రాయలసీమ ఉమ్మడి రీజియన్‌లో వర్గపోరాటాన్ని మరింతగా తీవ్రతరంచేసే ప్రజాపోరాటాలు పెల్లుబుకుతున్నాయి. దశాబ్దాల అనుభవాలకు నూతన ఆచరణ పాఠాలను జతచేసి వివిధ కమిటీలు, ప్రజాసంఘాలు సాయుధ రైతాంగ దళాలు రీజియన్‌వ్యాప్తంగా పలు రకాల పోరాటాల ద్వారా ప్రజలను సమీకరిస్తున్నాయి. సంఘబలాన్ని, సంఘటితశక్తిని చవిచూసిన ప్రజలు ఆయా జిల్లాల్లో, ప్రాంతాల్లో వందలాది ఎకరాల భూ ఆక్రమణలను, కూలీరేట్ల పెంపుదలను, గిట్టుబాటు ధరలకై పోరాటాలను చేపట్టి విజాయలు సాధిస్తున్నారు. దళితులపై దాడికి నిరసనలు, మహిళల సమస్యల పరిష్కారానికై తీవ్ర యత్నాలు, విద్యార్థి పోరాటాలు ఉమ్మడి రీజియన్‌లో కొత్తపుంతలు తొక్కుతున్నాయి. ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై ‘నిరసనవారం’లో భాగంగా ప్రజలు పెద్దయెత్తున ధర్నాలు చేస్తున్నారు. పాలకవర్గాల దోపిడీ ‘జన్మభూమి’ కార్యక్రమాలను బహిష్కరించే బాట చేపట్టి విప్లవకర శ్రమదానాలతో సమస్యలను ఉమ్మడిగా పరిష్కరించుకునే శ్రమజీవన సంస్కృతికి ప్రజలు ఇపుడిపుడే బీజాలు వేస్తున్నారు. వర్క్‌డేలు తదితర కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలే పోషించి శ్రమఫలితాలను విరాళాలుగా అందించే పద్ధతులు మొదలయినాయి. ప్రజల తలలో నాలుకలాగా సాయుధ రైతాంగ దళాలు, సంఘాలూ అప్రమత్తంతో వుండి ప్రజావిముక్తికి నూతన పథకాలు రచిస్తున్నాయి. పెత్తందార్ల ఆధిపత్య దుర్మార్గాలను ఒక్కటొక్కటిగా బద్దలుకొడుతూ ప్రజల మధ్య ప్రజా పంచాయితీలు విప్లవకర ఐక్యతకు దోహపడుతున్నాయి.

## భూ ఆక్రమణ పోరాటాలు

### అనంతపురం జిల్లా

జిల్లాలోని పలు మండలాల్లో ప్రజలు రైతుకూలీ సంఘాల నాయకత్వంలో ఎర్రజెండాలతో ఊరేగింపుగా పోయి ముంపు భూములు, మాన్యంభూములు, అటవీ భూములను పెద్దయెత్తున ఆక్రమించుకుంటున్నారు. పెన్న అహోబిలం ఏరియాలోని ఉరవకొండ మండలం మైలారంపల్లెలో 50 ఎకరాల చేను, 10 ఎకరాల తోటతో కూడిన ముంపుభూమిని; కౌంకుట్లలో 68 ఎకరాల చేనును; రాసిపల్లెలో 5 ఎకరాల చేనును, 6 ఎకరాల మాన్యంభూమిని; షేక్‌సానిపల్లెలో 60 ఎకరాల మాన్యంభూమిని; వై.రాంపురంలో 5 ఎకరాల ముంపుభూమిని, 40 ఎకరాల మాన్యంభూమిని; మోపిడిలో 44 ఎకరాల మాన్యంభూమిని ప్రజలు ఆక్రమించారు. కూడేరు మండలం మరుట్ల 3వ కాలనీలో 410 ఎకరాల ముంపును; చోళసముద్రంలో 70 ఎకరాల ముంపుచేనును; కలగట్లలో 16 ఎకరాల ముంపుచేనును; మరుట్ల 2వ కాలనీలో 16 ఎకరాల మాన్యం, 20 ఎకరాల పోరంబోకు, 40 ఎకరాల అటవీ భూములను స్వాధీనపర్చుకున్నారు. గార్లదిన్నె మండలం కొత్తపల్లె గ్రామంలో 30 ఎకరాల శివాయిజమా చేను, 70 ఎకరాల మాన్యం తోట; కొప్పులకొండలో 25 ఎకరాల శివాయిజమా చేను భూములు ప్రజలపరమైనాయి. రామగిరి దళం ఏరియాలో రామగిరి మండలం రామగిరిలో 330 ఎకరాల ఫారెస్టుభూమిని 116 మంది పంచుకున్నారు. కుంటమద్దిలో 80 కెరాల మాన్యంభూమి (చేను)ని 30 మంది పంచుకోగా, తిమ్మాపురంలో 14 ఎకరాల మాన్యం చేనును ఏడుగురికి పంచిపెట్టారు. పేరూరులో ఐదెకరాల శివాయిజమాను 10 మందికి, 6 ఎకరాల మాన్యంని ఆరుగురికి పంచారు. కొత్తపల్లెలో 15 ఎకరాల శివాయిజమా భూమిని, చెర్లోపల్లెలో 60 ఎకరాలను 30 మందికి పంచిపెట్టారు. కనగానపల్లె మండలం ముక్తాపురంలో 35 ఎకరాల చేనుమాన్యంని 20 మంది, చంద్రచెర్లలో 20 ఎకరాల మ్యానంని 10 మంది, కుర్రపల్లెలో 190 ఎకరాల సీలింగుభూమిని 82 మంది, వేపకుంటలో 35 ఎకరాల ఫారెస్టుభూమిని 35 మంది కైవసం చేసుకున్నారు. మద్దులచెరువులో 60 ఎకరాల శివాయిజమా

---

కోట్ల రూ॥లు ఉంటే, యీ పరిశ్రమలకు అప్పులు 2,403.04 కోట్ల రూ॥లున్నాయి. ఈ పరిశ్రమల్ని దివాలాతీయించడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ పరిశ్రమలు నష్టాలలో నడుస్తున్నాయనే నెపంతో వాటిని కారుచౌకగా ప్రైవేటుపరం చేయడంకోసం ప్రభుత్వం పరిశ్రమలను గురిచేస్తున్నది.

పోలీసులకు ఎంత కేటాయించిందీ ప్రకటించలేదు. ప్రభుత్వం విప్లవోద్యమంపై చేసే యుద్ధానికి పరిమితి లేకుండా నిధుల్ని కేటాయించేందుకు సిద్ధంగా వుంది. అన్ని ఖర్చులపై వంకపెట్టే ప్రపంచబ్యాంకు, యీ ఖర్చును పూర్తిగా సమర్ధిస్తుంది. ‘‘భద్రతాయుతమైన’’ దోపిడీకి, ప్రతిఘటన లేని సామాజిక వాతావరణాన్ని, భయోత్పాతంతో మారణహోమం సృష్టించైనా సరే నెలకొల్పేందుకు ప్రపంచబ్యాంకు ప్రపంచ నలుమూలలా అనేక విధాలా సహాయం చేస్తోంది.

అందువలన ప్రపంచ గుత్తపెట్టుబడి సంస్థల, ప్రయోజనాల కోసం తీసుకోబడే బడ్జెట్‌లను, వాటి అమలుకై అనుసరించే ఫాసిస్టు చర్యల్ని ప్రజల్ని సంఘటితపరచి, మన దేశంలోని అమూల్యమైన సహజ వనరుల్ని, మానవవనరుల్ని కాజేస్తున్న నయా వలస దోపిడీకి వ్యతిరేకంగా విశాల ప్రజారాశుల్ని సన్నద్ధంచేయాలి. ❑

బానకచెర్లలో ప్రజలు ఆక్రమించుకున్న భూస్వాముల భూమిని తిరిగి భూస్వాములు సాగుచేయబోతుంటే అడ్డుకుంటున్న మహిళలు

అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ ఫారం భూమిని ఆక్రమించుకుంటున్న ప్రజలు

భూమిని, 10 ఎకరాల సీలింగుభూమిని 37 మందికి, నరసంపల్లెలో 25 ఎకరాల మాన్యంని 15 మందికి, చగరగుంటలో 160 ఎకరాల మాన్యంని 80 మందికి, పాతపాళెంలో 50 ఎకరాల అటవీభూమిని 8 మందికి పంచిపెట్టారు. కంబదూరు మండలం అచ్చంపల్లెలో 40 ఎకరాల ముంపు, 55 ఎకరాల శివాయిజమాని 44 మంది, చెన్నంపల్లెలో 250 ఎకరాల గోబీడును 90 మంది, నూతిమడుగులో 25 ఎకరాల మాన్యంని 25 మంది కలిసి పంచుకున్నారు. అట్లాగే చిత్రావతి దళం ఏరియా గోరంట్ల మండలం ఎగువపల్లెలో 14 ఎకరాల మాన్యంని ప్రజలు ఆక్రమించారు. రామగిరి దళం ఏరియా గరిమేకుల పల్లెలో 10 ఎకరాల పట్టాభూమి సైతం ప్రజలపరమైంది.

## నల్లమల అటవీ డివిజన్ NFD

కర్నూలుజిల్లా భవనాశి దళం ఏరియాలో యితర విప్లవ ప్రజాసంఘాలతో కలిసి మన ప్రజలు ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి శ్రీశైలం డామ్ ముంపుభూములను స్వాధీనపర్చుకున్నారు. ఇలా మాడుగుల గ్రామంలో 664 ఎకరాల భూమిని సంగ్రహించి దీనిలో 100 ఎకరాలను పేద మధ్యతరగతి రైతులకు, మిగిలినదాన్ని భూమిలేని పేదలకు మనిషికి 3 ఎకరాల చొప్పున పంచారు. ఎర్రమఠంలో 1000 ఎకరాలు, ముసలిమడుగులో 716 ఎకరాల ముంపుభూమి కూడా ప్రజలపరమైంది.

## గుంటూరుజిల్లా

చంద్రవంక ఏరియా అడిగొప్పుల గ్రామంలో 1000 మంది ప్రజలు కదిలి 190 ఎకరాల మాన్యం, 300 ఎకరాల ఫారం భూమిని ఆక్రమించుకున్నారు. నరమాలపాడులో 22 ఎకరాల మాన్యం కూడా ప్రజలపరమైంది. బెల్లంకొండ దళం ఏరియా పాపాయిపాలెంలో 51½ ఎకరాలు, దొడ్లేరులో 170 ఎకరాలు, నందిరాజుపాలెంలో 15 ఎకరాల మాన్యంభూములను, మన్నేసుల్తాన్‌పాలెంలో 110 ఎకరాల అనాధ శరణాలయం ట్రస్ట్ భూమిని భూపోరాటకమిటీలు ఆక్రమించాయి. కోళ్ళూరు, గొల్లపేట పంచాయితీలోని ఐదుమంది పెత్తందార్లకు చెందిన 80 ఎకరాల పట్టాభూమిని, మన్నేసుల్తాన్‌పాలెంలో 20 ఎకరాల పట్టాభూమిని కూడా స్వాధీనం చేసుకున్నారు. నాగులేరు దళం ఏరియా పిన్నెల్లి, ముత్యాలంపాడు, శ్రీనగర్, రామాపురం, గామాలపాడు, పొందుగుల, తుమ్మలచెరువు గ్రామాల ప్రజలు మొత్తం 850 ఎకరాల మాన్యంభూములను ఆక్రమించి సాగుచేస్తున్నారు. పిన్నెల్లిలో 40 ఎకరాల పట్టాభూములు కూడా ప్రజలపరమైనాయి.

# కూలీరేట్ల పెంపుదల పోరాటాలు

## అనంతపురం జిల్లా

రామగిరి దళం ఏరియాలో ముఠానాయకుడైన పరిటాల రవికి చెందిన క్వారీలో 1996 ఆగస్టు నుంచి 250 మంది కార్మికులు వారం రోజులు సమ్మెచేసి రోజుకూలీ 30 నుండి 45 రూ॥లకు పెంచుకున్నారు. ఆర్గనైజింగ్ కమిటీ పేరుతో వున్న సురేష్ ముఠా (రవి ప్రైవేటు సైన్యం) గుట్ట మూసివేస్తారని, యంత్రాలను తరలించుకుపోతున్నారని పుకార్లు సృష్టించి కార్మికుల్ని భయపెట్టాలని విఫలయత్నం చేసింది. తన ఏజెంట్లను రంగంలోకి దింపింది. ఈ ముఠా గతంలో కూడా యిలాగే పోరాటాన్ని నీరుగార్చివేసినందువల్ల కార్మికులు ఐక్యంగా చివరిదాకా పోరాడి కూలీరేట్లను పెంచుకోవడంతో పాటు పండుగలకు సెలవులు, పనుల సీజన్‌లో 6 రోజులు జీతంతో కూడిన సెలవులను సాధించుకున్నారు. గతంలో రవి తొలగించిన 9 మంది కార్మికులకు కూడా తిరిగి పని యిప్పించుకున్నారు. సమ్మెకాలానికి కూలీ 500 రూ॥ల బోనస్ కూడా సాధించుకున్నారు. సమ్మెకాలంలో పి.ఆర్. కొట్టాల, గాదికుంట, కొత్తగిరి, మాదాపురం గ్రామాల రైతుకూలీ సంఘ సభ్యులు మద్దత్తునిచ్చారు. రామగిరి–కొత్తపల్లెల మధ్య రోడ్డుపనిచేస్తున్న కూలీలు ఆర్.సి.ఎస్. మద్దత్తుతో రెండు రోజుల పని బందుపెట్టి 30 రూ॥లుగా వున్న రోజుకూలీని 35 రూ॥లకు పెంచుకున్నారు. రామగిరిలో గాలిమరలు నిర్మించే పెట్టుబడిదారుల నుండి స్థానిక సబ్ కాంట్రాక్టర్లు పనులు తీసుకుని తక్కువ కూలీరేట్లతో విపరీత లాభాలు ఆర్జించారు. కూలీలు రెండు

రోజులు పని బందుపెట్టి గాలిమరల పునాది తవ్వకం రేట్ల ఒప్పందాన్ని 13 వేల నుండి 25 వేల రూ॥లకు పెంచుకున్నారు. అట్లాగే చిత్రావతి దళం ఏరియా ఓబుల దేవరచెరువు మండలం బొంతలపల్లెలో ఫారెస్టు పనికూలీలు అధికార్లను డిమాండుచేసి పురుషుల రోజుకూలీని 25 రూ॥ల నుండి 30 రూ॥లకు, స్త్రీల కూలీని 20 రూ॥ల నుండి 25 రూ॥లకు పెంచుకున్నారు.

### నల్లమల ఫారెస్టు డివిజన్

భవనాశి దళం ఏరియా వడ్లరామాపురంలో వరికోతల కూలీలు రోజుకు ఆరు పడుల (ఒక పడి అంటే ఒకటిన్నర కిలోలు) నుండి 8 పడులకు, ఎకరం వరికోత గుత్తను 100 పడుల నుండి 120 పడులకు పెంచుకున్నారు. గ్రామ విప్లవ మహిళా సంఘం (వి.ఎమ్.ఎస్.) యిందుకు నాయకత్వం వహించింది. వేంపేటగ్రామంలో ఎకరం వరికోత గుత్తకు 160 పడులుగా వున్న కూలీరేటును ఆర్.సి.ఎస్., వి.ఎమ్.ఎస్. నాయకత్వంలో పోరాడి 260 పడులకు పెంచుకున్నారు. ఈ గ్రామంలోనే వరిగట్లుపెట్టే కూలీలు పని బందుపెట్టి భూస్వాములను లొంగదీసి రోజుకూలీని 70 నుండి 110 రూ॥లకు పెంచుకున్నారు. ఎకరం వరికోతకుగాను బానకచెర్లలో 260 పడులను, ఇస్కాలలో 250 పడుగులను గుత్తకూలీ రేటుగా కూలీలు సాధించారు. వేంపేటలో హమాలీలు 117 మంది కలిసి యూనియన్ ఏర్పర్చుకుని రెండు రోజులు పని బందుపెట్టి వ్యాపారస్థుల నుండి ఒక బస్తా ఎత్తేందుకు 3 రూ॥ల నుండి 5 రూ॥లు సాధించుకున్నారు. కంవేన, నల్లకాల్వ, బానకచెర్ల, వేంపేట మొదలగు గ్రామాల్లో మలగిరీ పెంపకంలో రాత్రింబవళ్ళు పనిచేసే కూలీలు 35 రోజుల రోజుకూలీని సంఘ నాయకత్వంలో పోరాడి 60 ఎకరాలకు పెంచుకున్నారు.

### వెదురుకూలీరేట్ల పోరాటం

కర్నూలు, ప్రకాశం జిల్లాల అటవీ ప్రాంతంలో ఆత్మకూరు, నంద్యాల, గిద్దలూరు ఫారెస్టు డివిజన్‌లలోని పలు రేంజీలలో ఏటా ఆరు వేల మందికి పైగా పరిసర గ్రామాల ప్రజలు వెదురునరికే పని చేస్తారు. ప్రతి సంవత్సరం వెదురుకూలీ రేట్ల, తదితర కూలీరేట్ల పెంపుదల పోరాటాలతో ప్రభావితులవుతున్న కూలీలు మండలస్థాయిలో పోరాటకమిటీ, వెదురుకూలీ సంఘాలు నిర్మించుకుని కాంట్రాక్టర్లు, రేంజర్లతో చర్చలు జరిపి కూలీరేట్లను పెంచుకుంటున్నారు. నల్లమల ఫారెస్టు డివిజన్ భవనాశి, మహానంది, నల్లమల, టైగర్ ప్రాజెక్టు దళాల ఏరియాల్లో కూలీరేట్లు యీ విధంగా పెరిగాయి.

**లాంగ్ బాంబూ (వెదురు కూసాలు) రేట్లు (100కి రూ॥లలో)**

| | టైగర్ ప్రాజెక్టు | భవనాశి | మహానంది | నల్లమల |
|---|---|---|---|---|
| చిట్టెలు | 90 నుండి 120కి | 100–120 | 90–110 | 100–125 |
| ఒకటో రకం | 210–245 | 200–240 | 220 | 220–250 |
| రెండవ రకం | 245 | 240 | 220 | 175–225 |

### పేపర్‌మిల్ కటింగ్ రేట్లు

టైగర్ ప్రాజెక్టు దళం ప్రాంతంలో 100 బండిల్స్‌కి 430 రూ॥లు, నల్లమల దళం ఏరియాలో 400 రూ॥లు, భవనాశి దలం ఏరియాలో 415 రూ॥లు, మహానంది ప్రాంతంలో L.T. కూపుల్లో 500 రూ॥ల వరకు కటింగ్ కూలీరేట్లు పెంచుకున్నారు

## జన్మభూమి బహిష్కరణ

### నల్లమల అటవీ డివిజన్

ప్రజలవద్దకు పాలన, శ్రమదాన కాలంలో ప్రజల నుండి గ్రహించిన పలు సమస్యలనే పరిష్కరించలేని ప్రభుత్వం కొత్త అవతారంతో తలపెట్టిన జన్మభూమి బూటకత్వాన్ని ఉమ్మడి రీజియన్‌లోనూ కొన్నిచోట్ల ప్రజలు బహిష్కరించి స్వంతంగా శ్రమదాన కార్యక్రమాలకు దిగారు. భవనాశి దళం ఏరియాలో ''జన్మభూమి కాదు, దున్నేవారికే భూమి కావాలి'' అంటూ వడ్ల రామాపురం, నల్లకాల్వలలో వాల్‌పోస్టర్లు వేసి ప్రజల్లో ప్రచారంచేస్తే ప్రభుత్వాధికారులు యీ రెండు గ్రామాలలో చెరొక 100 మంది పోలీసులను రప్పించి మునిసిపల్ వర్కర్లచే గ్రామంలోని బజార్లు ఊడిపించి, స్కూళ్ళకు సున్నంకొట్టించి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమాలలో పాలుపంచుకోకుండా పనులకు వెళ్ళిపోయిన ప్రజలు తరువాత వడ్లరామాపురంలో ఆర్.వై.ఎల్., ఆర్.సి.ఎస్., విప్లవ మహిళా సంఘం, బాలల సంఘంల ఆధ్వర్యంలో భూస్వాముల నుండి ట్రాక్టర్లను డిమాండుచేసి ఆరు రోజుల పాటు రోజుకు 300 మంది చొప్పున పనిలోకి దిగి మట్టితోలి గ్రామంలోని రోడ్లను మరమ్మత్తుచేశారు. పనిలో పాల్గొన్నవారికి సామూహిక భోజనాలు ఏర్పాటుచేశారు. ఆరు రోజులలో మొత్తం లక్షా 50 వేల విలువైన పనులు చేశారు.

### అనంతపురం

రామగిరి ఏరియా రామగిరిలో జన్మభూమి కార్యకర్తలను ప్రజలు నిలదీయగా వాళ్ళు కార్యక్రమాన్ని విరమించుకుని వెళ్ళిపోయారు

## వర్గ్‌డేలు

### నల్లమల ఫారెస్టు డివిజన్

ప్రజలకోసం సర్వస్వం ధారపోసి పనిచేస్తున్న పార్టీని ప్రజలే ఆదుకోవాలని ఆర్థికంగా సహాయపడాలని అందుకై ఒకరోజు

పనిదినాన్ని పార్టీకి స్వచ్ఛందంగా యివ్వాలని గ్రామాల్లోని సానుభూతిపరులకు, వివరించిన ఫలితంగా వడ్లరామాపురం సంఘం ఆధ్వర్యంలో ప్రజలు ఒకరోజు శ్రమచేసి మూడు బస్తాల వడ్లను పార్టీకి యిచ్చారు. అట్లాగే పార్టీ నాయకత్వంలో భూముల్ని ఆక్రమించి సాగుచేసిన ప్రజలు పార్టీ నిధికి 15 బస్తాల వడ్లు యిచ్చారు. అట్లాగే బానకచెర్లలో వర్క్‌డే ద్వారా, ఆక్రమిత సాగుభూముల ఫలసాయంతో కొంత జమచేసి మొత్తం 8 బస్తాల వడ్లు, వెయ్యి రూ॥లు పార్టీనిధికి యిచ్చారు. వేంపేట, నల్లకాల్వ మొదలగు గ్రామాల్లో వర్క్‌డేలు చేస్తున్నారు.

## మహిళా సమస్యలపై పోరాటం

వర్గపీడనతో పాటు స్త్రీలు అదనంగా పురుషాధిపత్యాన్ని ఎదుర్కోవడం వర్గసమాజం ప్రత్యేకతల్లో ఒకటి. దోపిడీ సమాజంలోని శత్రువైరుధ్యాలు కుటుంబంపైన కూడా ప్రభావం చూపడంవల్ల స్త్రీలు దోపిడీదారుల నుండే కాక తమ వర్గమిత్రుల చేత, కుటుంబసభ్యులచేత కూడా పీడనలనెదుర్కొంటున్నారు. స్త్రీలపై భూస్వాముల దౌర్జన్యాలను ఎదిరించడంతోపాటు స్త్రీ పురుషుల మధ్య వైరుధ్యాలను మిత్రపూరితంగా పరిష్కరించి ఐక్యంచేయడం ప్రజా ఉద్యమాల కర్తవ్యం. దీంట్లో భాగంగా విప్లవోద్యమ ప్రభావంలోకి వస్తున్న స్త్రీ పురుషులు స్త్రీలను అణచివేస్తున్న భూస్వాములను, అగ్రకుల, పురుష పెత్తందార్లను కూడా ఉమ్మడిగా ఎదిరించి తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు చైతన్యవంతులవుతున్నారు.

## ఉమ్మడి జిల్లాలు (చిత్తూరు, కడప)

కాళంగి దళం ఏరియాలో కాళహస్తికి సమీపంలో గల టెక్స్‌టైల్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా కార్మికులను వేధిస్తున్న స్థానిక గూండాలను సంఘం నాయకత్వం హెచ్చరించినా గూండాలు ఖాతరుచేయక తిరిగి ఓ కార్మికురాలపై అత్యాచారయత్నం చేశాడు. ఇది తెలిసి సంఘం కార్మికులు ఆ గూండాని 350 మంది కార్మికుల సమక్షంలోకి లాగి పంచాయితీచేసి వాడికి మహిళలచేత చెంపదెబగిలు కొట్టించి హెచ్చరించి వదిలారు. వాడు మరికొంతమంది గూడండాలను పోగేసుకుని సంఘ నాయకత్వంపై దాడికి దిగడంతో ప్రజలు గూండాల నాయకుడైన పులి మస్తాన్ కాళ్ళు చేతులు విరగ్గొట్టారు. స్థానిక గూండాలు తోకముడిచారు.

## నల్లమల ఫారెస్టు డివిజన్

భవనాశి ఏరియా వేంపేట గ్రామంలో తాగుబోతు, జూదరి, సారా వ్యాపారి అయిన రమణ తప్పుడు పనులు చేయొద్దన్న భార్యను నిండుగర్భిణి పొత్తికడుపుమీద తన్ని విపరీతంగా హింసించడంతో పిండం తిరగబడి ఆమె చనిపోయింది. గ్రామంలోని విప్లవ మహిళా సంఘం, ఆర్.సి.ఎస్. సభ్యులు అతడికి దేహశుద్ధి చేసి 'భార్య హంతకుడు' అని బోర్డును మెడలో తగిలించి గ్రామంలో ఊరేగించారు. ఆమె కొడుకు 60 సెంట్ల భూమిని 5 సెంట్ల యింటిస్థలాన్ని ఇప్పించారు. ఈ గ్రామంలోనే కాపుకులం భాగ్యవతిని ప్రేమవివాహం చేసుకున్న శ్రీనివాసులురెడ్డి కుటుంబాన్నెదిరించి వేరుకాపురం పెట్టినా కొన్నేళ్ళ తరువాత కుటుంబం మాటలు విని రెండో పెళ్ళి – కట్నం ఆశతో భార్యను చంపి ఆత్మహత్యగా చిత్రించడానికి శవంమీద మందుచల్లి పారిపోయాడు. రైతుకూలీసంఘం ప్రజాపంచాయితీలో పిల్లవాడి పేరిట రెండున్నర ఎకరాల భూమిని రాయించారు. వెలుగొండ ఏరియా కొమరోలు మండలం పామూరుపల్లె గ్రామంలో ఒక మహిళకి పెళ్ళయిన రెండేళ్ళకే భర్త చనిపోగా అత్తమామలు ఆమెను చిల్లిగవ్వ లేకుండా పుట్టింటికి తరిమేశారు. పెండ్లి సందర్భంగా 30 వేల రూ॥ల కట్నం తీసుకున్న ఆస్తిగల యీ కుటుంబాన్ని సంఘం పంచాయితీలోకి లాగి భర్త వాటాను ఆమెకు యిప్పించింది.

గుంటూరుజిల్లా బెల్లంకొండ ఏరియా బోధనం గ్రామంలో ఒక స్త్రీతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని పంచాయితీ జరిపి క్షమాపణ చెప్పించింది. గొల్లపేట గ్రామంలో ఒక స్త్రీపై అత్యాచారానికి ప్రయత్నించిన శాంసన్ అనే అతడ్ని పంచాయితీలో విచారించి సంఘం క్షమాపణ చెప్పించింది.

## దళితులపై దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు

నల్లమల ఫారెస్టు డివిజన్ టైగర్ ప్రాజెక్టు దళం ఏరియా జమిదోర్నాల గ్రామంలో తెలుగుదేశం సర్పంచ్, అగ్రకుల భూస్వామి రాజులయ్య ఊరి దళితులను చెప్పుచేతల్లో పెట్టుకుని పీడించేవాడు. రత్నం అనే దళితుడు వ్యక్తిత్వం ప్రదర్శిస్తూ లొంగివుండడంలేదని తన పొలంపక్కనే గల రత్నం పొలాన్ని కబళించాలని ఎత్తులేశాడు. ఆ పొలాన్ని తన అల్లుడి పొలంలో కలిపేసి రత్నంను కూలీగా మార్చాలనే కుట్రతో ఆ పొలంలోని బోరును పూడ్పించాడు. దళం పంచాయితీ జరిపి 10 వేల రూ॥ల పరిహారాన్ని యిప్పించింది. ఈ కక్షతో రాజులయ్య 1996 పార్లమెంటు ఎన్నికలప్పుడు రత్నం మిద్దెపై బాంబులుపెట్టి ఎర్రగొండపాలెం సి.ఐ.తో కలిసి రత్నంపై తప్పుడు కేసులు పెట్టించాడు. అయినా లొంగని రత్నంని చంపాలని అతని పొలంలో బోర్ బాగుచేయడానికొచ్చిన వాహనం తన అల్లుడి పొలంలోగుండా వచ్చిందనే సాకుతో రత్నంపై దాడిచేసి చెట్టుకు కట్టేసి కొట్టించాడు. భార్య ప్రయత్నంలో దోర్నాల పోలీసులు రత్నంను విడిపించినా రాజులయ్యపై ఏ చర్యా తీసుకోకుండా కుమ్మక్కయినారు. వెదురుకూలీ రేట్ల పోరాటాల ద్వారా సంఘటితమవుతున్న దళితులు రాజులయ్యను అరెస్టుచేసి శిక్షించాలని 1996 డిసెంబరు, 1997 జనవరి నెలల్లో గ్రామగ్రామం నుండి దోర్నాల మండలకేంద్రానికి వెళ్ళి నిరాహారదీక్షలు చేశారు. రాస్తారోకోలు చేశారు. రాజులయ్యని అరెస్టుచేసి శిక్షించేదాకా ఉద్యమించాలన్న దళితుల ఆందోళనకు రైతుకూలీ సంఘం, వెదురుకూలీ సంఘంతో పాటు మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి క్రియాశీల

మద్దత్తునిచ్చింది. రాస్తారోకోలో దళిత మహాసభ కూడా పాల్గొంది. అప్పటికీ చర్య తీసుకోకపోవడంతో వివిధ దళిత సంఘాలు సంఘీభావ కమిటీగా ఒంగోలుకెళ్ళి కలెక్టరాఫీసు ముందు 600 మంది దళితులతో ధర్నాచేశారు. వెలుగొండ ఏరియా శింగసానిపల్లె గ్రామంలో దళితవాడ నుండి బస్టాండుకి సరైన రోడ్డులేక మూడు సం॥ల నుండి ఇబ్బందిపడుతున్న దళితులు ప్రభుత్వాధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోగా గ్రామ పెత్తందార్లు దళిత ప్రయత్నానికి అడ్డుపడడమేగాక బెదిరింపులకు దిగారు. దీంతో 1996 ఆగస్టులో సంఘం పంచాయితీచేసి పెత్తందార్ల నుండి రోడ్డు కోసం 20 వేల రూ॥ల విలువైన భూమిని స్వాధీనం చేసుకుని రోడ్డుకు, భూమికి అయ్యే ఖర్చు మొత్తం 80 వేల రూ॥లను ప్రభుత్వం నుండి సాధించుకున్నారు.

### గుంటూరుజిల్లా

బెల్లంకొండ మండలం గొల్లపేట గ్రామంలో పేదప్రజల మధ్య చీలిక తీసుకురావడానికి కులదురహంకారాన్ని రెచ్చగొట్టిన పెత్తందార్లకు వ్యతిరేకంగా పార్టీ, సంఘం కులం పునాదులపై విస్తృతంగా ప్రచారంచేసి మాదిగ, చెంచు, యాదవ తదితర కులాల్లోని మెజారిటీ ప్రజలు సహపంక్తి భోజనాలు చేసేలా ప్రోత్సహించారు. ప్రజల్లో కులవ్యతిరేక చైతన్యం అందించడంతో యీ విషయం పరిసర గ్రామాల్లో విశేష ప్రభావం చూపింది. జాలకల్లు గ్రామంలో ఎరుకల కులం అమ్మాయి యానాది అబ్బాయి ప్రేమించుకుని వెళ్ళిపోవడంతో, రెండు కులాల మధ్య ఘర్షణ రేగింది. సంఘం యీ సమస్యలో రెండు కులాల మధ్య సామరస్యం కుదిర్చింది. దాంట్లో భాగంగా ఆ అబ్బాయితో జరిమానా కట్టించి క్షమాపణ చెప్పించారు. కులవైషమ్యాలను రెచ్చగొట్టిన పాలపర్తి శ్రీను, ఏడుకొండలు అనే పెత్తందార్ల చేత క్షమాపణ చెప్పించారు.

## విద్యార్థి పోరాటాలు

### అనంతపురం జిల్లా

ఉమ్మడి రీజియన్‌లో పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతంలోని హైస్కూలు, జూనియర్ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులను సంఘటితపర్చి బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడానికిగాను జిల్లాలో కృషి మొదలైంది. పెన్నహోబిళం, రామగిరి దళ ఏరియాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యానికా గురవుతున్న హైస్కూలు విద్యార్థులు పలు సమస్యలపై పోరాటానికి నడుంకట్టారు. కూడేరు మండలకేంద్రంలోని హైస్కూలు విద్యార్థులు 300 మంది ఆగస్టు 12న ఎమ్మార్వో ఆఫీసు ముందు జాతీయ రహదారిపై దీర్ఘకాలంగా పరిష్కారంకాని తమ సమస్యల గురించి ధర్నాచేశారు. 100 మంది విద్యార్థినులు కూడా దీంట్లో పాల్గొన్నారు. విద్యార్థులకు 150 మంది యువజనులు మద్దత్తు తెలిపారు. మధ్యాహ్నం భోజనం చేయడానికి నీటిసౌకర్యం కల్పించాలని, స్కూలు దారికి అడ్డంగా వున్న అంగళ్ళు తొలగించాలని, గ్రామాలవద్ద బస్సులనాపాలని అంతకుముందు టీచర్లు విజ్ఞప్తిచేసినా పట్టించుకోని అధికారులు పై సమస్యలను విద్యార్థులు రంగంలోకి దిగినవెంటనే పరిష్కరించారు. కూడేరులోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబరు 10న 30 మంది విద్యార్థినులతో సహా 110 మంది విద్యార్థులు ఎమ్మార్వో ఆఫీసుముందు ధర్నాచేశారు. రామగిరి మండలం కుంటిమద్ది, రామగిరి, పసనకోట, పేరూరు హైస్కూళ్ళలో 8 మందితో కూడిన విద్యార్థుల బృందం తమ సమస్యలపై క్యాంపెయిన్ చేశారు. రామగిరి, పేరూరులలో హాస్టళ్ళు ఏర్పర్చాలని, హైస్కూళ్ళలో భోజనం చేయడానికి నీటిసౌకర్యం కల్పించాలని, కాంపౌండ్‌వాల్ కట్టించాలనే డిమాండ్లతో సెలవురోజున సైతం 300 మంది బాలికలతో సహా 800 మంది విద్యార్థులు రామగిరి మండలకేంద్రంలో ఎమ్మార్వో ఆఫీసుముందు ధర్నాలుచేశారు. కనగానిపల్లె మండలం వేపకుంట, కనగానపల్లె, తగరకుంట, మామిళ్ళపల్లె హైస్కూళ్ళలో 18 మంది క్యాంపెయిన్ చేశారు. స్కాలర్‌షిప్‌లు రాని వెనకబడిన తరగతుల విద్యార్థులకు వెంటనే స్కాలర్‌షిప్‌లు యివ్వాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, టీచర్లను నియమించాలని, లెట్రిన్, కాంపౌండ్ వాల్, క్లాస్‌రూమ్‌లు నిర్మించాలనే డిమాండ్లతో 300 మంది విద్యార్థినులతో సహా 1000 మంది విద్యార్థులు కనగానపల్లె మండలకేంద్రంలో ఎమ్మార్వో ఆఫీసుముందు ధర్నా జరిపారు.

## నిరసన వారం

చంద్రబాబు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేయడానికి 1996 అక్టోబరు వారాన్ని నిరసన వారంగా జరపాలని ఉమ్మడి రీజియన్ కమిటీ పిలుపిచ్చింది. దాంట్లో భాగంగా రీజియన్‌లో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు జరిగాయి.

### గుంటూరుజిల్లా

బొల్లాపల్లె మండలంలోని గరికపాడు, పమిడిపాడు, గుమ్మనంపాడు, మేళ్ళవాగు, లారిపురం, ఫ్యాక్టరీ, హనుమాపురం గ్రామాల్లో రైతుకూలీలు 20 సైకిళ్ళతో చంద్రబాబు పాలనకు వ్యతిరేకంగా ర్యాలీ జరిపారు. చంద్రవంక దళం ఏరియాలో వెల్దుర్తి మండలం తేళ్ళకుంట గ్రామంలో 70 మంది, లచ్చంబావి గ్రామంలో 50 మంది రైతుకూలీలు ప్రదర్శనలు చేసి చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. దుర్గి మండలం రాజానగరం, జంగమేశ్వరపాడులలో కూడా చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. పిడుగురాళ్ళ మండలం జాలకల్లు గ్రామంలో కాగడాల ప్రదర్శన జరిపి బహిరంగసభ జరిపారు. నాగులేరు-దాచేపల్లి దళం ఏరియాలోని శ్రీనగర్, మోర్జంపాడు, పిన్నెల్లి గ్రామాల్లో ఊరేగింపులు, బహిరంగసభలు నిర్వహించారు.

### చిత్తూరు జిల్లా

చంద్రబాబు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 23 సంఘాలు కలిసి ఐక్య కార్యాచరణ పోరాట కమిటీగా ఏర్పడి కాళహస్తి పట్టణంలో 1500 మందితో ఊరేగింపులు, బహిరంగసభ నిర్వహించారు.

### అనంతపురం జిల్లా

పెన్నహోబిలం ఏరియా చోళసముద్రంజిలో 40 మంది విద్యార్థులు, హనుమాపురంలో 20 మంది, కొరకొళ్ళలో 30 మంది, కొత్తపల్లెలో 150 మంది, కత్రిమలలో 60 మంది, పెనకచర్లలో 60 మంది, ముకుంధాపురంలో 60 మంది, జె.రాంపురంలో 40 మంది, రామసాగరంలో 50 మంది, వై.రాంపురంలో 100 మంది, జీడిపల్లిలో 50 మంది ప్రజలు నిరసనవారంలో భాగంగా కాగడాల ప్రదర్శనలు, బహిరంగసభలు జరిపారు. రామగిరిలో 100 మంది, కనగానపల్లెలో 200 మంది ఎడ్లబళ్ళతో ఊరేగింపులు జరిపి ఎమ్మార్వో ఆఫీసుముందు ధర్నాచేశారు. చిత్రావతి ఏరియా శేషయ్యగారిపల్లె, తండా, బొంతలపల్లి గ్రామాల్లో ఊరేగింపులు, సభలు జరిగాయి.

### నల్లమల ఫారెస్టు డివిజన్

భవనాశి దళం ఏరియాలో 8 గ్రామాలలో ఊరేగింపులు, సభలు జరిగాయి. టైగర్ ప్రాజెక్టు దళం ఏరియాలో 3 గ్రామాల్లో కాగడాల ఊరేగింపులు, బహిరంగసభలు జరిగాయి.

ఉమ్మడి రీజియన్ వ్యాప్తంగా నిరసనవారంలో కరపత్రాలు, పోస్టర్లు పంచి ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలను గురించి సంఘాలు ప్రజల్లో ప్రచారంచేశాయి.

## ఆగస్టు 15 నల్లజెండాల ప్రదర్శన

భవనాశి దళం ఏరియా వడ్లరామాపురం, వేంపేట గ్రామాలలో బూటకపు స్వాతంత్ర్యదినం నాడు నల్లజెండాలతో ప్రదర్శన జరిపి బహిరంగసభ జరిపారు. వేంపేట స్కూలులో మూడు రంగుల జెండాను ఎగురవేయకుండా చేశారు.

## నిర్బంధం – ప్రతిఘటన

పార్టీమీద నిషేధం ప్రకటించి స్పెషల్ పోలీసులను ఏరియాల్లో తిప్పుతూ, సంఘనాయకత్వాలను అరెస్టుచేసి తప్పుడు కేసులు పెడుతూ, యిండ్లమీద దాడులుచేస్తూ మరోవైపు దళాన్ని మట్టుబెట్టాలని ప్రభుత్వం నిరగింధాన్ని ప్రయోగిస్తోంది. సంఘటితమవుతున్న క్రమంలో ప్రజలు పలు పద్ధతుల్లో నిరగింధాలను ఎదుర్కొంటున్నారు.

### గుంటూరుజిల్లా

బెల్లంకొండ మండలం బోధనం గ్రామంలో వడ్డీవ్యాపారి, పెత్తందారు వేముల రామయ్యకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లోంచి బలపడిన సంఘాన్ని దెబగితీయాలని పెత్తందారు చేసిన జిత్తులతో పోలీసులు నలుగురు సంఘ నాయకులను అరెస్టుచేశారు. ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ 400 మంది ప్రజలు రాజుపాలెం పోలీసుస్టేషనుముందు రాత్రింబవళ్ళు ధర్నాకు దిగిన స్త్రీలు, పిల్లలు, పెద్దలు ఎస్.ఐ. చొక్కాపట్టి నిలదీసి సంఘ నాయకులను జామీనుమీద విడిపించుకున్నారు. క్రోసూరు మండలంలో దొడ్లేరు గ్రామంలో సంఘ నాయకత్వంలో ప్రజలు 170 ఎకరాల మాన్యం భూములను ఆక్రమించగా భూస్వాములు అక్రమ కేసులు పెట్టి 11 మంది స్థానిక నాయకులను అరెస్టుచేయించారు. వీరి విడుదలకై 200 మంది ప్రజలు క్రోసూరు స్టేషను ముందు ధర్నాజరిపి తర్వాత సత్తెనపల్లి వెళ్ళి ఎమ్మెల్యే పుతుంబాక భారతి కారుకు అడ్డంతిరిగి విడుదలకై డిమాండుచేశారు. గుంటూరులో కలెక్టరు యింటిముందు కూడా ఆకలిదప్పులతో బాధపడుతూనే రాత్రింబవళ్ళు ధర్నాచేశారు.

### కడప జిల్లా

1995 అక్టోబరు 20న ద్రోహి సమాచారంతో కడప పట్టణంలో కా॥ శివారెడ్డిని ఎస్.పి. ఉమేశ్‌చంద్ర మాయంచేసి హత్యచేశాడు. 1996 జూన్ 28నాటికి కా॥ శివారెడ్డి జ్ఞాపకార్థం సుండుపల్లెలో స్థూపనిర్మాణంకై కమిటీ ఏర్పడి ప్రజల నుండి చందాలు వసూలుచేశారు. ప్రజల స్పందన చూసి శత్రువులు పోలీసులను దించి స్థూప నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారు. ప్రజలమీద లాఠీఛార్జీ జరిపి సుండుపల్లెని యుద్ధభూమిగా మార్చారు.

### నల్లమల ఫారెస్టు డివిజన్

నంద్యాల పార్లమెంటరీ సీటుకు పి.వి. నర్సింహారావు రాజీనామా చేయడంవల్ల నాలుగు నెలల్లోపే ఉప ఎన్నికకు వ్యతిరేకంగా భవనాశి ఏరియాలో విస్తృత ప్రచారం జరిగింది. గ్రామగ్రామాన కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం చేయడంతో సంఘాలున్న అడవి అంచున వున్న గ్రామాలకు ఏ రాజకీయ పార్టీ కూడా అడుగుపెట్టేందుకు సాహసించలేదు. బాయకచెర్లలో ఎన్నికలను మొత్తంగా బహిష్కరించారు. పాలెగాడు బుడ్డా వెంగళరెడ్డి ప్రజలను తీసుకుపోవడానికి ట్రాక్టర్ పంపితే ఖాళీగా తిప్పిపంపారు. వేంపేటలో 100 మంది పోలీసులతో పికెట్ ఏర్పాటుచేసి ప్రజల్ని బెదిరించి 4,700 ఓట్లకుగాను 1,600 ఓట్లు వేయించుకున్నారు. అందులోనూ కొన్ని రిగ్గింగ్ ఓట్లు. నల్లకాల్వలో కూడా యిలాగే 1700 ఓట్లకుగాను 370 ఓట్లు వేయించుకున్నారు. బానుముక్కలలో 1600 ఓట్లకుగాను 300 ఓట్లు, మొసలిమడుగులో 2500కి గాను కేవలం 30 ఓట్లు

పోలైనాయి. ఎర్రమఠం, సింగరాజుపల్లె, పై.గుమ్మడాపురం, కింది గుమ్మడాపురం, మాడుగుల, కపిలేశ్వరం, సిద్ధేశ్వరం గ్రామాల్లో ఓట్లను పూర్తిగా బహిష్కరించారు. కొక్కరంచులో స్థానిక సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా ఓటింగ్‌లో ప్రజలు పాల్గొనలేదు. వడ్లరామాపురంలో 25 మంది పోలీసులు వస్తే ప్రజలు అన్నంపెట్టకుండా తరిమారు. తిరిగి 150 మంది పోలీసులు వచ్చి బెదిరించి 2160 ఓట్లకుగాను 370 ఓట్లు వేయించారు. వీటిలో చాలావరకూ రిగ్గింగ్ ఓట్లే.

### గుంటూరుజిల్లా

బెల్లంకొండ దళ ఏరియాల్లో బోధనం, చిట్యాల, వెంకటాయపాలెం, పులిచింతల, గొల్లపేట గ్రామాల్లో పోస్టర్లు, కరపత్రాల ద్వారా ఎన్నికల బహిష్కరణ పిలుపివ్వడంతో కొన్ని గ్రామాల్లో ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో పాక్షికంగా పాల్గొన్నారు. ప్రజలను భయభ్రాంతులను చేస్తూ యీ సందర్భంగా పోలీసు దరాగిరులను నిర్వహించారు. నాగులేరు ఏరియా బట్రుపాలెంలో 465 ఓట్లకుగాను కేవలం రెండు ఓట్లు మాత్రమే పడ్డాయి. పోలీసు క్యాంపుకు ప్రజలు సహాయ నిరాకరణ చేశారు. వెల్దుర్తి మండలం గుడిపాటి చెరువు గ్రామంలో 100 ఓట్లకుగాను ఒక్క ఓటు కూడా పోల్‌కాలేదు. ప్రజలు బహిష్కరణ ఊరేగింపు తీశారు.

## సంస్మరణ సభలు

### అనంతపురంజిల్లా

పెన్నహోబిలం ప్రాంతంలో 30 మంది మిలిటెంట్లతో అమరవీరుల సంస్మరణలు జరిపి దళం ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలు నిర్వహించి మిలిటెంట్లకు రెడ్‌స్టార్ బాకు బహుమతులుగా యిచ్చింది. కొరకొళ్ళు గ్రామంలో ఆర్.సి.ఎస్. ఆధ్వర్యంలో 50 మంది ఊరేగింపు బహిరంగసభ జరిపి తాత్కాలికంగా స్థూపాన్ని నిర్మించారు. చోళసముద్రం, హనుమంతపురంలలో, చాబాలలో ఊరేగింపులు సభలు జరిగాయి. రామగిరి ప్రాంతంలో 1992 తర్వాత ప్రజలు పెద్దయెత్తున సంస్మరణ సభల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 22 గ్రామాలలో కాగడాల ప్రదర్శన జరిగింది. బద్దలాపురంలో 800 మంది, తగరకుంటలో 800 మంది, కూరాకులపల్లెలో 100 మంది, గాదికుంటలో 500 మంది, వెంకటాపురంలో 600 మంది, పేరూరులో 1000 మంది ప్రజలు కాగడాల ప్రదర్శనలో పాల్గొన్నారు. పాతపాలెంలో 100 మంది, కూనాపురంలో 50 మంది, బాలెపాలెంలో 60 మంది, తల్లిమడుగులో 100 మంది, పసనకోటలో 50 మంది, మద్దులచెరువులో 150 మంది, శివపురంలో 70 మంది, మాదాపురంలో 40 మంది ప్రజలు కాగాడాల ప్రదర్శనలో సభలు జరిపారు. రామగిరిలో 15 మంది కార్మికులు రహస్యంగా సభ జరిపారు. చిత్రావతి ప్రాంతంలో నేలకోట తండా,, బాలాంపల్లె, గూనిపల్లెల్లో మిలిటెంట్లు సంస్మరణదినం పాటించారు.

**గిట్టుబాటు ధరలకై పల్నాటి రైతాంగ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 1996 జనవరిలో దాచేపల్లిలో రాస్తారోకో చేస్తున్న రైతాంగం**

**1996 డిసెంబరు 2న ఒంగోలు కలెక్టరు ఆఫీసు తరలివెళ్తున్న వరదబాధితులు**

### నల్లమల ఫారెస్టు డివిజన్

భవనాశి ప్రాంతంలో వేంపేట గ్రామంలో 200 మంది, మిట్టకందాలలో 150 మంది బహిరంగసభ జరిపి పోరాటాల, అమరుల ఆశయాల కొనసాగింపుకై శపథంచేశారు. గుంతకందాలలో 150 మంది, ఇస్కాలలో 150 మంది, బానకచెర్లలో 250 మంది కాగడాల ప్రదర్శన, బహిరంగసభల్లో పాల్గొన్నారు. నల్లకాల్వలో ఆర్.సి.ఎస్. ఆధ్వర్యంలో రహస్యంగా అమరుల సంస్మరణదినం జరిపారు. వెలుగొండ, ఎర్రగుంట్ల గ్రామలో 30 మంది సంస్మరణ సభ జరిపారు.

## నిర్బంధంలో స్థూపనిర్మాణం

గుంటూరు జిల్లా వడ్లరామాపురంలో రైతుకూలీ, విప్లవ మహిళా, బాలల సంఘాల ఆధ్వర్యంలో 500 మంది ప్రజలు ఊరేగింపు జరిపి సెంట్రీలు పెట్టుకుని గ్రామ దేవాలయం ప్రక్కనే ఫ్లడ్‌లైట్ల వెలుగులో రెండు గంటలలో ఇసుక, రాళ్ళు, సిమెంటుతో 56 అడుగుల స్మారకస్థూపాన్ని నిర్మించి ఎర్రజెండా ఎగురవేసి నిరగింధాన్ని గేలిచేశారు. పోరాట విజయాలను నిలుపుకోవాలని, పార్టీని రక్షించుకోవాలని పిలుపిస్తూ ఉత్తేజంతో తెల్లవార్లూ

*(తరువాయి ??వ పేజీలో)*

సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చిత్తూరు జిల్లా

కాళంగి ప్రాంతంలో జూన్ 15 నుండి 25 వరకు గుట్టపల్లె అమరుల సంస్మరణలో ప్రజలు పాల్గొని ఏరియా మొత్తంగా సభలు జరిపారు. ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. అట్లాగే గుంటూరు, బెల్లంకొండ ప్రాంతం పులిచింతల, గొల్లపేట, వెంకటాయపాలెం, చిట్యాల, బోధనం, ఎమ్మాజిగూడెం, జడ్‌పల్లి, మోటు తంతాలలో నిషేధానంతరం ఎర్రజెండాలను ఆవిష్కరించి ప్రజలు ప్రతినబూనారు.

## గిట్టుబాటు ధరల కోసం పోరాటం

పంటల పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, పండిన పంటకు సరైన ధర లేక రైతులు ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితులు రాష్ట్రమంతటా నెలకొన్నాయి. పంట చేతికిరాగానే ధరలు పడిపోవడం, రైతాంగానికి ఓ సమస్యగా మారి వేధిస్తుండడంతో ప్రత్తి క్వింటాల్‌కు 2,500 రూ॥లు, మిరపకు 3,500 రూ॥లు చెల్లించాలని డిమాండుచేస్తూ గుంటూరుజిల్లా వ్యాప్తంగా రైతాంగం పెద్దయెత్తున కదిలి ఆందోళనా కార్యక్రమాలు చేపట్టింది. 'గిట్టుబాటు ధరల పోరాట కమిటీ'ని ఏర్పర్చుకుని ప్రతి ఏరియాలోనూ సమన్వయంతో రైతాంగం ఉద్యమించింది.

జనవరి 6న గిట్టుబాటు ధరల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అనేక మండలకేంద్రాల్లో రైతులు ఎమ్మార్వో ఆఫీసుల వద్ద ధర్నాలు, ప్రదర్శనలు జరిపి, అధికార్లకు మెమొరాండంలను అందించారు. దుర్గి మండలకేంద్రంలో 1500 మంది, బొల్లాపల్లె మండలకేంద్రంలో 300 మంది, మాచెర్లలో 200 మంది, పిడుగురాళ్ళలో 800 మంది రైతులు ప్రదర్శనలతో మండలాఫీసులను స్థంభింపజేశారు. ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో జనవరి 17న రైతాంగం రాస్తారోకో కార్యక్రమాన్ని పెద్దయెత్తున నిర్వహించింది. దుర్గిలో 2000 మంది, బెల్లంకొండ అడ్డరోడ్డులో 1000 మంది, దాచేపల్లిలో 1000 మంది, మాచవరంలో 300 మంది, కొండ్రముట్లలో 500 మంది, మాచెర్లలో 300 మంది, జూలకల్లులో 200 మంది, శిరిగిరిపాడులో 200 మంది, ఒప్పిచర్లలో 80 మంది మొత్తం 6,000 మంది రైతులు కూలీలు రాస్తారోకోలో పాల్గొన్నారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గం॥ల దాకా రోడ్లపై బైఠాయించి ట్రాఫిక్‌ను స్థంభింపజేశారు. ఎడ్లబండ్లను రోడ్లపై వదిలేశారు. ❑

---

(గద్దర్‌పై హత్యాయత్నం : చివరి పేజీ తరువాయి)

'ఎన్‌కౌంటర్ల మృతదేహాల స్వాధీన కమిటీ' కా॥ గద్దర్‌ను కన్వీనర్‌గా, పౌరహక్కుల సంఘం అధ్యక్షు ఎమ్.టి.ఖాన్ కో-కన్వీనర్‌గా ఏర్పడింది. ఆ తర్వాత మార్చి 20న మెదక్‌జిల్లా లక్ష్మాపూర్‌లో పోలీసులు కాల్చిచంపిన ఏడుగురి మృతదేహాలను, తీగుల్‌లో కాల్చిచంపిన నలుగురు మృతదేహాలను తమకు అప్పగించాలని గద్దర్ డిమాండుచేసి, వాటిని కోర్టు ద్వారా స్వాధీనం చేసుకోవడంతో చంద్రబాబు ప్రభుత్వం గద్దర్‌పై కత్తిగట్టింది. నిస్సిగ్గుగా చంపడానికి ప్రయత్నించింది.

## ఫాసిస్టు నిర్బంధకాండను ప్రతిఘటించాలి

ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో భావప్రకటనా స్వేచ్ఛ పూర్తిగా హరించిపోయింది. గళం ఎత్తిన, పెన్నుపట్టిన కవులను, కళాకారులను, జర్నలిస్టులను, మేధావులను వెంటాడి, వేధించి నిర్మూలించడానికే యీ దోపిడీ ప్రభుత్వం సమకట్టింది. అందులో భాగంగానే పౌరహక్కుల నాయకులను చంపివేయడం, ఉద్యమంలో దృఢంగా నిలబడినవారిని బెదిరించి వారిని ఉద్యమం నుండి తప్పుకునేలా హెచ్చరించడం, వారి ప్రాణాలకు ఎలాంటి రక్షణ లేనటువంటి భయోత్పాత పరిస్థితులను సృష్టించడం చేస్తున్నది. గద్దర్‌పై హత్యాయత్నం చేయడం ద్వారా మరోసారి కలాలను, గళాలను నొక్కివేయడానికి ప్రయత్నించింది. నేలకు విసిరిన బంతి మరింత వేగంగా పైకి లేచినట్లే యీ దారుణ నిరగింధకాండకు గద్దర్‌పై హత్యాప్రయత్నానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కవులు, కళాకారులు, రచయితలు, అనేక దళితసంఘాలు, ప్రజాసంఘాలు మరింత దృఢంగా నిలబడి యీ దోపిడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. అనేక నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. నిరగింధక ప్రతిఘటనక్కు దారితీయగలదన్న చారిత్రిక సత్యాన్ని గ్రహించని చంద్రబాబు ప్రభుత్వం దాని ఉన్నత పోలీసు అధికారుల్ని ప్రజలచేతిలో మట్టికరవక తప్పదు. గద్దర్‌పై హత్యాప్రయత్నంచేసిన పోలీసులూ, వారి ఉన్నతాధికారులూ తగిన శాస్తి చేశామని సంబరపడవచ్చు. కాని చరిత్రలో విప్లవకారు ధృవతారలుగా వెలుగొందుతుండగా, దోపిడీ మూకలకు, పోలీసులకు కుక్కచావు తప్పదు. ప్రజా వెల్లువలో యీ దోపిడీ ప్రభుత్వాలు [illegible] గడ్డిపోచల్లా కొట్టుకుపోయే తరుణం ఎంతో దూరం లేదు. కా॥ గద్దర్ లాంటి [illegible] కళాకారులను, జాపా లక్ష్మారెడ్డి, డా॥ రామనాథం, నర్రా ప్రభాకర్‌రెడ్డి లాంటి పౌరహక్కుల ఉద్యమకారులను ప్రభుత్వ క్రూరమైనదోపిడీ నుండి రక్షించగలిగేది ప్రజాస్వామిక విప్లవోద్యమం మాత్రమే. అలాంటి ఉద్యమ నిర్మాణానికి అన్ని ప్రజాసంఘాలు, విప్లవపార్టీలు సమైక్యంగా నిలబడి పోరాడినపుడు గద్దర్ లాంటి కామ్రేడ్స్‌ను నిలబెట్టుకోగలం. ❑

---

(కామ్రేడ్ సంజీవ్ .... : చివరి పేజీ తరువాయి)

సింపుల్‌గా, సూటిగా, స్పష్టంగా వ్యవహరించే కా॥ దామోదర్ రాజకీయ అధ్యయనం కోసం నిరంతరం తపన చెందేవాడు.

గత పదిహేను సంవత్సరాలుగా విద్యార్థి, కార్మిక, ఉద్యోగ, రైతాంగ పోరాటాలలో మమేకమై నిర్విరామంగా పోరాడుతూ తన ప్రాణాలను అర్పించిన కా॥ దామోదర్ మరణం చిరస్మరణీయమైనది. ఆ కామ్రేడ్ ఏ ఆశయసాధన కోసం సాహసవంతంగా పోరాడుతూ నేలకొరిగాడో, ఆ ఆశయాన్ని తుదకంటా కొనసాగించడానికి మనమంతా సిద్ధంకావాలి. కారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ శత్రువుని నేలమట్టం చేయడానికి కా॥ దామోదర్ పోరాట సాంప్రదాయాన్ని కొనసాగిద్దాం.

**అమరవీరుల ఉన్నత ఆశయాలను కొనసాగిద్దాం !**

**కామ్రేడ్ దామోదర్ (సంజీవ్) అమర్ రహే !**

# జననాట్యమండలి నాయకుడు కామ్రేడ్ గద్దర్‌పై హత్యాప్రయత్నం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి చరమగీతం పాడండి !

రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు అడుగంటి పచ్చి ఫాసిస్టు పాలన సాగుతున్న నేటి తరుణంలో చంద్రబాబు ప్రభుత్వం ఏప్రిల్ 6న గద్దర్‌ను చంపివేయడానికి ప్రయత్నించింది. కామ్రేడ్స్ జాపా లక్ష్మారెడ్డి, డా॥ రామనాథం, నర్రా ప్రభాకర్‌రెడ్డిలను పోలీసులు మట్టుబెట్టిన విధంగానే గద్దర్ యింట్లోనే గద్దర్‌పై కాల్పులు జరిపారు. గాయపడిన గద్దర్‌ను గాంధీ హాస్పిటల్‌కు తరలించగా అక్కడా వైద్య సదుపాయాలు ఆలస్యం చేయడంద్వారా గద్దర్‌ను అంతంచేయడానికి పోలీసులు మరో ప్రయత్నంచేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులు అప్రమత్తంగా వుండి గద్దర్ చుట్టూ రక్షణకవచంలా ఏర్పడి గద్దర్‌ను బ్రతికించుకోవడానికి శాయశక్తులా ప్రయత్నించారు. ప్రజల్లో, మేధావుల్లో వ్యక్తమైన నిరసన వెల్లువను గమనించిన చంద్రబాబు ప్రభుత్వం గద్దర్‌ను నిమ్స్‌లో చేర్పడం ద్వారా తన కిరాతక హత్యాప్రయత్నాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించింది. గద్దర్‌పై జరిగిన హత్యా ప్రయత్నానికి నిరసన వెల్లువెత్తిన ప్రజలు, ప్రజాసంఘాలు, విప్లవ పార్టీలు, దళిత సంఘాలు ఏప్రిల్ 7న జంటనగరాల బంద్‌ను నిర్వహించగా, ఏప్రిల్ 9న రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జరిపి తమ ఆగ్రహ జ్వాలలను ప్రభుత్వానికి తెలియపర్చారు. ఈ నిరసనోద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు పాల్గొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం తామేచేసిన హత్యాయత్నాన్ని మసిబూయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పర్చి గద్దర్ వ్యక్తిత్వంపై బురదచల్లటానికి ప్రయత్నిస్తున్నది.

## ఎందుకీ హత్యాప్రయత్నం

ఎన్నో ఏళ్ళుగా పాలకులకు కంట్లో నలుసుగా వున్న గద్దర్‌ను చంపివేయడానికి పోలీసులు అనేక పథకాలు వేసుకుంటూనే వున్నారు. జననాట్యమండలి కళాకారుడిగా, పీపుల్స్‌వార్ కార్యకర్తగా తన పాటతో, సాంస్కృతిక ప్రదర్శనలలో రెండున్నర దశాబ్దాలుగా ప్రజలపక్షాన నిలబడి పాలకులను సవాలుచేయడం, దోపిడీ పాలకులకు కంటగింపుగానే వుంది. నేడు రాష్ట్రంలో పీపుల్స్‌వార్ నాయకత్వాన సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి, పీపుల్స్‌వార్‌పై విప్లవ ప్రజాసంఘాలపైన నిషేధం విధించి పోరాడే ప్రజలపై యుద్ధం ప్రకటించింది. తెలంగాణా, తూర్పు, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో పోలీసు, పారా మిలిటరీ బలగాలను మోహరించి బూటకపు ఎన్‌కౌంటర్లలో వందలాది మందిని కాల్చిచంపుతూ గ్రామాలను స్మశానాలుగా మార్చివేస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు మృగ్యమై ఫాసిస్టు పాలన విలయతాండవం చేస్తుండగా హైదరాబాదులో అరెస్టుచేసి మెదక్‌జిల్లా నర్సాపూర్ అడవుల్లో కాల్చిచంపిన కామ్రేడ్స్ రామేశ్వర్, కృపాల్ శవాలను వారి బంధువులకు అప్పగించాలని కా॥ గద్దర్ ఫిబ్రవరి 16న అసెంబ్లీకి వెళ్ళి హోంమంత్రిని నిలదీయడంతో ప్రభుత్వం ఖంగుతిన్నది. ఉద్యమకారులను అసెంబ్లీకి ఆమడదూరంలో నిలిపి లాఠీఛార్జీలు చేసి చెదరగొట్టే ఫాసిస్టు ప్రభుత్వం, అసెంబ్లీ ఆవరణలోకి గద్దర్ చొచ్చుకుపోవడాన్ని సహించలేకపోయింది. అప్పటికీ ఆ శవాలను ప్రభుత్వం అప్పగించకపోడవంతో కోర్టు ద్వారా ప్రయత్నించి గద్దర్ ఆ శవాలను స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వానికి మింగుడుపడలేదు. అలాగే ఫిబ్రవరి 21న నల్లగొండలో ఎన్‌కౌంటర్ చేయబడిన కా॥ ఎల్లంకి మారయ్య శవాన్ని వారి బంధువులకు అప్పగించాలని నల్లగొండలో నిరసన ప్రదర్శన చేస్తున్న గద్దర్‌ను, మరికొందరు పౌరహక్కుల నాయకులను పోలీసులు అరెస్టుచేసి కేసులు బనాయించగా, గద్దర్ తాను ఏ నేరం చేయలేదనీ, బెయిల్ తిరస్కరించడంతో గద్దర్‌ను జైలుకు పంపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల నుండి వచ్చిన వత్తిడితో ప్రభుత్వానికి గద్దర్‌ను బేషరతుగా విడుదలచేయక తప్పలేదు. అనంతరం శవాలు నిజాలు చెబుతాయని

(తరువాయి వెనక పేజీలో)